

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ f: fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

13-6-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 133 పేజీలు : 10+4 వెల : 6.50


రేరా ఛైర్మన్‌గా సత్యనారాయణ నియామకం

3లో

ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్: మహిళా మావోయిస్టు మృతి

## జి 20 వ్యవసాయ సదస్సుకు హైదరాబాద్ ఆతిథ్యం

### 15 నుంచి 17 దాకా సమావేశాలు

పాక్ బెదరింపులను భేఖాతరు చేస్తూ శ్రీనగర్ సమావేశాలు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, జూన్ 12 ప్రభాతవార్త:** జి 20 సమావేశాలకు సంబంధించి హైదరాబాద్‌లో ఈనెల 15వ తేది నుంచి 17వ తేది వరకు మూడు రోజుల పాటు జి 20 అగ్రికల్చర్ మంత్రుల సమావేశం జరుగుతుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వివరాలను కేంద్ర మంత్రి వెల్లడించారు. వ్యవసాయ రంగానికి సంబంధించి కీలక అంశాలపై ఈ సమావేశాల్లో చర్చిస్తామన్నారు. జి 20 దేశాలకు సంబంధించి ప్రతినిధులు, వ్యవసాయ శాఖ మంత్రులు ఈ సమ్మిట్‌లో పాల్గొంటారన్నారు. జి 20 వర్కింగ్ గ్రూప్ సమావేశాలు భారతదేశం అధ్యక్షతన జరుగుతున్నాయన్నారు. 2022లో ఇండోనేషియాలో ఈ సమావేశాలు జరగగా, ఇప్పుడు మన దేశంలో జరుగుతున్నాయన్నారు. 2024లో బ్రెజిల్‌లో సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాలు చాలా కీలకమైనవి, ప్రపంచానికి సంబంధించి పలు అంశాలపై దిశానిర్దేశనం చేసే సమావేశాలు అన్నారు. ఇవి భారత ప్రభుత్వం, ప్రజల జి 20 దేశాల సమావేశాలకు ఆతిథ్యం ఇస్తున్నారన్నారు. జి 20 సమావేశాలు ప్రారంభం నుంచి ఇప్పటి వరకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడిందన్నారు. దేశంలో, ప్రపంచంలోని ప్రజలు ఈ సమావేశాలపై ఆసక్తి చూపిస్తున్నారని, ఫాలో అవుతున్నారన్నారు. ప్రపంచంలో కరోనా తరువాత ఏర్పడిన అనేక రకాల సమస్యలపై చర్చించేందుకు ఈ సమావేశాలు వేదిక అయ్యాయన్నారు. రష్యా, యుక్రెయిన్‌యుద్ధ నేపథ్యంలో కూడాప్రపంచమంతా ఆరెండు దేశాలకు అనుకూలంగా ≫2



# ఇక్కడ కరెంటు ఫుల్ అక్కడ నిల్



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన సభలో అభివాదం చేస్తున్న సిఎం కెసిఆర్. అధిక సంఖ్యలో హాజరైన ప్రజలు

**తుంగభద్ర నది ఇవతల 24గంటలు కరెంట్ ఉండగా, నది అవతల ఎపిలో చీకట్లు**

**ధరణి వల్లే దర్జాగా ఖాతాల్లో డబ్బు జమ.. కాంగ్రెస్ వారికి ప్రజలే బుద్ధి చెప్పాలి**

జోగులాంబ గద్వాల జిల్లా ప్రగతి నివేదన సభలో సిఎం కెసిఆర్

**అట్టహాసంగా కొత్త కలెక్టరేట్,ఎస్పీ, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాలకు ప్రారంభోత్సవం**

**జోగులాంబ ప్రతినిధి, జూన్ 12, ప్రభాతవార్త:** ఆనాడు మనం విడిపోతాం అటే కరెంట్ రాదు.. తెలంగాణ చీకటి అయితదన్నారని..మరీ మన దగ్గర తుంగభద్ర నది బ్రిడ్జి ఇవుతల 24గంటల కరెంట్ ఉందని, బ్రిడ్జి దాటితే 20కిలోమీటర్ల దూరంలోనే ఆంధ్రాలో 24 గంటల కరెంట్ ఉండదని ఈ విషయం ప్రజలు దృష్టిలో ఉందని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. రైతుల ఇబ్బందులను తొలగించడానికి మూడేండ్లు కష్టపడి ధరణి పోర్టల్‌ను తీసుకొస్తే కాంగ్రెసోళ్లు తీసేస్తామంటున్నారని, బంగాళాఖాతంలో వేస్తామంటున్నారని, ధరణిని తీసేయడానికి దళారులు మోపయ్యారని రైతులే వారికి బుద్ధిచెప్పాలని సీఎంకేసీఆర్ పిలుపునిచ్చారు. జోగులాంబ ≫2

## గ్రూప్ 3,4 పరీక్షలపై స్టేకు హైకోర్టు నిరాకరణ

ఉద్యోగనియామకాల ప్రక్రియ నిలిపివేయలేమన్న న్యాయస్థానం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్12:** రాష్ట్రంలోని 3,4లో టైపిస్టు కమ్ అసిస్టెంట్ పోస్టులు తొలగించారని హైకోర్టులో 101 మంది పిటీషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలోనే జీవో 55,136 కొట్టివేయాలన్న పిటీషన్లపై ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం విచారణ చేపట్టింది. గ్రూప్ 3,4 పరీక్షలపై స్టే ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించింది. ఇందులో భాగంగానే ఉద్యోగ నియామకాల ప్రక్రియను నిలిపివేయలేమని హైకోర్టు పేర్కొంది. దీనిపై వివరణ ఇవ్వాలని ప్రభుత్వానికి, టిఎస్‌పీఎస్సీకి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జూలై 13కి వాయిదా వేసింది. ఇటీవలే తెలంగాణ తొలి గ్రూప్-3 పోస్టులకు దరఖాస్తు గడువు ముగిసింది. మొత్తం1365 పోస్టులకు గానూ 5,36,477 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారులు తెలిపారు. ఈ పోస్టులకు జనవరి 24 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ మొదలు కాగా ఫిబ్రవరి 23 చివరి తేదీగా అధికారులు పేర్కొన్నారు. కానీ చివరి మూడు రోజుల్లో 90,147 మంది దరఖాస్తు చేశారు. చివరి 24 గంటల్లో 58,245 దరఖాస్తులు వచ్చాయి. త్వరలోనే ≫2



## తెలంగాణకు 2486 కోట్లు

పన్నుల వాటా కింద విడుదల

**ఎపికి రూ. 4787 కోట్లు**

**న్యూఢిల్లీ, జూన్ 12:** కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటా కింద కేంద్ర ఆర్థికశాఖ తాజాగా 1.18 లక్షలకోట్లరూపాయలను రాష్ట్రాలకు విడుదలచేసింది. నెలవారీగా విడుదలచేసే 59,140 కోట్లరూపాయల్లో భాగంగానే మూడో వాయిదా కింద పన్ను వాటాలను రాష్ట్రాలకు విడుదలచేసింది. జూన్‌ఖనెలలో ఒక ముందస్తు వాయిదాను కూడా విడుదలచేసినట్లు ప్రకటించింది. రాష్ట్రాలు తమ మూలధన వ్యయం పెంచుకునేందుకు వీలుగా ఈ పన్నుల్లో వాటా మొత్తాను పంపించినట్లు తెలిపింది. సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి అభివృద్ధి వనరులకు సంబంధించి వ్యయం చేసుకునేందుకు ఈ ≫2

## 'భూదాన్' భూములు స్వాహా!



తిమ్మాపూర్‌లో వెయ్యికోట్ల కుంభకోణం

**146 ఎకరాల నిషేధిత భూమి విక్రయం**

**ధరణి నిషేధిత జాబితాలో తొలగించారు**

**స్కాంలో కెటిఆర్, బిఆర్ఎస్ నేతల పాత్ర**

స్వగ్రామంలో భూములు అన్యాక్రాంతం అవుతున్నా చలించని కిషన్‌రెడ్డి: పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, జూన్ 12 ప్రభాతవార్త:** కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్వగ్రామం తిమ్మాపూర్‌లోని భూదాన్ భూముల్లో మంత్రి కెటిఆర్, బిఆర్ఎస్ నాయకులు వెయ్యికోట్ల రూపాయల భూకుంభకోణానికి పాల్పడ్డారని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తిమ్మాపూర్ గ్రామంలో 146 ఎకరాల నిషేదిత భూమిని విక్రయించారని అన్నారు. ఈ భూకుంభకోణం వెనుక కెటిఆర్, బిఆర్ఎస్ నేతల పాత్ర ఉందన్నారు. ఈ భూమిని విక్రయించవద్దని ఆదేశాలు ఉన్నా కూడా భూ విక్రయం ఎలా జరిగిందని ప్రశ్నించారు. ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. నిషేదిత భూముల క్రయ విక్రయాలు జరిపిన కలెక్టర్, ఎమ్మార్వో, సబ్ రిజిస్ట్రార్‌లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్వగ్రామంలోని భూదాన్ భూములు అన్యాక్రాంతం అవుతుంటే కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదని అన్నారు. కలెక్టర్, డిపిటి, విజిలెన్స్ కమిషన్‌కు కిషన్‌రెడ్డి ఎందుకు ఫిర్యాదు చేయడంలేదని ప్రశ్నించారు. భూదాన్ భూములన్నీ అసైన్డ్ భూములే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వీటిని నిషేది జాబితాలో చేర్చింది. ఆ జాబితాలో ఉన్న భూములను రిజిస్ట్రేషన్లు జరకూడదన్నారు. కానీ ధరణి నిషేదిత జాబితలో చేర్చించిందన్నారు. ఆ జాబితాలో ఉన్న భూములను రిజిస్ట్రేషన్లు జరగకూడని, కానీ ధరణి నిషేది జాబితాలో ఈ భూములు లేవు అన్నారు తిమ్మాపూర్‌లో భూదాన్ భూములు అన్యాక్రాంతం అయ్యాయని, భూదాన్ బోర్డు అప్పటి కలెక్టర్‌కి లెటర్ రాసిందన్నారు. ఇదే అంశంపై కిషన్‌రెడ్డి ఎమ్మెల్యేలగా ఉన్నప్పుడు 2008లో భూదాన్ భూములపై అప్పటి కలెక్టర్‌కి లేఖరాశారు. ధరణి రాకముందు నిషేదిత భూములుగా ఉన్న భూదాన్ భూములపై ధరణి వచ్చాక నిషేదం ఎత్తేశారన్నారు. ధరణి ద్వారా భూదాన్ భూముల అమ్మకం, కొనుగోళ్లు జరుగుతున్నాయని, నిషేదిత భూములన్ని ధరణి సహాయంతో కెసిఆర్ అనుచరులకు వెళ్లాయన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వేల మంది రైతులకు భూములను పంచిపెట్టిందని రేవంత్‌రెడ్డి అన్నారు. మండల వ్యవస్త వచ్చిన తరువాత భూ రికార్డులన్ని మండలాలకు బదిలీ అయ్యాయని, కాంగ్రెస్ ప్రభుత్వ భూముల వివరాలను పారదర్శకంగా రికార్డు చేసిందని చెప్పారు. డిజిటలైజ్ చేసేందుకు, కాన్‌క్లూజిల్ టైటిల్ ఇచ్చేందుకు 2004లో నిజామాబాద్ జిల్లాలో భూభారతి పేరుతో పైలట్ ప్రాజెక్టును తీసుకొచ్చామన్నారు. రంగారెడ్డి జిల్లాలోనే 15 వేల ఎకరాలు భూదాన్ భూములు ఉన్నాయన్నారు. భూదాన్ భూములన్ని అసైన్డ్ భూములే అన్నారు. భూదాన్ భూములనుకాపాడాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కలెక్టర్‌కు లేఖ రాశారన్నారు. కందుకూరు మండలం తిమ్మాపూర్ లోభూములను నిషేదిత జాబితాలో చేర్చామని, ఆ జాబితాలో ఉన్న భూములకు రిజిస్ట్రేషన్ జరగకూడదు. ధరణిలో సమస్యల కారణంగా రంగారెడ్డి, మేడ్చేల్, సిసిఎల్‌ఏ ముందుకు వేలాది మంది రైతులు పండిగాపులు కాస్తున్నాయన్నారు. 30శాతం కమిషన్ ఇస్తే తప్ప ధరణి నిషేదిత జాబితాలోని భూములను క్లియర్ చేయని పరిస్థితి ఉందన్నారు. ≫2

## మోడీ తెచ్చిన ప్రగతి ప్రతి గడపకు చేరాలి

కేంద్ర మాజీ మంత్రి ప్రకాష్ జావ్డేకర్

**మల్యాల రేషన్ షాపు వద్ద లబ్ధిదారులకు బియ్యం అందజేత**



మల్యాలలో లబ్ధిదారులకు రేషన్ అందజేస్తున్న జావ్డేకర్, బండి సంజయ్

**మల్యాల, ప్రభాత వార్త:** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలే రాష్ట్ర ప్రజలకు అందుతున్నాయని, ఇందులో రాష్ట్ర ప్రభుత్వం చేసింది ఏమి లేదని కేంద్ర మాజీ మంత్రి ప్రకాష్ జవదేకర్ అన్నారు. సోమవారం మల్యాల మండలం ముత్యంపేటలో జరిగిన బిజెపి మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమానికి రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్‌తో కలిసి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అంతకు ముందు ఆయన మల్యాలలో రేషన్ షాపు వద్ద జాతీయ ప్రజా పంపిణీ కార్యక్రమంలో అందిస్తున్న బియ్యం లబ్ధిదారులకు అందజేశారు. వన్ నేషన్ వన్ రేషన్ ద్వారా దేశవ్యాప్తంగా పేద ప్రజలందరికి మోదీ ప్రభుత్వం బియ్యం అందిస్తుందని, దేశ వ్యాప్తంగా 80వేల కోట్ల మంది లబ్ధి పొందుతున్నారని అన్నారు. దేశ వ్యాప్తంగా మోదీ ప్రభుత్వం చేపట్టిన ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. అనేక పథకాల గురించి కార్యకర్తలు ప్రతి గడప గడపకు వెళ్ళి ప్రచార కరపత్రాలను అందించాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని కుటుంబ పాలన తప్ప ప్రజల ఆకాంక్ష ≫2

**భారీ వర్షాలతో విమానాలు రద్దు.. ఎయిర్ పోర్టుల్లో గందరగోళం**

3లో

**ఎపిలో 'వారాహి' యాత్రకు ముందు హోమం చేసిన పవన్ కల్యాణ్**

7లో




సోమవారం హైదరాబాద్‌లో ఎడ్‌సెట్ ఫలితాలు విడుదల చేస్తున్న ఉన్నతవిద్యామండలి చైర్మన్ లింబాద్రి

## ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్‌కు కన్నీటి వీడ్కోలు



7లో

ములుగు జడ్పీ చైర్మన్ పాడె మోస్తున్న మంత్రి సత్యవతి రాథోడ్

# తీరం 'అల'కల్లోలం

గుజరాత్, ముంబయిలో బిపర్జాయ్ తుఫాన్ ప్రభావం ఉధృతం

150 కి.మీ వేగంతో గాలులు.. భారీ వర్షం

**ఉన్నతస్థాయి సమీక్ష జరిపిన ప్రధాని మోడీ**



బిపర్జాయ్ తుఫాన్ ప్రభావంతో సోమవారం ముంబయి తీరంలో ఎగసిపడుతున్న అలలు



**న్యూఢిల్లీ,జూన్ 12:** అరేబియా సముద్రంలో ఏర్పడిన బిపోర్‌జాయ్ తుపాను రాను రాను అతితీవ్ర తుపానుగా మారి గుజరాత్‌లోని కొన్ని తీరప్రాంత జిల్లాలను అతలాకుతలం చేస్తుండటంతోప్రధానిమోడీ అత్యున్నత స్థాయి సమీక్షను నిర్వహించారు. తీరప్రాంత ≫2


# ఎడ్‌సెట్‌లో 98% అర్హత

80 శాతపైగా యువతులే

**వికారాబాద్ జిల్లా జి.వినీష ఫస్ట్ ర్యాంక్**

**త్వరలో కౌన్సెలింగ్ షెడ్యూల్: ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ లింబాద్రి**

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని బీఈడీ కోర్సులో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎడ్‌సెట్-2023 పరీక్ష ఫలితాల్లో 98.18 శాత మంది అర్హత సాధించారు. అర్హత సాధించిన వారు కాలేజీల్లో చేరడానికి త్వరలో కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను జారీ చేయనున్నట్టు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి తెలిపారు. ఎడ్‌సెట్-2023 ఫలితాలను సోమవారం ఉన్నతవిద్యా మండలి కార్యాలయంలో విడుదల ≫2



సముద్రంలో ఐఎన్ఎస్ విక్రాంత్ యుద్ధనౌకపై సోమవారం యోగా సాధన చేస్తున్న నావికులు, సైనికులు

# ప్రగతి ప్రతి గడపకు చేరాలి

నేరవేరలేదని అన్నారు. మోదీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను ప్రగతిని ప్రతి ఒక్కరికి తెలిసేలా ప్రతి ఇంటికి వెళ్ళి కనీసం రోజుకి మూడు కుటుంబాలను తెలంగాణ బిజెపికి ప్రత్యేక వాట్సాప్ గ్రూప్‌లో చేర్పించి మోదీకి థ్యాంక్స్ తెలుపాలని, ఈ కార్యక్రమాన్ని ఈనెల 30లోగా పూర్తి చేయాలని అన్నారు. 9 ఏళ్ళ మోదీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు ప్రగతి పై విస్తృతంగా ప్రతి గ్రామం ఇంటింటికి చేరాలని రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కోరారు. రాష్ట్రంలో కేసీఆర్ మోసపూరిత వాగ్దానాలతో కాలం గడుపుతున్నారని అకాల వర్షాలతో రైతులు నష్టపోతే ఇస్తామన్న 10000 ఒక్కరికి ఇవ్వలేదని, ప్రతి నియోజకవర్గంలో ఒక వెయ్యి మంది మేధావులను కలిసి ప్రగతిపై వర్గించేందుకు సమాయత్తం కావాలని అన్నారు. కేంద్రం చేపట్టిన ఇంద్రధనుష్, గరీబ్ కళ్యాణ్ యోజన, ఉచిత బియ్యం, వ్యక్తిగత మరుగుదొడ్లు, ఈజీఎస్ తో పాటు కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని అన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని, పోలీసులకు ఇవ్వాల్సిన ప్రమోషన్లు, పోస్టింగులు సరెండర్ లీవ్ వంటి ఎన్నో బిల్లులను ఇవ్వకుండా బిజెపి నాయకులపై కేసులు పెట్టకునే ప్రమోషన్లు, పోస్టింగులు ఇస్తున్నారని బండి సంజయ్ విమర్శించారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రాగానే పోలీసులకు రావాల్సిన బకాయిలన్ని చెల్లించడమే కాకుండా పోస్టింగులు, ప్రమోషన్లు ప్రక్రియ చేపడతామని అన్నారు. కేసీఆర్ దండుకుని బెదిరింపులకు పాల్పడే వారిపై పోలీసులు తమ బాధ్యతను నిర్వహించాలని అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో వందల కోట్లు ఖర్చు పెడుతున్న కేసీఆర్ దళితులకు ఇస్తామన్న మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్, దళిత బంధు ఇవ్వకుండా నష్టపోయిన రైతులకు ఒక్క రూపాయి ఇవ్వలేదని దుయ్యబట్టారు. మోదీ ప్రభుత్వం అన్ని వర్గాలకు అన్ని రాష్ట్రాలకు సమాన రీతిలో నిధులు, పథకాలను అందజేస్తుందని రాజకీయాలకు అతీతంగా మోదీ ప్రభుత్వం పాలన కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ రావు, మాజీ ఎమ్మెల్యేలు బొడిగ శోభ, సుద్దాల దేవయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు, మండల అధ్యక్షులు నేరేళ్ళ శ్రావణ్, ఎంపిటిసి రాచర్ల రమేష్, నాయకులు బొబ్బిలి వెంకటస్వామి, జనగాం రాములు, బొట్ల ప్రసాద్, గుండేటి గంగారం పాల్గొన్నారు.

# హైదరాబాద్ ఆతిథ్యం

విడిపోయాయి. భారత్ మాత్రం తటస్థంగా ఉండి చాలా కీలకంగా వ్యవహరిస్తోందన్నారు. జి 20 సమావేశాల్లో 36 సెక్టార్లకు సంబంధించి సమావేశాలు జరుగుతున్నాయన్నారు. 56 నగరాల్లో ఈ సమావేశాలు జరుగుతున్నాయని, ఇప్పటి వరకు 140కి మించి సమావేశాలు పూర్తయ్యాయి. జి 20 దేశాలకు ఎంత ప్రాధాన్యత ఉంది. 70 శాతం ట్రేడ్ జి 20 దేశాల నుంచే జరుగుతోంది. జిడిపి 85శాతం ఈ దేశాల నుంచి ఉంటుందన్నారు. 75శాతం జనాభా జి 20 దేశాల్లో ఉన్నాయి. మన హైదరాబాద్ కేంద్రంగా కూడా కీలకమైన రంగాలకు సంబంధించిన సమావేశాలు జరిగాయన్నారు. తొమ్మిది దేశాలకు సంబంధించిన వ్యవసాయ మంత్రులు ఈ సమావేశానికి హాజరు అవుతున్నారని అన్నారు. ఆదివారంగా 10 అంతర్జాతీయ సంస్థల హెడ్‌ఆఫీసు హైదరాబాద్‌లో జరిగే సమావేశంలో పాల్గొంటారన్నారు. ఇక్రిసాట్, డబ్ల్యుఎఫ్పి, ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో ఆపరేషన్, ఆహారం, వ్యవసాయ రంగ సంస్థలు, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్, బిల్ మెలిండా గేట్ ఫౌండేషన్, అంతర్జాతీయ ఆహార విధానం, పరిశోధన సంస్థలు, ఈ సమ్మిట్‌లో పాల్గొంటారన్నారు. ఇక్రిసాట్‌తో పాటు వివిధ సంస్థల ప్రతినిధులు ఇతర ప్రాంతాలను పరిశీలించనున్నట్లు తెలిపారు. జూన్ 19 నుంచి 22 వరకు గోవాలో జి 20 పర్యాటక మంత్రుల సమావేశాలు జరుగుతాయన్నారు. పర్యాటకశాఖకు సంబంధించి తొలి వర్కింగ్ గ్రూప్ సమావేశం గుజరాత్‌లోని రణ్ ఆఫ్ కచ్‌లో, రెండవది పశ్చిమబెంగాల్‌లోని సిలిగురిలో, మూడోవది జబీవదే శ్రీనగర్‌లో జరిగిందన్నారు. పాకిస్థాన్‌తో పాటు మరికొన్ని దేశాలు శ్రీనగర్‌లో జి 20 టూరిజం మీటింగ్ చేయడానికి అభ్యంతరం వ్యక్తం చేశారన్నారు. మోడి ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతో శ్రీనగర్‌లో జరిగిన సమావేశంలో కీలక నేతలు పాల్గొన్నారన్నారు. పాకిస్థాన్ తలదించుకునేలా సమావేశాలు నిర్వహించామన్నారు. జి 20 దేశాలు, ఆతిథ్య దేశాల అధ్యక్షులు, ప్రధానులు ఈ సమావేశాలకు రానున్నట్లు తెలిపారు.

# తీరం 'అల'కల్లోలం

వాసులను తక్షణమే సురక్షితప్రాంతాలకు తరలించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి, ఇతర అధికారులను ఆదేశించారు. అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని, తుపానుప్రభావితంప్రాంతాల్లో రక్షణ చర్యలు మరింత కట్టుదిట్టంచేయాలని ఆదేశించారు. విద్యుత్, తాగునీరు, వైద్యం వంటి అత్యవసర సేవలను అందుబాటులో ఉంచాలని, తక్షణమే నష్టనివారణచర్యలుచేపట్టేలా సంసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. 24 గంటలు పనిచేసే కంట్రోల్‌రూమ్‌లు ఏర్పాటుచేయాలని మోదీ సూచించినట్లు పీఎంఓ ఒక ప్రకటన విడుదలచేసింది. ఈ తుపానుపరిస్థితులను కేంద్ర హోంశాఖ ఎప్పటికప్పుడు పరిశీలిస్తోందని తెలిపింది. ఇప్పటికే 12 ఎన్డీఆర్ఎఫ్ బృందాలను అక్కడకు పంపించామని, మరో 15 బృందాలను సిద్ధంగా ఉంచినట్లుతెలిపారు. బిపోర్‌జాయ్ తుపాను ఈనెల 14వరకూ ఉత్తరదిశగా కదులుతూ తర్వాత గుజరాత్‌లోని సౌరాష్ట్ర కచ్ ప్రాంతాలమీదుగా తీరం దాటుతుంది. 15వ తేదీ మధ్యాహ్నానికి గుజరాత్‌లోనిమండ్వి, పాకిస్థాన్‌లోని కరాచీమధ్యలో జఖావో పోర్టుసమీపంలో తీరం దాటుతుందని, ఆసమయంలో గంటకు గరిష్ఠంగా 125నుంచి 150 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, ప్రజలెవ్వరూ ఇళ్లనుంచి బయటికి రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రధానిమోదీ తన సమీక్షలోసూచించారు. దెబ్బతిన్న ప్రాంతాల్లో తక్షణమే పునరుద్ధరణ చర్యలుచేపట్టాలన్నారు. సౌరాష్ట్ర, కచ్‌ప్రాంతాల్లో సముద్రం ఈ తుపానుకారణంగా మరింత కఠిన స్థాయి అలలతో అలజడి రేపుతుందని ఐఎండి వెల్లడించింది. కచ్, జామ్‌నగర్, మోర్బి, గిర్‌సోమ్‌నాథ్, పోర్బందర్, దేవభూమి ద్వారక జిల్లాలు తీవ్రస్థాయిలోప్రభావితం అవుతాయని ఐఎండి వెల్లడించింది. భారీ వర్షంతోపాటు 150 కిలోమీటర్ల వేగంతో ఈనెల 13నుంచి 15వరకూ ఈదురుగాలులు కూడా వీస్తాయని హెచ్చరించింది. లోతట్టు ప్రాంతాల ప్రజలను కచ్‌జిల్లానుంచి అధికారులు తరలిస్తున్నారు. ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ ఆదివారం రాష్ట్ర అత్యవసర నిర్వహణ కేంద్రాన్ని సందర్శించి అక్కడి కోస్తాజిల్లాల తుపాను సన్నద్ధతను సమీక్షించారు. గుజరాత్, కేరళ, కర్నాటక, మహారాష్ట్ర, లక్షద్వీప్‌ప్రాంతాల నుంచి మత్స్యకారులు సముద్రంలో వేటల వేటకు వెళ్లవద్దని ఆదేశించారు. అంతర్జాతీయ జలవనరుల నిబంధనలకు అనుగుణంగా ఒడరేవుల్లో ఎప్పటికప్పుడు తుపాను హెచ్చరికలు సూచిల ప్రకటించాలని, ప్రతి కూల వాతావరణ హెచ్చరికలు తక్షణమే జారీచేయాలనిసూచించారు. ముంబయిలో విమానరాకపోకలు కూడా దెబ్బతిన్నాయి. అనేక విమానసర్వీసులను రద్దుచేశారు, మరికొన్ని సర్వీసుల్లో జాప్యం జరిగింది. పాకిస్తాన్‌ప్రభుత్వం కూడా సింధ్, బెలూచిస్తాన్‌ప్రాంతాలను అప్రమత్తంచేసింది. ఈనెల 13వ తేదీ రాత్రి సింధ్, మక్రన్ ప్రాంతాల్లో భారీ వర్షంత ఈదురుగాలులు ఉంటాయని పాక్ వాతావరణశాఖ హెచ్చరించింది.

# 'భూదాన్' భూములు స్వాహా!

ధరణి రద్దు చేసి ప్రజలకు ఇబ్బందులు లేని పాలసీ తెస్తామంటే కెసిఆర్‌కి ఎందుకు అని ప్రశ్నించారు. రాహుల్‌గాంధీ చేసిన భారత్ జోడో యాత్రలో కూడా ధరణి బాధితులు తమ ఆవేదన తెలిపారన్నారు. ధరణితో 20 లక్షల మంది రైతులకు ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. నిషేధిత భూములన్ని ధరణి సహాయంతో కెసిఆర్ అనుచరులకు వెళ్లాయన్నారు. ప్రజలకు ఉపయోగపడేందుకు ధరణిని రద్దు చేస్తామని తాము చెబుతున్నందుకే కెసిఆర్ పెడబొబ్బలు పెడుతున్నారన్నారు. టెక్నాలజీ సహాయంతో ప్రజలకు ఉపయోగపడేవే నూతన విధానం తీసుకుని వస్తామన్నారు. కాంగ్రెస్ వస్తే ధరణి రద్దు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వేల మందికి భూములను పంచి పెట్టిందన్నారు. మండల వ్యవస్థ వచ్చాక భూ రికార్డులన్ని మండలాలకు బదిలీ అయ్యాయన్నారు. భూ హక్కుల కోసం తెలంగాణ ప్రజలు సాయుధ పోరాటం చేశారని గుర్తు చేశారు. సమస్యలు ఉన్నంత వరకు ప్రజా పోరాటాలుంటాయన్నారు. భూస్వాములపై తిరుగుబాటు కోసమే నక్సల్ బరి ఉద్యమాలు వచ్చాయన్నారు. కుటుంబానికి 54 ఎకరాలకి మించి భూమి ఉండకూడదని కేంద్ర ప్రభుత్వం చట్టం తెచ్చిన విషయాన్ని రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు.

# గ్రూప్ 3,4 పరీక్షలపై స్టేకు హైకోర్టు నిరాకరణ

గ్రూప్–3 పరీక్ష తేదీలను ఖరారు చేస్తామని అధికారులు వెల్లడించారు. మరోవైపు గ్రూప్–4 పరీక్షకు ఎక్కువ సంఖ్యలో అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. నిరుద్యోగుల సంఖ్య అధికం అవడం వలన పోటీ పడే నిష్పత్తి కూడా పెరిగింది. మొత్తం 8,180 పోస్టుల కోసం 9,51,321 దరఖాస్తులు వచ్చాయి. ఈ మేరకు ఒక్క పోస్టుకు సగటున 116 మంది చొప్పున అభ్యర్థులు పోటీ పడుతున్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన పరీక్షల్లో ఈ స్థాయిలో దరఖాస్తులు రావడం ఇది రెండోసారి. 2018 తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 700 వీఆర్‌ఓ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చింది. దీనికి రికార్డు స్థాయిలో 10.58లక్షల దరఖాస్తులు వచ్చాయి. అప్పట్లో పోస్టులు తక్కువగా ఉండటంతో ఒక్కో పోస్టుకు సగటున 1511 మంది పోటీ పడ్డారు. ఈ సంవత్సరం 8,180 గ్రూప్–4 పోస్టులకు 9,51,321 దరఖాస్తులు రావడం గమనార్హం.



జోగుళాంబ కొత్త కలెక్టరేట్‌లో కలెక్టర్ వల్లూరి క్రాంతికి శుభాకాంక్షలు తెలుపుతున్న సిఎం కెసిఆర్

# ఇక్కడ కరెంటు ఫుల్ అక్కడ నిల్

గద్వాల జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రగతి నివేదన బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. ధరణి పోర్టల్ ఉంది కాబట్టే రైతులకు రైతుబంధు, రైతుభీమా, పంట కొనుగోలుకు సంబంధించిన డబ్బులు దళారుల ప్రమేయం లేకుండా రైతుల ఖాతాల్లోనే నేరుగా జమ అవుతున్నాయని పేర్కొన్నారు. ఏదైనా కారణం చేత రైతు చనిపోతే 10రోజుల్లోనే ఎలాంటి పైరవీ లేకుండా రూ.5లక్షలు రైతుల ఖాతాలో జమ అవుతున్నాయని, ధాన్యం కొనుగోలుకు సంబంధించిన డబ్బుల కోసం బీట్లు, సేట్ల చుట్టూ తిరగాల్సి న పని లేదన్నారు. ధరణి ఉంది కాబట్టే దళారులు, పైరవీకారులు, పట్వారీలు లేరన్నారు. నేడు పోర్టల్ కారణంగా 10నిమిషాల్లో రిజిస్ట్రేషన్, 5 నిమిషాల్లో రైతుల చేతికి పట్టా అందుతుందన్నారు. ధరణి ఉంచాలా వద్దో ప్రజలే చెప్పాలన్నారు. ఇటీవల ఆదిలాబాద్, కరీంనగర్, నిర్మల్‌లో నిర్వహించిన సభలో ఎవరినీ అడిగినా ధరణి ఉంచాలనే అంటున్నారని, మరీ కాంగ్రెస్ నాయకులు మాత్రం బంగాళాఖాతంలో వేయమంటున్నారని, ధరణిని బంగాళాఖాతంలో వేయడం అంటే రైతులను వేసినట్లే అని ప్రజలే అప్రమత్తంగా ఉండాలని, బీఆర్ఎస్ కాపాడుకోవాలన్నారు. గతంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి తండ్రి చనిపోయినప్పుడు పాలమూరు ఎట్ల మారిందో చూద్దామనే బస్సు మార్గంలో వచ్చామన్నారు. గతంలో ఎండిపోయిన ప్రాంతం నేడు బ్రహ్మాండంగా మారిందని, ఎక్కడ చూసినా ధాన్యపు రాసులు, హార్వెస్టర్లు పంటలతో దారిపొడవునా కళకళలాడుతుంటే చాలా సంతోషం అయిందన్నారు. కరెంట్ ఇట్లే రావాలంటే, రైతుబంధు, దళితబంధు లాంటి పథకాలు అన్ని ఇలాగే కొనసాగాలంటే బీఆర్ఎస్‌ను కాపాడుకోవాలని సీఎం కోరారు. జోగుళాంబ తల్లీ ఆశీర్వాదంతో గద్వాల వరకు పాదయాత్ర చేపట్టామని పాదయాత్రలో అలంపూర్, గద్వాల, నడిగడ్డ లాంటి ప్రాంతాల్లో అప్పటి బాధలు చూసి కంట్లో నీళ్ల తిరిగాయన్నారు. జోగుళాంబ తల్లి ఆశీస్సులతో ఇక్కడి నుంచి ప్రారంభించిన ఉద్యమం పుణ్యమా అని తెలంగాణను సాధంచుకున్నామని, రాష్ట్ర ఏర్పడినందుకే నేడు గద్వాల ప్రత్యేక జిల్లాగా ఏర్పడిందన్నారు. రాజభవనాలు తలపించేలా నూతన కలెక్టరేట్, ఎస్పీ పోలీస్ భవనాలు స్థాపించుకున్నామన్నారు. జోగుళాంబ అమ్మవారి దీవెనలు ఉండాలని జిల్లాకు ఆ పేరు పెట్టామన్నారు. తెలంగాణలో అనేక మంచి కార్యక్రమాలు పథకాలు చేపట్టామని ప్రజలందరికీ తెలుసన్నారు. ఇక్కడి ఇద్దరు మంత్రులు ఉద్యమం నుంచే ఉన్నవారేఅని ఉద్యోగం లెక్క చేయకుండా మంత్రులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌లను కొనియాడారు. సీనియర్ నాయకుడు లక్ష్మారెడ్డి కూడా ఉద్యమం నుంచే ఉన్నారని గుర్తుచేశారు. అందుకే నేడు తెలంగాణ వచ్చాక పాతపాలమూరు 5 జిల్లాలుగా ఏర్పడిందని, 5మెడికల్ కాలేజీలు వచ్చాయన్నారు.

కల్వకుర్తి ఎత్తిపోతల, నెట్టెంపాడు, భీమా ప్రాజెక్టులు పూర్తి చేసుకొని 15నుంచి 20 లక్షల ఎకరాలకు నీళ్ల అందించుకుంటున్నామన్నారు. రైతులకు ఉచిత కరెంట్ దేశంలో ఎక్కడా లేదన్నారు. కేసీఆర్ కంటే దొడ్డుగా, ఎత్తుగా ఉన్నవాళ్లు చాలా మంది మంత్రులుగా ఉండి కూడా ఎందుకు పనులు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. గత నాయకులు ఏ ఒక్క ప్రాజెక్టు కంప్లీట్ చేయలేదన్నారు. మహబూబ్‌నగర్‌లో 14రోజులకు ఒకనాడు మంచినీళ్లు వచ్చేవన్నారు. ప్లాస్టిక్ బిందెలతో మహిళలు పడ్డ చూశామన్నారు. నేడు మిషన్ భగీరథతో ఆడబిడ్డలు బిందెలతో బజారుకు పోకుండా ఎవరి ఇంట్లో వాళ్లే నీళ్ల పట్టుకునేలా నల్లాలు ఏర్పాటు చేశామన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్ కిట్, అమ్మఒడి లాంటి పథకాలు చాలా అమలు చేసుకున్నామన్నారు. 1001 గురుకలాలు ఏర్పాటు చేసుకున్నామని, నేడు విద్యార్థులు పెద్ద పెద్ద సంస్థల్లో సీట్లు సంపాదిస్తున్నారని చెప్పారు. జోగుళాంబ గద్వాల జిల్లాకు సీఎం కేసీఆర్ వరాలు కురిపించారు. జిల్లాలోని 255 జీపీలు, 12 మండలాలు, 4 మున్సిపాలిటీలు ఉండగా, ప్రతి గ్రామపంచాయతీకి రూ.10 లక్షల గ్రాంట్, మండల కేంద్రానికి రూ.15లక్షల, గద్వాల మున్సిపాలిటీకి రూ.50కోట్లు, మిగతా మూడు మున్సిపాలిటీలకు రూ.25 కోట్ల చొప్పున మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. గట్టు ఎత్తిపోతల, మామిడికుంట, పల్లమ్మకుంట పథకాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. అంతకముందు జిల్లా కేంద్రంలో నిర్మించిన నూతన కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం, బీఆర్ఎస్ పార్టీ నూతన భవనాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించారు. కార్యక్రమంలో డీజీపీ అంజనీకుమార్,రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి రామకృష్ణారావు,ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, గద్వాల జెడ్పీ చైర్‌పర్సన్ సరిత, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, అబ్రహాం, డా.సీ లక్ష్మారెడ్డి,ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, బీరం హర్షవర్ధన్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి,ఎమ్మెల్సీలు కశిరెడ్డి నారాయణరెడ్డి, కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎస్పీ కే సృజన పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

13-6-2023 మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తె మృగశిర
దశమి ఉ.11-36; రేవతి మ.03-51
శేష వర్జ్యం ఉ.05-52
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారు.

**వృషభం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**మిథునం:** అనుకోని వార్తలు వింటారు. అకారణంగా ఆందోళన చెందుతారు.

**కర్కాటకం:** శుభ కార్యాలకు అధిక ధనం ఖర్చు చేస్తారు. వ్యాపారులకు సామాన్యం.

**సింహం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. వ్యాపారులకు లాభాలుంటాయి.

**కన్య:** దుష్ట సాంగత్యం మంచిది కాదని తెలుసుకుంటారు. శుభ వార్తలు వింటారు.

**తుల:** ఆరోగ్య, ఆహార సలహాలు పాటించండి. దూర ప్రాంత ప్రయాణ సూచన.

**వృశ్చికం:** ప్రముఖులను సందర్శిస్తారు. అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరిస్తారు.

**ధనుస్సు:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మకరం:** వ్యాపారులు రుణాలు చేస్తారు. ఎదురు చూస్తున్న సమాచారం తెలుస్తుంది.

**కుంభం:** మీ శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**మీనం:** చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. ముఖ్యమైన పనులు పూర్తవుతాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రూ.2486 కోట్లు

మొత్తాలు ఎంతో ఉపకరిస్తాయని తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌కు 4787 కోట్లు, అరుణాచల్ ప్రదేశ్‌కు 2078కోట్లు, అస్సాంకు 3700, బీహార్‌కు 11897కోట్లు, చత్తీస్‌ఘర్‌కు 4030, గోవాకు 457, గుజరాత్‌కు 4114, హర్యానాకు 1293, హిమాచల్‌ప్రదేశ్‌కు 982, జార్ఖండ్‌కు 3912, కర్ణాటకకు 4314, కేరళకు 2277, మధ్యప్రదేశ్‌కు 9285, మహారాష్ట్రకు 7472, మణిపూర్‌కు 847, మేఘాలయకు 907,మిజోరమ్‌కు 591 కోట్లరూపాయలు విడుదలచేసింది. అలాగే ఈశాన్యంలోని నాగాలాండ్‌కు 673కోట్లు, ఒడిశాకు 5356 కోట్లు, పంజాబ్‌కు 2137, రాజస్థాన్‌కు 7128, సిక్కింకు 459, తమిళనాడుకు 4825, తెలంగాణకు 2486,త్రిపురకు837,ఉత్తరప్రదేశ్‌కు 21,218, ఉత్తరాఖండ్‌కు1322,పశ్చిమబెంగాల్‌కు 8898 కోట్లరూపాయలువిడుదలచేసింది.మొత్తం అన్నింటికీ కలిపి 1,18,280 కోట్లరూపాయలు విడుదల చేసినట్లు కేంద్ర ఆర్థిక శాఖ వివరించింది.

# ఎడ్‌సెట్‌లో 98% అర్హత

చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, మహాత్మాగాంధీ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ సీహెచ్ గోపాల్‌రెడ్డి, ఎడ్‌సెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ ఏ రామకృష్ణ, కోకన్వీనర్ డాక్టర్ శంకర్ పాల్గొన్నారు. నల్గొండలోని మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం ఎడ్‌సెట్ పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఎడ్ సెట్ పరీక్ష కోసం తెలంగాణ, ఏపీలో 49 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మే 18న నిర్వహించిన ఎడ్‌సెట్ పరీక్షకు 86.60 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. పరీక్షకు 31,725 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 27,495 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్షకు హాజరైన వారిలో 26,994 మంది(98.18 శాతం) అర్హత సాధించారు. పరీక్షకు హాజరైన వారిలో 22,400 మంది బాలికలు ఉండగా వారిలో 21,935 మంది(97.92శాతం) అర్హత సాధించారు. బాలురు 5095 మంది హాజరు కాగా.. వారిలో 5059 మంది(99.29శాతం) మంది అర్హత సాధించారు. రాష్ట్రంలో గత ఏడాదిలో 211 కాలేజీల్లో 18,350 సీట్లు అందుబాటులో ఉన్నాయని.. ఈ ఏడాది కూడా అవే సీట్లు ఉంటాయని తెలిపారు.

**గొల్ల వినీష మొదటి ర్యాంక్**

ఎడ్‌సెట్-2023లో వికారాబాద్ జిల్లాకు చెందిన గొల్ల వినీష 117.45 మార్కులతో మొదటి ర్యాంక్‌ను సొంతం చేసుకుంది. హైదరాబాద్ జిల్లాకు చెందిన నీషా కుమారి 117.01 మార్కులతో 2వ ర్యాంక్‌ను.. హైదరాబాద్‌కు చెందిన ఎం సుషీ 114.21 మార్కులతో 3వ ర్యాంక్‌ను సొంతం చేసుకుందని తెలిపారు. టాప్-10లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కోనసీమ జిల్లాకు చెందిన కుసుమ వినయ్ కుమార్ 110.82 మార్కులతో 8వ ర్యాంక్‌ను సొంతం చేసుకున్నాడు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:12/06/23

DAY - SINGAM SERIES Dr No:191
1st Prize Rs.100000/- 985555
2nd Prize Rs.7000/- 20159
3rd Prize Rs.3500/-
14431 16461 16604 22081 26066
47676 65748 69938 73746 99848
4th Prize Rs.200/-
2271 2574 3442 4652 6699 7165 9567
9573 9662 9701
5th Prize Rs.100/-
1337 1795 3000 6594 6919 7029 8525
8855 9292 9525
6th Prize Rs.50/-
0181 2330 3857 4698 6467 7642 9299
0211 2384 3888 4801 6520 7682 9343
0241 2704 4064 5099 6563 7870 9403
0341 2711 4184 5163 6614 8363 9412
0866 2725 4195 5209 6943 8365 9436
1030 2927 4201 5341 6997 8623 9465
1050 3043 4229 5723 7011 8676 9474
1077 3140 4248 5895 7037 8775 9806
1291 3172 4287 5899 7119 8908 9914
1430 3219 4528 6042 7180 8971 9973
1458 3254 4535 6077 7281 8997
1736 3443 4554 6231 7405 9021
2074 3608 4592 6352 7456 9088
2277 3617 4640 6353 7503 9118
2322 3659 4694 6357 7511 9208

DAY - KUIL SERIES Dr No:191
1st Prize Rs.100000/- 568934
2nd Prize Rs.7000/- 96534
3rd Prize Rs.3500/-
04945 14342 14709 15324 40612
48077 49506 68581 77611 87725
4th Prize Rs.200/-
2691 3319 3389 3818 4574 5205 6183
6463 7285 9887
5th Prize Rs.100/-
1640 2343 2649 2789 3232 3757 5722
6969 8278 9902
6th Prize Rs.50/-
0019 1879 3112 4193 5888 7511 9064
0043 1938 3162 4259 5902 7516 9143
0111 2088 3213 4341 6097 7553 9217
0577 2209 3259 4426 6151 7557 9320
0647 2230 3269 4564 6359 7567 9381
0755 2399 3305 4740 6361 7697 9498
1131 2535 3321 4963 6589 7829 9547
1166 2557 3366 5157 6622 7952 9557
1178 2616 3443 5345 6687 7973 9626
1198 2759 3480 5352 6720 8019 9728
1295 2835 3552 5370 7116 8029
1499 2836 3600 5427 7126 8061
1769 2906 3605 5465 7240 8241
1820 2993 4029 5604 7329 8505
1843 3032 4179 5606 7451 8553

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:12/06/23

DAY - ROSA SERIES Dr No:191
1st Prize Rs.100000/- 247215
2nd Prize Rs.7000/- 40875
3rd Prize Rs.3500/-
11080 34469 41331 42364 51989
52424 53831 65875 74019 77697
4th Prize Rs.200/-
0266 0560 1407 1623 2123 2715 3417
3819 5305 8696
5th Prize Rs.100/-
0267 1702 2615 3859 6698 6760 8556
9113 9337 9386
6th Prize Rs.50/-
0017 2126 3878 5233 6519 7985 9072
0330 2307 3920 5324 6541 8106 9455
0665 2460 3982 5392 6583 8242 9618
0806 2565 4024 5496 6688 8350 9653
0855 2630 4181 5578 6873 8389 9657
0954 2662 4398 5602 6878 8400 9848
0999 2701 4542 5729 6905 8413 9867
1065 2802 4625 5871 6997 8465 9922
1268 2954 4633 6087 7077 8766 9935
1299 2956 4661 6127 7203 8815 9947
1525 3156 4680 6156 7335 8853
1697 3247 4738 6184 7673 8864
1750 3483 4883 6274 7757 8890
2101 3597 5162 6400 7796 8989
2112 3640 5167 6484 7964 9003

DAY - DEAR SERIES Dr No:191
1st Prize Rs.100000/- 923457
2nd Prize Rs.7000/- 08619
3rd Prize Rs.3500/-
00233 05324 06703 08362 24026
41325 52476 72688 80005 95331
4th Prize Rs.200/-
1933 3511 4234 4442 5131 6274 6842
7170 8166 8904
5th Prize Rs.100/-
1637 2066 3832 4919 5697 6485 7753
8101 8943 9205
6th Prize Rs.50/-
0037 1067 2175 3389 4941 6547 8856
0170 1101 2203 3418 4946 6657 8915
0269 1167 2399 3522 5145 6854 8930
0402 1316 2454 3544 5257 6937 9070
0464 1472 2472 3582 5574 7014 9092
0556 1491 2508 3597 5647 7039 9368
0593 1613 2587 3761 5698 7217 9426
0779 1614 2714 3794 5739 7571 9479
0799 1773 2877 3929 5777 8069 9528
0801 1863 2973 3960 5829 8105 9854
0889 1983 3189 4150 5977 8268
0903 2000 3249 4505 6328 8313
1034 2050 3275 4556 6347 8344
1045 2100 3326 4816 6471 8411
1058 2141 3352 4875 6516 8690

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:12/06/23

DAY - THANGAM SERIES Dr No:191
1st Prize Rs.100000/- 151961
2nd Prize Rs.7000/- 16425
3rd Prize Rs.3500/-
00066 25708 31558 42285 47115
61561 65385 79687 87024 94494
4th Prize Rs.200/-
0344 1913 2381 3949 5707 8097 8517
8802 8881 9882
5th Prize Rs.100/-
2292 2322 3041 3214 3519 4429 4940
5853 8243 8462
6th Prize Rs.50/-
0057 1695 3136 5033 6386 7293 8703
0081 1844 3289 5131 6464 7340 9066
0159 2132 3305 5147 6509 7507 9132
0219 2173 3336 5161 6577 7717 9187
0332 2205 3508 5320 6643 7831 9226
0480 2438 3551 5454 6726 7925 9304
0597 2468 3952 5568 6754 7926 9624
0763 2575 3962 5741 6810 8081 9764
0765 2582 4002 5801 6853 8085 9980
0934 2595 4026 5959 6855 8127 9987
1057 2705 4071 6029 6893 8184
1141 2764 4241 6043 7096 8315
1308 2831 4318 6120 7107 8372
1367 2878 4588 6264 7141 8390
1632 3096 4611 6364 7222 8628

DAY - VAIRAM SERIES Dr No:50
1st Prize Rs.50000/- 314289
2nd Prize Rs.7000/- 53558
3rd Prize Rs.3500/-
24371 33773 48061 49807 54298
56304 61375 68740 69914 69919
4th Prize Rs.200/-
1245 1946 2893 4323 5296 6491 7060
7992 9645 9937
5th Prize Rs.100/-
0395 1632 2650 3432 6626 7827 8026
8379 9436 9685
6th Prize Rs.50/-
0080 1446 2725 3963 5799 7281 9121
0097 1672 2726 3972 5954 7366 9208
0234 1769 2848 4082 5997 7395 9237
0270 1779 2880 4235 6018 7557 9263
0369 1887 2904 4563 6025 7662 9267
0639 1929 3334 4671 6066 7673 9519
0725 1968 3341 4688 6272 7726 9748
0940 2154 3359 4693 6525 7820 9755
1156 2197 3455 4753 6619 7847 9869
1219 2217 3473 4814 6835 8077 9902
1275 2349 3497 4815 6952 8146
1306 2452 3596 5074 6998 8305
1315 2554 3831 5218 7010 8941
1327 2562 3852 5339 7032 8962
1377 2605 3913 5764 7225 9097

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:12/06/23

DAY - NALLANERAM SERIES Dr No:191
1st Prize Rs.50000/- 528713
2nd Prize Rs.7000/- 15442
3rd Prize Rs.3500/-
09087 09779 12834 15662 19321
45897 63268 73225 90191 99954
4th Prize Rs.200/-
0274 0825 1587 4278 4799 6254 6661
6889 8981 9739
5th Prize Rs.100/-
0101 0476 4111 4397 5029 5963 7640
9497 9500 9537
6th Prize Rs.50/-
0048 1135 2790 4235 5879 6729 8892
0114 1151 2801 4331 5907 6836 8943
0117 1571 2870 4483 6049 7284 8960
0211 1710 2877 4565 6080 7314 8993
0225 1716 3048 4593 6136 7344 9147
0263 1722 3277 4694 6164 7479 9176
0357 1836 3387 4797 6218 8008 9267
0407 1874 3431 4861 6228 8196 9437
0436 1885 3468 5014 6235 8221 9538
0445 1897 3606 5190 6403 8284 9713
0552 1959 3609 5395 6426 8570
0562 1976 3794 5418 6448 8594
0653 2534 4029 5582 6524 8733
1096 2617 4037 5788 6601 8818
1109 2693 4114 5814 6706 8852

DAY - MANI SERIES Dr No:50
1st Prize Rs.50000/- 437373
2nd Prize Rs.7000/- 60351
3rd Prize Rs.3500/-
00512 15862 43566 43789 52853
52912 65205 72447 80880 92150
4th Prize Rs.200/-
0440 1156 2849 5188 6679 8155 8957
9168 9780 9904
5th Prize Rs.100/-
0758 1354 2594 2833 3412 4306 5967
7446 8379 8753
6th Prize Rs.50/-
0061 1713 3523 5322 6657 7747 9497
0184 2035 3535 5339 6674 7831 9592
0216 2042 3587 5506 6863 7899 9611
0247 2307 3757 5752 6912 7941 9654
0275 2395 3971 5868 6979 7979 9710
0500 2580 4157 5930 7226 8081 9773
0636 2649 4164 5954 7309 8185 9774
0723 2689 4453 6105 7321 8243 9850
0753 2794 4601 6129 7441 8252 9909
0774 2986 4649 6315 7482 8299 9971
0831 3153 4701 6369 7527 8309
0963 3161 4782 6414 7583 8336
0984 3267 4899 6473 7662 8931
1075 3285 5098 6541 7701 9116
1571 3446 5310 6559 7720 9326

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:12/06/23

DAY - KUMARAN SERIES Dr No:191
1st Prize Rs.50000/- 849928
2nd Prize Rs.7000/- 42536
3rd Prize Rs.3500/-
01498 01776 19123 26528 43976
49371 57309 71943 73315 80446
4th Prize Rs.200/-
0467 2934 3434 3556 3749 5782 7057
7493 9304 9649
5th Prize Rs.100/-
0796 2213 2691 3833 5511 6769 7379
7667 9341 9388
6th Prize Rs.50/-
0005 1179 3217 4068 5121 7225 9082
0309 1273 3310 4205 5462 7312 9226
0360 1278 3335 4233 5562 7387 9456
0411 1526 3370 4250 5833 7450 9460
0523 1541 3444 4253 5969 7570 9673
0526 1594 3473 4314 6030 7709 9806
0822 1619 3487 4472 6105 7743 9836
0843 1739 3642 4708 6270 7881 9877
0926 2309 3709 4733 6329 8092 9914
0982 2818 3714 4765 6740 8447 9995
0991 2941 3721 4857 6754 8511
1022 2987 3737 4885 6771 8608
1123 3041 3760 5020 6808 8633
1138 3055 3791 5048 6874 8829
1156 3079 3821 5071 6930 8904

DAY - VISHNU SERIES Dr No:191
1st Prize Rs.50000/- 664279
2nd Prize Rs.7000/- 58784
3rd Prize Rs.3500/-
20031 31724 52955 55572 71470
75573 80799 81669 87417 93168
4th Prize Rs.200/-
1124 1171 2592 2963 4351 5554 6436
7387 7419 7907
5th Prize Rs.100/-
1465 1638 3517 6405 7509 8301 8519
9018 9261 9608
6th Prize Rs.50/-
0286 2267 4051 5085 6275 7758 9133
0293 2292 4073 5258 6390 7953 9141
0326 2504 4141 5292 6474 7968 9151
0427 2572 4172 5299 6491 8024 9196
0504 2771 4205 5468 6655 8041 9235
0603 2837 4226 5493 6687 8102 9347
0609 2940 4271 5525 6808 8169 9379
0758 3079 4606 5617 6831 8548 9715
0902 3115 4630 5816 7157 8823 9886
1040 3149 4672 5847 7248 8859 9976
1210 3174 4782 5893 7303 8967
1404 3519 4823 6045 7406 9038
1511 3813 4918 6099 7430 9073
1522 3817 4946 6184 7548 9107
1854 3885 5045 6201 7669 9113

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:12/06/23

DAY - SWARNALAXMI SERIES Dr No:191
1st Prize Rs.50000/- 948711
2nd Prize Rs.7000/- 83537
3rd Prize Rs.3500/-
15499 37231 37733 48205 59148
59632 61301 72842 83919 94706
4th Prize Rs.200/-
0072 1862 2999 3039 3445 3937 4133
4681 6300 9124
5th Prize Rs.100/-
1046 3290 5300 6092 6285 7107 8817
9010 9084 9605
6th Prize Rs.50/-
0018 1638 3322 4853 6142 7789 9261
0039 1792 3447 4864 6207 7867 9283
0282 2000 3449 4914 6268 7939 9346
0299 2065 3679 4992 6432 7970 9440
0328 2075 3697 5107 6514 8127 9510
0404 2131 3749 5149 6523 8278 9552
0538 2164 3757 5196 6586 8285 9563
0562 2173 3870 5246 6898 8503 9633
0695 2242 4029 5284 7011 8674 9842
0796 2448 4041 5523 7121 8776 9961
0936 2505 4207 5617 7396 8806
1428 2533 4450 5677 7513 8841
1524 2873 4533 5915 7643 9073
1533 2921 4646 6024 7700 9141
1549 3151 4786 6107 7746 9200

DAY - LION SERIES Dr No:50
1st Prize Rs.50000/- 558108
2nd Prize Rs.7000/- 71445
3rd Prize Rs.3500/-
14756 25119 25690 36536 47474
58303 69241 69696 82629 93237
4th Prize Rs.200/-
0668 0846 0909 1526 3354 5658 6422
6644 6836 6904
5th Prize Rs.100/-
2047 2537 2709 3138 3642 3834 3957
8775 9502 9791
6th Prize Rs.50/-
0037 1614 3267 4769 5642 7569 9042
0039 1799 3404 4817 5654 7706 9215
0056 1859 3530 4897 6054 7908 9242
0148 1878 3654 4996 6081 8021 9254
0165 2256 3755 5001 6335 8063 9563
0226 2328 3795 5039 6532 8092 9652
0357 2360 3914 5188 6603 8116 9662
0413 2416 3997 5235 6606 8352 9668
0709 2439 4110 5247 6839 8431 9677
0951 2491 4184 5260 6975 8493 9839
0956 2525 4206 5350 7074 8591
0984 2701 4339 5459 7092 8771
1090 2718 4359 5476 7165 8819
1249 2825 4427 5523 7214 8932
1306 2960 4585 5616 7284 9021

# తెలంగాణ రన్ సక్సెస్

## యువత పరుగుతో ఉర్రూతలూగిన నెక్లెస్ రోడ్, ఎన్టీఆర్ మార్గ్



**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని సోమవారం ఉదయం నెక్లెస్ రోడ్, ఎన్టీఆర్ మార్గ్ ప్రాంతంలో నిర్వహించిన తెలంగాణ రన్ విజయవంతమయ్యింది. ఐదు వేల మందికి పైగా యువతీ, యువకులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ పరుగు పందాన్ని రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీ జెండా ఊపి ప్రారంభించారు. సచివాలయం సమీపంలో కొత్తగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం వద్ద ఉదయం ఆరు గంటలకు ఈ పరుగు పందెం మొదలయ్యింది. రెండు కిలోమీటర్లు, ఐదు కిలోమీటర్ల దూరం వరకు వేరు వేరుగా నిర్వహించిన ఈ పరుగు పందెంలో పాల్గొనేందుకు యువతీ యువకులతో పాటు యువ క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నగరంలోని రక్షణ, పారా మిలటరీ బలగాలకు చెందిన సిబ్బంది కూడా ఇందులో పాల్గొనడం విశేషం. అంబేద్కర్ విగ్రహం నుంచి మొదలై నెక్లెస్ రోడ్ వరకు వెళ్లి అక్కడ యూ టర్న్ తీసుకుని తెలుగుతల్లి విగ్రహం వరకు వచ్చి మళ్లీ యూ టర్న్ తీసుకుని తిరిగి అంబేద్కర్ విగ్రహం వరకు ఈ పరుగు పందెం సాగింది.

2కె, 5కె పరుగు పందెం వేరు వేరుగా సాగగా వారికోసం ఏర్పాట్లు వేరుగా చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అబ్కారీ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్, నగర మేయర్ విజయలక్ష్మి, ఎంఎల్ఏ దానం నాగేందర్, చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, డిజిపి అంజనీ కుమార్, సిటీ ఇంఛార్జి కొత్వాల్ విక్రం సింగ్ మాన్‌తో పాటు బల్దియా కమిషనర్ లోకేష్ కుమార్, టిఎస్ఎస్‌పి చీఫ్ స్వాతి లక్రా, శాంతి భద్రతల అదనపు డిజి సంజయ్ జైన్, గ్రే హౌండ్స్ అదనపు డిజి విజయ్ కుమార్, సిటీ ట్రాఫిక్ చీఫ్ సుధీర్ బాబు, క్రైం అండ్ సిట్ అదనపు సిపి ఏ.ఆర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా హోంమంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో దేశంలో అగ్రగామిగా కొనసాగుతోందని అన్నారు. ఒక్క శాంతి భద్రతల పరిరక్షణలోనే కాకుండా క్రీడల్లోనూ రాష్ట్రం ముందంజలో దూసుకుపోతోందని ఆయన తెలిపారు.

సిఎం కెసిఆర్ ముందు చూపువల్లే ఇది సాధ్యమయ్యిందని ఆయన కొనియాడారు. అబ్కారీ, క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంతో మరే రాష్ట్రం పోటీపడే పరిస్థితి లేదని, ఇందుకు రాష్ట్రంలో అమలు పరుస్తున్న సంక్షేమ కార్యక్రమాలు కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారిణి ఈషాసింగ్‌తో పాటు యువ హీరోయిన్ శ్రీలీల తదితరులు పాల్గొని పరుగు పందెంలో పాల్గొన్న వారిని ఉత్సాహపరిచారు. కాగా తెలంగాణ రన్ సందర్భంగా నెక్లెస్ రోడ్, ఎన్టీఆర్ మార్గ్, సంజీవయ్య పార్క్, ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాలలో ఉదయం తొమ్మిది గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేశారు.

## ఇడి ఎదుట లొంగిపోయిన రాఘవ

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో సౌత్ గ్రూప్ వ్యవహారంలో ఈడీ అధికారులు అరెస్టు చేసిన వైకాపా ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయుడు మాగుంట రాఘవ రెడ్డి సోమవారం నాడు తీహార్ జైలు వద్ద ఈడీ అధికారులకు లొంగిపోయారు. తన తల్లి అనారోగ్య కారణాలు చూపుతూ ఢిల్లీ హైకోర్టు నుంచి రాఘవ రెండు వారాల మధ్యంతర బెయిలు పొంది తీహార్ జైలు నుంచి గత బుధవారం నాడు విడుదలవడం తెలిసిందే. అయితే దీనిపై ఈడీ అధికారులు గురువారం నాడు సుప్రీం కోర్టును ఆశ్రయించి రాఘవ మధ్యంతర బెయిల్‌ను ఐదు రోజులకు కుదింప చేయడం తెలిసిందే. దీంతో రాఘవను సోమవారం నాడు లొంగిపోవాలని సుప్రీం కోర్టు శుక్రవారం నాడు ఆదేశించడం విదితమే. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు మధ్యంతర బెయిల్‌పై వున్న రాఘవ సోమవారం ఉదయం తీహార్ జైలు వద్ద ఈడీ అధికారుల ఎదుట లొంగిపోయారు. అనంతరం రాఘవను ఈడీ అధికారులు నేరుగా తీహార్‌జైలుకు తరలించారు. రాఘవ రెండునెలలుగా ఈ జైల్లో వున్నారు.

## యుఎస్ కాంగ్రెస్‌లో ప్రసంగించనున్న మోడీ

### తొలి భారత ప్రధానిగా రికార్డుకు సిద్ధం

**వాషింగ్టన్, జూన్ 12:** మరికొన్ని రోజుల్లో అమెరికాలో పర్యటించనున్న భారత ప్రధాని నరేంద్రమోడీకి ఘన స్వాగతం పలికేందుకు అక్కడి ప్రవాస భారతీయులు ఏర్పాటు చేస్తున్నారు. నాలుగు రోజుల పర్యటనలో భాగంగా అక్కడి



అతిథ్యాన్ని స్వీకరించడంతోపాటు అమెరికా కాంగ్రెస్‌లోనూ ప్రసంగించనున్నారు. ఇలా అమెరికా ఉభయసభలను ఉద్దేశించి రెండోసారి ప్రసంగించనున్న తొలి భారత ప్రధానిగానూ నరేంద్రమోడీ చరిత్ర సృష్టించనున్నారు. ట్రంప్ హయాంలోనూ ప్రధాని మోడీ అమెరికా పర్యటన చేసిన విషయం విదితమే. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ఆయన సతీమణి జిల్‌బైడెన్ ఆహ్వానం మేరకు మోడీ జూన్ 21 నుంచి 24 వరకు అక్కడ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా అమెరికా కాంగ్రెస్‌లో రెండోసారి ప్రసంగిస్తారు. ముఖ్యంగా అమెరికా-భారత్ మధ్య చిరకాలంగా కొనసాగుతున్న సత్సంబంధాల ప్రాముఖ్యతను వివరించనున్నారు. దీంతో అమెరికా ఉభయ సభలను ఉద్దేశించి రెండోసారి ప్రసంగించనున్న భారత ప్రధానిగా రికార్డు నమోదు చేయనున్నారు. మరోవైపు మోడీ అమెరికా పర్యటనను విజయవంతం చేసేందుకు ప్రవాస భారతీయ సంఘాలు ఇప్పటి నుంచే భారీ ఏర్పాట్లు చేస్తున్నాయి. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు వివిధ ప్రధాల సంప్రదాయాలను మోడీ బసచేసే ప్రాంతంలో ప్రదర్శించనున్నారు. అంతేకాకుండా మోడీకి, బైడెన్ దంపతులు స్వాగతం పలికే సమయంలోనూ సుమారు 7వేల మంది ఇండియన్ అమెరికన్లు వైట్‌హౌస్ సమీపంలో సమూహంగా ఏర్పడి ప్రధానికి స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అనంతరం వాషింగ్టన్‌లో ప్రవాస భారతీయులు ఏర్పాటుచేసే బహిరంగ సభలోనూ మోడీ పాల్గొంటారు.

## ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీసుకు బాంబు బెదరింపు!

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** నగరంలో బాంబు కలకలం సృష్టించింది. నాంపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని అదాయపు పన్ను కార్యాలయంలో బాంబు ఉన్నట్టు సోమవారం డయల్ 100 నంబర్‌కు గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేశాడు. దాంతో అప్రమత్తమైన పోలీసులు వెంటనే ఐటీ టవర్స్‌కు చేరుకున్నారు. కార్యాలయంలోని సిబ్బందిని బయటకు పంపించి బాంబు స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. బాంబు డిస్పోజల్ స్క్వాడ్, పోలీస్ జాగిలాలు, మెటల్ డిటెక్టర్ల సాయంతో అణువణువుగా గాలింపు చేపట్టారు. చివరకు ఎక్కడా బాంబు కనిపించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. దీన్ని ఎవరో ఆకతాయి పనిగా పోలీసులు భావిస్తున్నారు. అలాగే బషీర్‌బాగ్‌లోని అయకర్ భవన్‌లోనూ పోలీసులు బాంబు స్క్వాడ్ తనిఖీలు నిర్వహించారు.

## మిస్టరీగా మారిన శిరీష హత్య కేసు

### పోలీసుల విచారణపై మృతురాలి అన్న అనుమానం

**పరిగి, జూన్ 12, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా పరిగి మండల కాడ్లాపూర్‌లో యువతి శిరీష హత్య కేసు మిస్టరీగా మారింది. సోమవారం సదరు యువతి మృత దేహానికి రీపోస్ట్‌మార్టం నిర్వహించారు. ఎఫ్ఎస్ఎల్ నివేదిక వచ్చేంతవరకు ఏమి చెప్ప లేమని డాక్టర్లు చెబుతున్నారు. కాని పోలీసుల విచారణపై శిరీష అన్న శ్రీకాంత్ అను మానం వ్యక్తం చేస్తున్నారు. హత్య.. ఆత్మహత్య అంటూ పోలీసులు తమను తికమక చేస్తున్నారంటూ మృతురాలి అన్న శ్రీకాంత్ ఆవేదన వ్యక్తం చేశారు. మోకాలి లోతు ఉన్న ఆ చిన్నకుంటలో ఎలా ఆత్మహత్య చేసుకుంటారో చెప్పాలని శ్రీకాంత్ ప్రశ్నించారు. ఆ కుంటలో ఎలాంటి రాళ్లులేవు అని పోలీసులు సమగ్ర విచారణ చేయాలి. మా కుటుంబానికి న్యాయం చేయాలని, మా నాన్న తప్పు చేసినా, బావ తప్పు చేసిన శిక్షించాలని, అయితే అసలు నిజం మాత్రం నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు.

**పోలీసుల తీరుపై గ్రామస్థులు ఆగ్రహం**

పోలీసులు సరిగ్గా విచారణ చేయడం లేదని శిరీషది ఆత్మహత్యగా చిత్రికరించే ప్రయత్నం చేస్తున్నారని యువతి మృతికి తండ్రి, బావ ఇద్దరు కారణమని గ్రామస్థులు అంటున్నారు. పోలీసులు సరిగ్గా విచారణ చేయాలని, నిజానిజాలు బయటపెట్టాలని అప్పటివరకు అంత్యక్రియలు చేయనివ్వమంటూ ఆందోళన చేశారు. శిరీష తండ్రి జంగయ్యపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేయగా పోలీసులు జోక్యం చేసుకొని సముదాయించారు. అనంతరం అంత్యక్రియలు పూర్తి చేయించారు.



## మేరిలాండ్‌లో కాల్పులు.. ముగ్గురు మృతి

### మరో ముగ్గురికి తీవ్రగాయాలు

**అన్నాపోలిస్‌ఎండి(అమెరికా), జూన్ 12:** మేరిల్యాండ్ రాజధాని అన్నాపోలిస్‌లో రాత్రివేళ జరిగిన కాల్పుల్లో ముగ్గురు చనిపోయారు. మరో ముగ్గురు తీవ్ర గాయాలపాలయినట్లు అన్నాపోలిస్ పోలీసులు తెలిపారు. చీఫ్ ఎడ్వర్డ్ జాక్సన్ మాట్లాడుతూ వారిలో వారికే జరిగిన ఘర్షణ వల్ల ఈ కాల్పులు జరిగినట్లు తెలిపారు. అయితే ఈ కాల్పులపరంగా ప్రజలకు ఎలాంటి అపాయం లేదన్నారు. కాల్పులకు అసలు కారణం ఏమిటన్న దానిపై మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నామని, ప్రాథమికంగా ఈ వ్యక్తులు పరస్పరం వాగ్వాదాలకు దిగి అవి తీవ్రస్థాయికి చేరడంతో కాల్పులకు దారితీసినట్లు తెలుస్తోంది. చనిపోయినవారు 20నుంచి 50ఏళ్లలోపు ఉన్నారని, కాల్పుల వెనుక ప్రధాన కారణం పైనే ప్రస్తుతం దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. బాధితులందరూ ఇంటిబయట చనిపోయి పడిఉన్నారని పోలీస్‌చీఫ్ జాక్సన్ తెలిపారు. ఈ సంఘటనతో లెక్కకు మించిన పోలీస్ కార్లు ఆ ప్రాంతానికి చేరుకున్నాయని, సిటీ సెంటర్‌కు దక్షిణ ప్రాంతంలో ఈ సంఘటన చోటుచేసుకుంది. గాయపడినవారిలో ఒకరిని చికిత్సకోసం తరలించామని పోలీసులు తెలిపారు. కాల్పుల అనుమానితుడుగా భావిస్తున్న ఒక వ్యక్తిని కస్టడీలోకి తీసుకున్నామని అన్నారు.

# పంటల సీజన్ నెల ముందుకు

**ముందస్తు వానకాలం, యాసంగికి ఏర్పాట్లు**

**ముసాయిదా ప్రతిపాదనలు సిద్ధం**

**త్వరలో మంత్రివర్గ ఉపసంఘంచే పరిశీలన**

**అకాల వర్షాలు, పంట నష్టాలను అధిగమించడమే లక్ష్యం**

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త :** వానాకాలం, యాసంగి సీజనులో అకాల వర్షాల కారణంగా పంటలు దెబ్బతిని తద్వారా రైతాంగం భారీగా నష్టాలను చవిచూస్తున్న నేపథ్యంలో వాటిని తగ్గించడానికి తెలంగాణ సర్కార్ సిద్ధమైంది. ఇందులో భాగంగా వానాకాలం, యాసంగి పంటల సీజన్లను ముందుకు తీసుకెళ్లాలని ప్రతిపాదించింది. దీనికి సంబంధించి ప్రభుత్వం నియమించిన వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలతో కూడిన బృందం ముసాయిదా నివేదికను సిద్ధం చేసింది. త్వరలో దీన్ని మంత్రివర్గ ఉప సంఘం పరిశీలనకు పంపించనుంది. ఈ ముసాయిదా నివేదికను పరిశీలించి ప్రతిపాదనలతో కూడిన నివేదికను ముఖ్య మంత్రి కార్యాలయానికి పంపనున్నారు. ప్రధానంగా అకాల వర్షాల వల్ల కలిగే నష్టాల నుండి రైతులను రక్షించేందుకు, పంట నష్టాలను తగ్గించే ప్రయత్నంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పంటల సీజన్‌ను 3 నుండి 4 వారాల పాటు ముందుకు తీసుకురావాలని యోచిస్తోంది. ఇందుకు అనుగుణంగా అదనంగా, తక్కువ సమయంలో పండించగల వరి వంగడాలు, ఇతర రకాల పంటల సాగును ప్రోత్సహించనుంది. ఈ ముందస్తు పంటల సాగు సీజన్లకు సంబంధించి తాజాగా ముసాయిదా నివేదికను రూపొందించింది. వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారుల బృందం దాదాపు ఒక నెల పంట సీజన్‌ను ముందుకు తీసుకెళ్లడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశాయి. దీని ప్రకారం వానాకాలం పంట నాట్లు జూన్‌లో ప్రారంభమై జూలై నాటికి పూర్తి అవుతాయి.

అలాగే యాసంగి సీజనులో పంటల నాట్లు నవంబరు నెలలో ప్రారంభమై డిసెంబరు నెలతో ముగుస్తాయి. వానాకాలం, యాసంగి సీజన్లు ముందస్తుగా ప్రారంభించడం ద్వారా రైతులు నాట్లు, విత్తనాలు నాటే షెడ్యూల్‌లను ప్రస్తుత వాతావరణ పరిస్థితులతో సమకాలీకరించనున్నారు. క్లిష్టమైన వృద్ధి దశలో ఊహించని వర్షపాతం నుండి నష్టాలను తగ్గించే అవకాశం ఉంటుందని సూచనలు చేశాయి. దీని వల్ల రైతులు ముందస్తు రుతుపవన వర్షాల ప్రయోజనాన్ని పొందగలుగుతారు. ఇవి అంకురోత్పత్తికి ముఖ్యంగా వరి వంటి పంటల ప్రారంభ పెరుగదలకు సరిపోతాయని ముసాయిదా నివేదికలో పేర్కొన్నాయి. అంతేకాకుండా ఏప్రిల్ నెల మొదటి వారం లోపు యాసంగి పంటలు కోతకు ముందు రావడం వల్ల ముడి బియ్యం మిల్లింగ్ సమయంలోనూ వృధాను తగ్గించవచ్చని స్పష్టం చేశాయి. అంతేకాకుండా పంటల పురోగతిని ప్రోత్సహించడానికి, రైతులకు అవగాహన కల్పించడానికి ప్రణాళికలను సైతం రూపొందించాయి. కొన్ని ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో విత్తనాలు విత్తుకునేలా రైతులను ప్రోత్సహించడంలో సత్ఫలితాలు సాధించవచ్చని చెబుతున్నాయి. అయితే ఈ ముందస్తు సాగుపై పెద్ద ఎత్తున ప్రచారాల ద్వారా రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నాయి. ఈ విషయంలో గణనీయమైన ప్రభావాన్ని సృష్టించేందుకు తెలంగాణ వ్యాప్తంగా రైతుల సమావేశాలు, శిక్షణా కార్యాక్రమాలను నిర్వహించాలని ముసాయిదా ప్రతిపాదనల్లో పేర్కొన్నాయి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన రైతు అనుకూల చర్యల కారణాంగా తెలంగాణలో వ్యవసాయ రంగం గణనీయమైన పురోగతిని సాధించినప్పటికీ అకాల వర్షాలు రైతులకు, ప్రభుత్వానికి సవాలుగా మారాయి. వరి మరియు ఇతర పంటలు కోత కాలానికి ముందే నష్టాలను చవిచూస్తున్నాయి. తెలంగాణలో వానాకాలం పంటల సీజన్ జూలైలో ప్రారంభమై నైరుతి రుతుపవనాల సమయంలో అక్టోబర్ నవంబరులో ముగుస్తుంది. యాసంగి పంటల సీజన్ డిసెంబరులో ప్రారంభమై మార్చి, ఏప్రిల్‌లో ముగుస్తుంది. అయితే వాతావరణ మార్పుల కారణంగా, తెలంగాణలో అక్టోబరు-నవంబరు, మార్చి-ఏప్రిల్ మధ్య కాలల్లో తరచుగా అస్థిరమైన వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వానాకాలం, యాసంగి రెండు పంటల సీజన్లలో పంటలు దెబ్బతిని రైతాంగం భారీగా నష్టాలను చవిచూస్తున్నారు. అంతేకాకుండా వీటి పర్యవసానంగా పంటల దిగుబడిపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతోంది. గత ఏడాది అకాల వర్షాలు కారణంగా వానాకాలం సీజనులో సుమారు 4 లక్షల ఎకరాలు, యాసంగి సీజనులో అదనంగా 2.48 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. వీటి దృష్ట్యా తెలంగాణ సర్కార్ ముందస్తు సాగుపై దృష్టిసారించి, ఆ దిశగా చర్యలు చేపట్టింది,

## ప్రచార ప్రయోజనాలకు పిల్ వేశారా?

### హరిరామజోగయ్యను ప్రశ్నించిన హైకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 12:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లోపే జగన్ అక్రమాస్తుల కేసులను తేల్చేలా ఆదేశాలు ఇవ్వాలని తెలంగాణ హైకోర్టును మాజీ ఎంపీ చేగొండి హరిరామజోగయ్య కోరారు. ఈ మేరకు ఆయన ప్రజా ప్రయోజన వ్యాజ్యం(పిల్) దాఖలు చేశారు. సిబిఐ కోర్టులో జగన్ కేసుల విచారణ వేగంగా పూర్తయ్యేలా ఆదేశించాలని కోరారు.

వ్యక్తిగత కేసుల వ్యవహారంలో పిల్ దాఖలు చేయడంపై హైకోర్టు రిజిస్ట్రీ అభ్యంతరం తెలిపారు. అభ్యంతరాలను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని సీజే ధర్మాసనం ముందుంచారు. రిజిస్ట్రీ లేవనెత్తిన అభ్యంతరాలపై సీజే జస్టిస్ ఉజ్జల్ భూయాన్,జస్టిస్ ఎన్.తుకారాం నేతృత్వంలోని ధర్మాసనం వాదనలు వినింది. విచారణ వేగంగా జరిగేలా పీపీని ఆదేశించేలా సిబిఐ డైరెక్టర్‌ను కోరారా? సిబిఐ డైరెక్టర్‌ను అడగకుండా నేరుగా కోర్టుకు ఎందుకు వచ్చారు? అని హరిరామ జోగయ్య తరఫు న్యాయవాదిని హైకోర్టు ప్రశ్నించింది. ప్రచార ప్రయోజనాల కోసం పిల్ వేశారా? అని ఉన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. రెండు వారాల గడువిస్తే పిల్ విచారణ అర్హతపై వాదనలు వినిపిస్తామని న్యాయవాది తెలిపారు. అనంతరం తదుపరి విచారణను జూలై 6కి హైకోర్టు వాయిదా వేసింది.

## రూ.6,700కు చేరిన పత్తి ధర

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వివిధ మార్కెట్లలో పత్తి ధరలు నిలకడగా కొనసాగుతున్నాయి. సోమవారం మార్కెట్‌కు విడి పత్తి ధర గరిష్టంగా 7,300 రూపాయలు, కనిష్టంగా 6,700 రూపాయలకు వ్యాపారులు కొనుగోలు చేశారు. అదేవిధంగా మోడల్ ధర క్వింటాలు 6,700 రూపాయలకు ప్రైవేటు వ్యాపారులు రైతుల వద్ద నున్న పత్తిని సేకరించారు.అలాగే బస్తాల్లో వచ్చిన పత్తికి క్వింటాలుకు 6 వేల రూపాయల చొప్పున ధర పలికిందని మార్కెట్ శాఖ అధికారులు తెలిపారు.

## చత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు

### మహిళా మావోయిస్టు మృతి: ఐజిపి సుందర్‌రాజ్ వెల్లడి

**చర్ల ప్రభాతవార్త:** చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని కాంకేర్ జిల్లా చోటెబెధియా అటవి ప్రాంతంలో కూబింగ్ వెళ్లిన డిఆర్‌జి బిఎస్ఎఫ్ జవాన్లకు మావోయిస్టులు తారసపడటంతో పరస్పరం ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఒక మహిళా మావోయిస్టు మృతి చెందింది. ఆమె నుండి 303 రైఫిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఎన్‌కౌంటర్ ఘటనను బస్తర్ రేంజి ఐజిపి సుందర్‌రాజ్ ధృవీకరించారు. అనంతరం ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. ఆదివరం సాయంత్రం ఆర్‌కెబి డివిజన్ సెక్రటరీ ప్రాగ్‌లాస్ కమాండర్ సహా ఇరవై మంది సాయుధ మావోయిస్టులు ఛోటె బెదియా ప్రాంతానికి చేరుకున్నారని నిఘా వర్గాల సమాచారం మేరకు డిఆర్‌జిబిఎస్ఎఫ్ 132 బెటాలియన్ సంయుక్త బృందం ఘటనా ప్రాంతానికి వెళ్లింది. ఈ క్రమంలో కోత్రి నంది తూర్పు ప్రాంతాలోని అమటోలా బినాగుండ కల్పర్ గ్రామాల వైపు భద్రతా బలగాలు కూబింగ్ చేసుకుంటు వెళ్లారు. ఘటనా ప్రాంతాన్ని చుట్టుముట్టిన సమయంలో రాత్రి కావడంతో అక్కడే ఉండి నిఘాను కట్టుదిట్టం చేసారు. భద్రతా బలగాల రాకను పసిగట్టిన మావోయిస్టులు వారిని చుట్టుముట్టే ప్రయత్నం చేసారు. దీంతో ఇరువర్గాల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. కాల్పుల అనంతరం సంఘటనా ప్రాంతాన్ని పరిశీలించగా మహిళా మావోయిస్టు మృతదేహం లభ్యమైంది. భద్రత బలగాల దాడిని ఎదుర్కోలేక మావోయిస్టులు అక్కడ నుండి పారిపోయారు. మావోయిస్టులు గత ఐదు రోజుల క్రితం ఈ ప్రాంతంలో వాహనాలను దగ్ధం చేసారని తెలిపారు. పారిపోయిన మావోయిస్టు కోసం కూబింగ్ ముమ్మరంగా జరుగుతుందని, ఐజిపి సుందర్ రాజ్ తెలిపారు.

## రేరా చైర్మన్‌గా సత్యనారాయణ

### మరో ఇరువురు సభ్యుల నియామకం

### ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ సర్కార్


**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త :** రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రేరా) చైర్మన్ విషయంలో తెలంగాణ సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. అథారిటీ చైర్మన్‌గా ఐఏఎస్ అధికారి సత్యన్నారాయణను నియమించింది. ఈ మేరకు సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ చైర్మన్‌తో పాటు, సభ్యులను కూడా నియమించారు. సభ్యులుగా వాణిజ్య పన్నుల శాఖ రిటైర్డ్ అడిషనల్ కమిషన్ జె లక్ష్మీనారాయణ, పట్టణ ప్రణాళిక రిటైర్డ్ డైరక్టరు కె శ్రీనివాసరావులను నియమించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ నూతన పాలకవర్గం ఐదేళ్ల పాటు కొనసాగనుంది. చైర్మన్‌గా నియమితులైన సత్యన్నారాయణ ప్రస్తుతం మునిపల్ శాఖ డైరక్టర్‌గా కొనసాగుతున్నారు. కాగా ఇప్పటి వరకూ రెగ్యులేటరీ అథారిటీ చైర్మన్‌గా బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పర్యవేక్షించారు. సోమేష్‌కుమార్ క్యాడర్ విషయంలో ఎపికి బదిలీ కావడంతో శాంతికుమారిని సీఎస్‌గా నియమించిన అనతికాలంలోనే ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ చైర్మన్ బాధ్యతలను కూడా అప్పగించారు. ఇప్పటి వరకూ చైర్మన్ బాధ్యతలు నిర్వహించిన శాంతికుమారి ఈ బాధ్యతలను కొత్త చైర్మన్‌కు అప్పగించనున్నారు.

## వణికిస్తోన్న భారీ వర్షాలు.. విమానాలు రద్దు

### ● ఎయిర్‌పోర్టుల్లో గందరగోళం

**ముంబై, జూన్ 12:** అరేబియా సముద్రంలో ఏర్పడిన బిపర్జాయ్ తుఫాన్ ఉగ్రరూపాన్ని దాల్చింది. గంటగంటకూ బలపడుతోంది. తీరం వైపు దూసుకొస్తోంది. తుఫాన్ ధాటికి మహారాష్ట్ర, గుజరాత్ వణికిపోతున్నాయి. అటు పాకిస్థాన్ తీరంపైనా ఈ తుఫాన్ ప్రభావం పడింది. ఈ నెల 15వ తేదీన ఈ పెను తుఫాన్ తీరాన్ని దాటుతుందని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. సోమవారం తెల్లవారు జాము నాటికి గుజరాత్‌లోని పోర్బందర్‌కు నైరుతి దిశగా 330 కిలోమీటర్లు, ద్వారక నగరానికి 380 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైన ఈ తుఫాన్ కనిపించింది. గంటకు 5 కిలోమీటర్ల వేగంతో గుజరాత్ తీరంవైపు దూసుకెళ్తోంది. ఈ నెల 15వ తేదీ నాటికి తీరాన్ని దాటే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. గుజరాత్‌లోని జఖావ్ పోర్టు వద్ద తీరాన్ని తాకుతుందని తెలిపింది. దీని ప్రభావంతో మహారాష్ట్ర, గుజరాత్‌లల్లో భారీ వర్షాలు కురుస్తోన్నాయి.

తీర ప్రాంతాలన్నీ పోటెత్తుతు న్నాయి. రాకాసి అలలు విరుచుకుపడుతున్నాయి. ముంబై, గుజరాత్‌లో నవ్‌సారి జిల్లా తీరంలో సముద్రం అల్లకల్లోలంగా మారింది. తుఫాన్ తీరాన్ని దాటి, బలహీన పడేంత వరకూ మత్స్యకారులెవరూ చేపలవేటకు వెళ్లకూడదని వాతావరణ కేంద్రం హెచ్చరించింది.



తుఫాన్ గంటగంటకూ తీవ్ర రూపాన్ని దాల్చుతోందని స్పష్టం చేసింది. దీని ప్రభావంతో ముంబై సహా పలు చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తోన్నాయి. బలమైన ఈదురుగాలులు వీస్తోన్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకుని మహారాష్ట్ర ప్రభుత్వం పలు ముందుజాగ్రత్త జర్యలను తీసుకుంది. తీర ప్రాంతాలను ఖాళీ చేయిస్తోంది. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించే చర్యలను చేపట్టింది. ప్రతికూల వాతావరణం ఏర్పడడం వల్ల ముంబై ఛత్రపతి శివాజీ మహరాజ్ అంతర్జాతీయ విమానాశ్రయం రన్‌వేను అధికారులు మూసివేశారు. బలమైన ఈదురుగాలులు వీస్తోండడం, వెలుతురు లేమి కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. విమానాలు ల్యాండింగ్, టేకాఫ్‌కు అనుమతి ఇవ్వట్లేదు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సిబ్బంది. ఫలితంగా పలు విమానాలు రద్దయ్యాయి. మరి కొన్నింటిని దారి మళ్లించారు. తాము నడిపే విమాన సర్వీసులను రద్దు చేసినట్లు ఎయిరిండియా వెల్లడించింది. ఈ మేరకు తన అధికారిక ట్విట్టర్ అకౌంట్‌లో దీనికి సంబంధించిన సమాచారాన్ని పోస్ట్ చేసింది. మరికొన్ని విమానాలు ఆలస్యంగా రాకపోకలు సాగిస్తాయని వివరించింది. హఠాత్తుగా విమాన సర్వీసులు రద్దు కావడం వల్ల ఎయిర్‌పోర్ట్‌లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. పలువురు ప్రయాణికులు గంటల కొద్దీ వేచి ఉంటోన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
సంయుక్త జిల్లా కలెక్టర్ (షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ) చైర్మన్
జిల్లా కొనుగోలు కమిటీ సంగారెడ్డి జిల్లా

ఆర్.సి. నం.ఎ2/32/2023 — టెండర్ ప్రకటన — తేది: .06.2023

సంగారెడ్డి జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖలోని కళాశాల వసతి గృహములకు 2023-24 సంవత్సరమునకు గాను ఈ క్రింద చూపబడిన పనులకు గాను సీల్డ్ టెండర్లు కోరబడుచున్నాయి. క్రమ. సంఖ్య: 1), వివరములు: 1) కుక్కింగ్, క్యాటరింగ్ కాంట్రాక్ట్ సర్వీస్, 2) వాచ్ మెన్/వాచ్ ఉమెన్ (సెక్యూరిటీ సర్వీస్), 3) శ్యానిటేషన్ క్లీనింగ్ కాంట్రాక్ట్ సర్వీస్, టెండర్ ఫారముల ధర: (మూడింటికీ) రూ.500-00. కావున ఆసక్తి గలవారు టెండరు ఫారము వాటి యొక్క నియమ నిబంధనల పైన చూపించిన ధర డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా "జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయము, సంగారెడ్డి జిల్లా" పేరున చెల్లించి 30.06.2023 వరకు ఉ.10.30 ని.ల నుండి సా.5.00 గం. వరకు మాత్రమే జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయం, సంగారెడ్డి యందు పొందవచ్చును. ఇట్టి సీల్డ్ టెండర్లు జిల్లా సంయుక్త కలెక్టర్/చైర్మన్, జిల్లా కొనుగోలు కమిటీ, సంగారెడ్డి జిల్లా గారి సమక్షంలో 03.07.2023 సా.3.00 గం.లకు తెరువబడును.

సం/- సంయుక్త జిల్లా కలెక్టర్/చైర్మన్ తరపున, జిల్లా కొనుగోలు కమిటీ సంగారెడ్డి జిల్లా
DIPR.No.3062-PP/CL/Advt/1/2023-24, తేది: 12.06.2023

తెలంగాణ ప్రభుత్వం
నోటిఫికేషన్
ఫారం-C
(10ఎ మినహాయింపు ఇవ్వబడిన చట్టం యొక్క సెక్షన్-11 క్రింద)
(రూల్ 6/12 చూడండి)
తెలంగాణ ప్రభుత్వం,రెవెన్యూ (LA) విభాగం

గజిట్ నం.GHMC-74 — తేది: 01.06.2023
నం.C/82/2023 — తేది: 01.06.2023

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, గచ్చిబౌలి గ్రామంలోని 1365.80 చ.గజాల మొత్తం భూమి ప్రజా ప్రయోజనానికి అనగా మార్పు చేసిన రోడ్ అభివృద్ధి ప్లాన్ క్రింద, గచ్చిబౌలి ఫ్లైఓవర్ నుండి మేరియట్ ఎగ్జిక్యూటివ్ అపార్ట్‌మెంట్స్‌కు బొటానికల్ గార్డెన్ వరకు ప్రతిపాదిత 150'-0" వెడల్పు రోడ్ కొరకు అవసరమై ఉన్నదని తెలంగాణ ప్రభుత్వం/స్పెషల్ కలెక్టర్ (LA) మరియు కమిషనర్, GHMC, హైదరాబాద్ వారు భావిస్తున్నారు.

కావున రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, గచ్చిబౌలి గ్రామంలోని పైన పేర్కొన్న ప్రాజెక్ట్ కొరకు 1365.80 చ.గజాల ప్రామాణిక కొలతలకు కొంచం ఎక్కువ లేదా తక్కువగా గల భూమి విస్తీర్ణం వివరణ ఈ క్రింది విధంగా సేకరణకు ప్రతిపాదించబడి ప్రకటించబడింది.

| క్ర. సం. | సర్వే నం. | టైటిల్ రకం | భూమి రకం | విస్తీర్ణం చ.గజాలు | ఆసక్తి గల వ్యక్తి పేరు మరియు చిరునామా | సరిహద్దులు ఉత్తరం | సరిహద్దులు దక్షిణం | సరిహద్దులు తూర్పు | సరిహద్దులు పడమర | చెట్లు రకం | చెట్లు సంఖ్య | కట్టడాలు రకం | కట్టడాలు ప్లింత్ ఏరియా చ.గజాలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 10 | - | - | 97.50 | శ్రీమతి సి.ఆండాలు భర్త: శ్రీసి.రాజు 2-60/8/1, ప్లాట్ నెం.4 | | | | | - | - | - | - |
| 2 | 10&17 | - | - | 115.44 | శ్రీ గోకుల్ సింగ్ 2-64/9/3 | | | | | - | - | - | -. |
| 3 | 10 | - | - | 337.56 | శ్రీసిరిపురపు వినయబాబు తండ్రి: ఎస్.వెంకటేశ్వరరావు 2-60/సి/1 | | | | | - | - | - | -. |
| 4 | 10 | - | - | 106.78 | శ్రీమతి ఎమ్.సరస్వతి భర్త:ఎమ్. క్రిష్ణ 2-81-, ప్లాట్ నెం.6 | స్కెచ్ ప్రకారం | | | | - | - | - | -. |
| 5 | 10&17 | - | - | 70.22 | శ్రీరామ్ చందర్ జైస్వాల్ 1-67 | | | | | - | - | - | -. |
| 6 | 6/1 | - | - | 130.00 | శ్రీ ముస్తాఫా ఖమార్ ప్లాట్ నెం.15 | | | | | - | - | - | -. |
| 7 | 6/1/E | - | - | 232.00 | శ్రీసయ్యద్ తల్హా నూరుద్దీన్ తండ్రి:లేట్ సయ్యద్ షహెన్‌షాహుద్దీన్ 2-64/1 | | | | | - | - | - | -. |
| 8 | 10/Part | - | - | 171.88 | శ్రీ సిరిపురపు నెహ్రూ తండ్రి:ఎస్. వినయబాబు 2-60-సి/1/2 | స్కెచ్ ప్రకారం | | | | - | - | - | -. |
| 9 | 10/Part | - | - | 104.42 | శ్రీసిరిపురపు వినయబాబు తండ్రి:లేట్ ఎస్.వెంకటేశ్వరరావు 2-60-సి/1/3 | | | | | - | - | - | -. |
| | | | మొత్తం | 1365.8 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాసం మరియు పునరావాస చట్టం, 2016 (తెలంగాణ సవరణ) (చట్టం నం.21 ఆఫ్ 2017)లో పారదర్శకత మరియు సరైన నష్టపరిహారం హక్కు ద్వారా సవరించబడిన విధంగా భూసేకరణ, పునరావాసం మరియు పునరావాస చట్టం, 2013 (సెంట్రల్ యాక్ట్.30/2013)లో పారదర్శకత మరియు సరైన నష్టపరిహార హక్కు యొక్క సెక్షన్-11 (1) యొక్క ఏర్పాట్ల క్రింద దీనికి సంబంధించిన వారందరికీ ఈ నోటిఫికేషన్ ఇవ్వబడినది.

భూమి ప్లాన్‌ను స్పెషల్ కలెక్టర్ & కమిషనర్, GHMC హైదరాబాద్ వారి కార్యాలయంలో ఏదైనా పనిరోజున కార్యాలయ వేళల్లో తనిఖీ చేసుకొనవచ్చును. సదరు చట్టం యొక్క సెక్షన్ 12లో నిర్దిష్టపరచిన మరియు ఏర్పాటు చేసిన విధంగా తమ పనిని తగిన విధంగా నిర్వర్తించుట కొరకు అవసరమైన అన్ని ఇతర చర్యలను చేపట్టుటకు & సబ్-సాయిల్ లోనికి బోరు వేయుట లేదా త్రవ్వుట, ఏదైనా ఎత్తు పల్లాలు సరిచేయుట, భూమి సర్వే, మరియు దానిలోనికి ప్రవేశించుటకు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, భూసేకరణ, GHMC, హైదరాబాద్ వారికి మరియు వారి సిబ్బందికి అనగా అధీకృత అధికారికి తెలంగాణ

తెలంగాణ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం
రీజినల్ ఆఫీసర్ కార్యాలయం, ప్రాంతీయ కార్యాలయం PR నల్గొండ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

e-Proc.T.N.No.PR/286 to 299/2023-24, — తేది: 09.06.2023

పనుల సంఖ్య (14) నల్గొండ మండలం దోమలపల్లి GP వద్ద 2BHK కాలనీలో న్యూయేజ్ మురికి లైన్‌లు/సెప్టిక్ ట్యాంక్ అతి ముఖ్య సౌకర్యాల ఏర్పాటు మరియు ఇతర సివిల్ పనులు. మొత్తం ECV: రూ.383.34 లక్షలు. టెండర్ల డౌన్‌లోడ్ ప్రారంభ మరియు ముగింపు తేదీలు: 16.06.2023 నుండి 15.07.2023 వరకు. ప్రచురణ తేదీ నుండి (7) స్పష్టమైన తేదీలు ప్రతీ నిట్/బిడ్ అందుబాటులో ఉండును. తదుపరి వివరాలు www.eprocurement.gov.in వద్ద.

DIPR.No.3056-PP/CL/Advt/1/2023-24, తేది: 12.06.2023 — సం/- రీజనల్ ఆఫీసర్

వార్త

మనుషులకు తమ అవసరాలు గుర్తుంటాయేకాని, సామర్థ్యాలు గుర్తుండవు.

- నెపోలియన్

# ఆగని విద్యావ్యాపారం

ఒకనాడు ఎంతో పవిత్రంగా భావించి, ఆరాధించి, పూజించిన 'సరస్వతి' రానురాను అంగడి బొమ్మగా మారిపోతున్నది. నేడు విద్య ఒక వ్యాపారంగా రూపుదాల్చింది. విద్యనే కాదు విద్యార్థులతోసహా ఏకంగా విద్యాసంస్థలను అమ్ముకునే దురదృష్టపురోజులు దాపురించాయి. బాల బాలికలకు పుస్తకాల బరువు, తల్లిదండ్రులకు ధనభారం మోయలేనంతగా పెరిగిపోతున్నాయి. విద్యాశాఖ అసమర్థతకు నిదర్శనంగా విద్యావ్యాపారం తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ఆ మాటకొస్తేదేశవ్యాప్తంగా కూడా మూడుపువ్వులు, ఆరు కాయలుగా వర్ధిల్లుతున్నది. లాభసాటిగా ఉన్న ఈ వ్యాపారంలో గతంలో ఇతర వ్యాపారాలు చేసినవారు, కాంట్రాక్టర్లు, మరికొందరు రాజకీయ నాయకులు నేరుగా పాలుపంచుకుంటున్నారు. విద్యాశాఖలో పటిష్టమైన చట్టాలు ఉన్న చట్టాలను అమలు చేయగలిగిన సామర్థ్యం కలిగిన అధికార యంత్రాంగం లేకపోవడంతో పరిస్థితి రానురాను అగమ్యగోచరంగా మారుతున్నది. వాస్తవంగా చూస్తే ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలే తప్ప ప్రైవేట్ బడులులేవు. ఎక్కడో పట్టణాల్లో, నగరాల్లో అక్కడక్కడ ప్రైవేట్‌బడులు నడిచేవి. వాటిలో కూడా వ్యాపారధోరణులు కన్పించేవికావు. లాభనష్టాలతో సంబంధం లేకుండా కేవలం సేవాదృక్పథంతో ఆ విద్యాసంస్థలు సేవలందించేవి. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి బడులు నడిపేవారు. అందువల్ల ఆనాడు ప్రైవేట్ పాఠశాలలను అరికట్టవలసిన అవసరం లేకుండాపోయింది. అందుకే చట్టాల అవసరం తలెత్తలేదు. ప్రభుత్వ విద్య కూడా అంతోఇంతో పటిష్టంగానే నడిచింది. కానీ పరిస్థితులు మారిపోయాయి. పాలకుల అశ్రద్ధ, అరకొర నిధులు, అవినీతి, వీటన్నింటిని మించినేతలు ఎన్నినీతులు వల్లిస్తున్నా, ఎన్ని మాటలు చెప్తున్నా రాజకీయ జోక్యంతో ప్రభుత్వ విద్య నానాటికీ దిగజారిపోతున్నది. రాబోయే రోజుల్లో పరిస్థితి ఎలాఉంటుందోననే ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్నాయి. బీదాబిక్కి జనం కూడా ప్రైవేట్ విద్యకోసం ఆరాటపడుతున్నారు. ఏమాత్రం ఆర్థికవసతి లేక మరో దారిలేనివారే విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల బాటపడుతున్నారు. గ్రామాలకు ఈ ప్రైవేట్ వ్యాపారం రెండు దశాబ్దాలక్రితం వరకు అంతగా సోకక పోవడంతో పట్టణాలకు పంపించి చదివించే ఆర్థికస్తోమత లేని మధ్య తరగతి సైతం తప్పనిపరిస్థితుల్లో ప్రభుత్వవిద్యపై ఆధారపడ్డారు. ఇప్పుడు మండల కేంద్రాలు చివరకు మారుమూల గ్రామాలకు సైతం ఈవిద్యావ్యాపారం విస్తరించిపోతున్నది. ఇక రానురాను ప్రభుత్వ పాఠశాలల భవిష్యత్ ఏమిటనేది ప్రశ్నార్థకంగా కన్పిస్తున్నది. ఎందుకీ పరిస్థితి దాపురిస్తున్నది. కారకులెవరు? కారణాలు ఏమిటి? అనేది అటు అధికార వర్గాలకు కానీ, ఇటు పాలకులకు కానీ తెలియని విషయం కాదు. అయినా ఈ దుర్మార్గపు వ్యాపారానికి అడ్డుకట్టవేయలేకపోతున్నారు. అయితే ప్రభుత్వాలు ఏమీచేయడం లేదనిచెప్పడంలేదు. ప్రభుత్వ పథకాలు, ఆశయాలు, కాగితాలవరకు బాగానే ఉంటాయి. కానీ ఆచరణ విషయంలోకి వచ్చేసరికి అసలు సమస్యలు ప్రారంభమవుతున్నాయి. తెలుగురాష్ట్రాల వరకు పరిశీలించినా యేటా వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు. తెలుగురాష్ట్రాల్లో అన్నిపాఠశాలలకు కలిపి ఒకటో తరగతిలో దాదాపునలభైలక్షల మందికిపైగా చేరుతున్నారు. వీరిలో యాభైశాతం కూడా ఉన్నత విద్యదశకు చేరుకోవడం లేదు. రకరకాల కారణాలతో ప్రాథమికవిద్య దశలోనే చదువుకు స్వస్తిచెప్తున్న లక్షలాదిమంది బాలబాలికలున్నారు. ప్రభుత్వాలు బడిబాట అంటూ మళ్లీ పాఠశాలల్లో చేర్పించే ప్రయత్నాలుచేస్తున్నా అవి ఆశించినమేరకు ఫలితాలుఇవ్వడంలేదు. అన్నింటికంటే ముఖ్యంగా పాఠశాలల్లో కనీస వసతుల కొరత తీవ్రంగా కన్పిస్తున్నది. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే విద్యాశాఖ అంచనాల ప్రకారం పదమూడు వేలకుపైగా ఉపాధ్యాయపోస్టులు ఖాళీగాఉన్నట్లుఅంచనా. ఈ ఖాళీలను దృష్టిలో ఉంచుకొని గతంలో ప్రభుత్వం పన్నెండువేల మంది విద్యావలంటీర్లను నియమించారు. కరోనాసమయంలో వారిని తొలగించడంతో సమస్య మరింత తీవ్రత పెరిగింది. అనేక ప్రభుత్వ పాఠశాలల్లో మంచినీరు, మరుగుదొడ్లు వంటి కనీస వసతులు లేకపోవడంతో ముఖ్యంగా బాలికలుపడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీకావు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలుదాటినా అందరికి విద్యను అందించాలన్న లక్ష్యం కనుచూపుమేరలో కన్పించడంలేదు. ఆనాటి నుంచి కోట్లాదిరూపాయలు వెచ్చించినా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. దేశాభివృద్ధికేకాదు మానవజాతి అభ్యున్నతికి విద్యపునాది అనేది నిర్వివాదాంశం. ఆరేళ్ల నుంచి పద్నాలుగేళ్లవరకు బాలబాలికలందరికీ ఉచిత విద్య అందించాలని ఈ కార్య క్రమం పదేళ్లలో పూర్తి చేయాలని స్వాతంత్ర్యంరాగానే పెద్దలు నిర్ణయించారు. ఆ సంకల్పం కాగితాల్లోనే కన్నుమూసింది. ఇక డిపెప్, ఎపెప్, సర్వశిక్షణ అభియాన్‌వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టిదేశవ్యాప్తంగా లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్నారు. కానీ లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. బాలబాలికలనుభావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యావ్యవస్థను ఇంతటిదారుణ పరిస్థితుల్లోకి నెట్టడం దురదృష్టకరం. మారిన పరిస్థితుల కనుగుణంగా చట్టాలు రూపొందించాలి. ఫీజుల విషయంలో ప్రభుత్వం ఒక నిర్దిష్టవిధానాన్ని నిబంధనలను రూపొందించాలి. చట్టాలను తయారు చేయడమేకాదు వాటిని అమలు చేసేదుకు త్రికరణశుద్ధితో కృషిజరపాలి. ఇప్పటికైనా విద్యావ్యాపారాన్ని ఆపకపోతే భవిష్యత్‌లో ఎలాంటి విపరీత పరిణామాలు చోటుచేసు కుంటాయో ఊహిస్తేనే భయాందోళనలు కలుగుతాయి. విద్యను వ్యాపారంగా మార్చే వారిపై ఉక్కుపాదం మోపాలి.

# ప్రేమికులలో నేరప్రవృత్తిని మార్చేదెలా?

ఈ రాక్షస ప్రవృత్తి సోషల్ మీడియా ద్వారా వైరలై అందరి మనస్సుల్లోకి ఈ విషాన్ని శరవేగంతో చేరవేస్తోంది. అందుకే ఇంటర్‌నెట్ అనుసంధానంతో నడుస్తున్న నెటవర్క్‌లన్నీ స్వీయనియంత్రణను పాటించడం ద్వారా సమాజానికి హానికలిగించే కంటెంట్‌తో కార్యక్రమాలను రూపొందించకుండా ఉండాలి. ఇది సాధ్యంకాన ప్పుడు ప్రభుత్వమే వాటిని సెన్సార్ ద్వారా తొలగించాలి. అంతేకాకుండా సదరు అమానవీయ ఘటనలను జరగకుండా నిరోధించడానికి కఠినమైనచట్టాలను రూపొందించడమే కాకుండా త్రికరణశుద్ధిగా వాటిని అమలుపరచాలి. ఫాస్ట్‌ట్రాక్ కోర్టులద్వారా నేరస్తులను విచారించి కఠిన శిక్షలనువిధించాలి. పత్రికలూ, ప్రసార సాధానాలు సైతం తమవంతు సామాజిక బాధ్యతగా మనుషుల్లో ఇలాంటి హేయమైన హింసా ప్రవృత్తిని అరికట్టడానికి అవసరమైన అవగాహనను కలిగించాలి.



డాక్టర్ నీలం సంపత్

నిజమైన ప్రేమ నిష్కల్మషమైనది. నిస్వార్థమైనది. శాశ్వతమైనది కూడా. అది ఎప్పుడూ త్యాగాన్నే కోరుకుంటుందనే మాటని నేటివరకు చరిత్ర చెబుతూ వస్తోంది. కానీ ఆధునిక సమాజంలో ప్రేమ పేరుతో జరుగుతున్న అనేక అమానవీయ ఘటనలను పరిశీలిస్తున్నప్పుడు దాని స్వభావం మారుతుందేమోనన్న భయం పెరుగుతోంది. గత రెండేళ్లుగా మన దేశంలో ప్రేమ పేరుతో సహజీవనం చేస్తున్న ప్రేమికుల చేతుల్లో ముక్కలు, ముక్కలుగా నరకబడుతున్న ప్రియురాళ్ల శరీరభాగాల సాక్షిగా తమ ప్రియురాళ్ల ప్రేమ తమకు దక్కనప్పుడు త్యాగాన్ని కాదు ద్వేషపు విషాన్నే విరజిమ్ముతోన్న వైనం ఆందోళన కలిగిస్తోంది. గతేడాది నవంబరులో ఢిల్లీ మహానగరంలో ఓ ఇరువురి వ్యక్తుల మధ్య మొదలైన ప్రేమ వారి తల్లిదండ్రుల అంగీకారం లభ్యం కాక పెళ్లికి దారితీయలేదు. సదరు సంఘటనలో శ్రద్ధావాకర్ తన తల్లిదండ్రులను కాదనుకొని తన ప్రియుడైన ఆఫ్తాబ్‌నే జీవిత సర్వస్వంగా భావించి నాలుగేళ్ల పాటు అతనితో సహజీవనం చేసింది. సహజీవన కాలంలో తనని పెళ్లిచేసుకోమని అడిగినందుకే ఆ నరరూప రాక్షసుని చేతిలో అత్యంత కిరాతకంగా హత్య చేయబడిన 35 ముక్కలుగా నరకబడిన వైనంతో ప్రేమ అనే పదమే యువతుల్లో, వారి తల్లిదండ్రుల్లో భయాన్ని రేకెత్తిస్తోంది. దీనికి కొనసాగింపుగా పంజాబ్‌లో, యూపీలో, బీహార్‌లో ఇలాంటి హేయమైన సంఘటనలతోపాటు నిన్నగాక మొన్న ఢిల్లీ మహానగరంలో మరో పదహారేళ్ల బాలికను తన ప్రియుడే 34 కత్తిపోట్లతో అత్యంత కిరాతకంగా హత్య చేసిన వైనం ఆందోళన కలిగిస్తోంది. ఇక నిన్నటికి నిన్న ముంబై మహానగరంలో తనతో సహజీవనం చేస్తున్న మహిళను 20ముక్కలుగా తెగనరికి కుక్కర్‌లో ఉడికించి వివిధ ప్రాంతాలలో పారవేసిన సంఘటనతో నాగరిక సమాజం సిగ్గుతో తలవంచుకోవాల్సి వచ్చింది. ఇది జరిగిన మరునాడే హైదరాబాద్ మహానగరంలో ఓ అవివాహిత యువతితో అక్రమ సంబంధాన్ని కొనసాగిస్తున్న వివాహితుడైన పూజారి తనను పెళ్లి చేసుకోమని బలవంతం చేసిందని ఆమెను అత్యంత క్రూరంగా హత్యచేసి గూగుల్ సమాచారం తోడ్పాటుతో దుర్వాసన రాకుండా మ్యాన్‌హోల్‌లో వేసి పూడ్చివేసిన వైనం మానవాళిని నిర్ఘాంతపరిచేదే. ఇన్ని ఘోరాలు జరుగుతుంటే వాటిని నివారించాల్సిన ప్రభుత్వ యంత్రాంగం కానీ, పౌర సమాజం కానీ తూతూ మంత్రంగా స్పందిస్తున్నాయే తప్ప చిత్తశుద్ధితో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రయత్నాలు చేయడం లేదనే భావన సర్వత్ర వెల్లువెత్తుతోంది. ఈ నేపథ్యంలో స్త్రీలను దేవతలుగా పూజిస్తామని గొప్పలు చెప్పుకుంటున్న ఈ దేశంలో మహిళలపై పెచ్చుమీరుతున్న అమానవీయ లైంగిక దాడులను, హింసను అరికట్టాల్సిన మహిళా కమిషన్లతోపాటు ఇతర స్వతంత్ర ప్రతిపత్తిగలిగిన రాజ్యాంగ సంస్థలు, ఈ దేశ న్యాయవ్యవస్థలు సైతం సుమోటోగా ప్రభుత్వాలను నియంత్రించాల్సిన బాధ్యతను నిర్వర్తించడం లేదేమోననే భావనను వ్యక్తీకరిస్తున్న బుద్ధిజీవుల అభిప్రాయంతో ఏకీభవించక తప్పదు. దేవదాసు పార్వతి, హీర్ రాంజా, సలీం అనార్కలి, రోమియో జూలియట్‌ల ప్రేమకథల్లో ప్రేమను త్యాగం చేసి ప్రేమకు ప్రాణం పోసిన ఉదంతాలున్నాయి. ప్రేమ కోసం ఇద్దరూ ప్రాణాలను త్యాగం చేసిన ఉదంతాలూ ఉన్నాయి. అదే విధంగా ప్రేమలో మోసపోయి తమ ప్రియుడి ఎడబాటుని తట్టుకోలేక ఆడపిల్లలు బలవంతపు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలూ ఉన్నాయి. తక్కువ కాలంలో వారితో ప్రేమలోపడిన వైనంపై కసితో పరువుపోతుందనే నెపంతో తమ కూతుళ్లనే కాదు, వారు ప్రేమించిన యువకులనూ నిర్దాక్షిణ్యంగా తల్లిదండ్రులే హత్యచేసిన సంఘటనలూ ఉన్నాయి. వాటన్నింటికి భిన్నంగా ఈతరం ప్రేమికులు తమ ప్రేమ విఫలమైనప్పుడు కసాయి వాళ్లుగా మారి తమ ప్రియురాళ్లను కత్తికో కండగా నరికి చెట్టుకో ముక్క, పుట్టకో ముక్క పడేస్తున్న ఘోరమైన సంఘటనలను చూస్తుంటే వారి మానసిక స్థితిని అంచనా వేసేక్రమంలో తలపండిన సైకాలజిస్టులకే వెన్నులో చలిపుట్టుకొస్తుందని చెప్పక తప్పదు. నాలుగేళ్ల సహజీవనం తర్వాత ఓ మనిషి తన జీవన సహచరిని కుట్ర పూరితంగా ఆత్మహత్యకు ప్రేరేపించడం కాదు, క్షణికావేశంలో హత్య చేయడమే కాకుండా ఒక జంతువును నరికినట్లు ఇంత పాశవికంగా ముక్కలు ముక్కలుగా నరికిచంపడం సదరు శరీర భాగాల్లో కొన్ని ఇంకా ఫ్రిజ్‌లో ఉన్నప్పటికీ మరో యువతితో ఆ ఇంట్లోనే ఆనందంగా గడపడం రాక్షసులను సైతం మరిపించేదేననిచెప్పక తప్పదు. ఈ మధ్యకాలంలో ఈ అత్యంత కిరాతక ప్రవృత్తి ప్రేమికుల నుండి వివాహేతర సంబంధాల వలలో చిక్కుకున్న వారికి వ్యాపిస్తున్న నేపథ్యంలో తమ అక్రమ లైంగిక సంబంధాలను కప్పిపుచ్చుకోవడానికి తమ జీవిత భాగస్వాములను సైతం ఆనవాళ్లు లభ్యం కాకుండా చేయడం కోసం ఇలాంటి ఘాతుకాలకు పాల్పడుతున్న వైనం గుండెలను పిండేస్తోంది. ఈ నేపథ్యంలో వారిలో ఈ అమానవీయ రాక్షస ప్రవృత్తిని కలిగిస్తున్నదెవరో తెలుసుకోలేకపోతే పరిస్థితులు మరింత విషమించి మహిళల జీవనం మానవమృగాల మధ్య దినదిన గండంగా మారే ప్రమాదం లేకపోలేదు. ఇలాంటి హేయమైన నేరాలు జరిగినప్పుడు నేర పరిశోధనలో భాగంగా సంబంధిత అధికారులు నేరస్తులను ఇంటరాగేట్ చేస్తున్నప్పుడు వెబ్ సిరీస్, నెట్‌ఫ్లిక్స్, ఓ.టి.టిల్లో క్రైమ్ సీరియల్స్ తమకు ప్రేరణ అని, ఇంటర్నెట్ ద్వారా ఎలా హత్య చేయవచ్చు? మృత దేహాన్ని ముక్కలుగా ఎలా నరకవచ్చో అనేక సార్లు చూడడం ద్వారానే చేయగలిగామని చెప్పడం గమనార్హం. అలా చేయడానికి అవసరమైన ధైర్యాన్ని కూడగట్టుకోవడానికి వారికున్న మద్యం, మత్తుపదార్థాల అలవాటు వెన్నుదన్నుగా నిలుస్తోందని నేరస్తుల నేర చరిత్ర రుజువు చేస్తోంది. మరోవైపు క్షుద్రశక్తులను ఆవాహన చేసుకోవడం ద్వారా మానవాతీత శక్తులను వశం చేసుకోవడానికి నరబలే మార్గమని నమ్మిన మూర్ఖులు ఒకరిద్దరు తోటి మనుషులను మాయచేసి మభ్యపెట్టి అత్యంత కిరాతకంగా ముక్కలు ముక్కలుగా నరికి నరమాంస భక్షణకు పూనుకున్న ఉదంతం మనిషి రాక్షసుడిగా రూపాంతరం చెందుతున్న వైనాన్ని తేటతెల్లం చేస్తోందని చెప్పక తప్పదు. మెజారిటీ సందర్భాల్లో ఈ అత్యంత హేయమైన హత్యలకు అక్రమ వివాహేతర లైంగికసంబంధాలే కారణాలుగా మారుతున్న క్రమంలో సామాజికవేత్తల తోడ్పాటుతో వాటి మూలాల్లోకి వెళ్లి సదరు అమానవీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. మరోవైపు సమాజ నిర్మాణానికి మూలమైన కుటుంబంలో ప్రతి తల్లిదండ్రీ ఉగ్గుపాలతోనే తమపిల్లలకు తోటి మనుషులనుప్రేమించే తత్వాన్ని, నైతిక విలువలతో జతచేసి అందించాలి. అడాలసెంట్ ఏజ్‌లో తమ పిల్లల శారీరక, మానసిక స్థితిలో వచ్చే మార్పుల ఫలితంగా వారి లైంగిక ప్రవర్తనను అత్యంత జాగ్రత్తగా పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు వారిని మంచి మార్గంలో నడిపించడానికి అవసరమైన స్ఫూర్తినీ, మార్గదర్శకత్వాన్ని, తల్లిదండ్రులుగా వారికి అందించాలి. ముఖ్యంగా పిల్లలు ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్‌లను ఎలా ఉపయోగిస్తున్నారో నిరంతర నిఘాతో తెలుసుకునే ప్రయత్నం చేయాలి. మరోవైపు ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తితో పాఠశాల స్థాయి నుండే నైతిక విలువలతోపాటు శాస్త్రీయ విజ్ఞానాన్ని అందించే విద్యావిధానాన్ని రూపొందించాలి. తద్వారా పసితనం నుండే మూఢనమ్మకాల ఊబిలో చిక్కకుండా యువతను కాపాడాలి. దేశంలోని జాతీయస్థాయి విశ్వవిద్యాలయాల్లో బాబాలు, అఘోరాలు, క్షుద్రశక్తుల మనుగడకు ఊతమిచ్చే భూతవైద్యం లాంటి కోర్సులను విద్యాప్రణాళిక నుండి తొలగించాలి. కృత్రిమ మేధస్సుతో విజ్ఞానపు కిటికీ ద్వారా ఈ సమాజంలోకి వెల్లువలా ప్రవేశిస్తున్న వెబ్‌సిరీస్, నెట్‌ఫ్లిక్స్, ఓ.టి.టి అమెజాన్ లాంటి ఫ్లాట్‌ఫాంలు అశ్లీలాన్ని భయంకరమైన నేరప్రవృత్తినీ, ఉన్మాదంతో కూడిన వారి హేయమైన లైంగిక వాంఛలను తీర్చుకోవడానికి ఉపయోగపడే మార్గాలను ఈ దేశ యువత మనస్సుల్లోకి చొప్పిస్తున్నాయనేది నిర్వివాదాంశమే. దీనికి కొనసాగింపుగా అవధుల్లేని ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్‌ల అందుబాటు ఫలితంగా ఈ రాక్షస ప్రవృత్తి సోషల్ మీడియా ద్వారా వైరలై అందరి మనస్సుల్లోకి ఈ విషాన్ని శరవేగంతో చేరవేస్తోంది. అందుకే ఇంటర్ నెట్ అనుసంధానంతో నడుస్తున్న నెటవర్క్‌లన్నీ స్వీయనియంత్రణను పాటించడం ద్వారా సమాజానికి హాని కలిగించే కంటెంట్‌తో కార్యక్రమాలను రూపొందించకుండా ఉండాలి. ఇది సాధ్యంకానప్పుడు ప్రభుత్వమే వాటిని సెన్సార్ ద్వారా తొలగించాలి. అంతేకాకుండా సదరు అమానవీయ ఘటనలను జరగకుండా నిరోధించడానికి కఠినమైన చట్టాలను రూపొందించడమే కాకుండా త్రికరణశుద్ధిగా వాటిని అమలుపరచాలి. ఫాస్ట్‌ట్రాక్ కోర్టులద్వారా నేరస్తులను విచారించి కఠిన శిక్షలను విధించాలి. పత్రికలూ, ప్రసార సాధానాలు సైతం తమవంతు సామాజిక బాధ్యతగా మనుషుల్లో ఇలాంటి హేయమైన హింసా ప్రవృత్తిని అరికట్టడానికి అవసరమైన అవగాహనను కలిగించాలి. ●





మనిషి మృగంలా ప్రవర్తిస్తే మృగం కంటే హీనుడౌతాడు.

రవీంద్రనాథ్ ఠాగూర్



ఎలా పొందాలో తెలుసుకుంటే అనంతమైన శక్తి మనిషికి అందుబాటులో ఉంది.

ఆడమ్స్ బెక్

# పశ్చిమ దేశాలకు ఇరాన్ హెచ్చరిక

కనుమ ఎల్లారెడ్డి

నేడు ప్రపంచమంతా అణు ఆయుధాలు నిషేధం కొనసాగుతున్నాయి. అయితే ఇది పేరుకే ఉంది. రష్యా, ఉక్రెయిన్ మధ్య హోరాహోరీగా సాగుతోన్న యుద్ధంలో అణు ఆయుధాలు భారీగా రెండు దేశాలు ఉపయోగించాయి. గత సంవత్సరం ప్రారంభమైన యుద్ధం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. అణు ఆయుధాల వినియోగం వలన కావలసినంత నష్టం కూడా రెండు దేశాలు మూటగట్టుకున్నాయి. మరి అలాంటప్పుడు అణు నిషేధం ఎక్కడ? రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ప్రపంచాన్ని వణికిస్తోంది. ఇప్పుడు విశ్వమంతా భయం, భయంతోనే ఉంది. ఏ దేశం ఎప్పుడు అణుదాడి చేస్తుందో అని వణికిపోతున్నాయి. ఏ దేశం అణు ఆయుధాలు చేయకూడదని ఒక ఒప్పందం ఉంది. అణు ఆయుధాలు చాలా వరకు ప్రతి దేశంలోనూ ఉన్నాయంటే అవి వాటి రక్షణ కోసమేనని తెలుస్తోంది. ఇటీవలే ఇరాన్ తాజాగా ఓ ప్రకటన వెలువరించింది. దాని ఉద్దేశం ఏమనగా ఇరాన్ అణు ఆయుధాలు తయారు చేస్తే పశ్చిమ దేశాలు దానిని అడ్డుకోలేవని, మేము అణు ఆయుధాలు తయారీకి ఉపక్రమిస్తే పశ్చిమ దేశాలు అడ్డుకోలేవని, మేము తయారు చేసి తీరుతాం, మా భద్రతకు అణు ఆయుధాలు ఎంతో అవసరమని ఇరాన్ నేత ఖోమెని వక్కాణించారు. పశ్చిమ దేశాలయిన బ్రిటన్, నార్వే, ఐస్‌లాండ్, స్విజర్లాండ్, కెనడా మొదలగు దేశాలు అడ్డుకోజాలవని చెప్పారు. అంటే ఇరాన్‌లో అణు ఆయుధాలు ఉన్నాయని, ఆ దేశాలు అనుమానిస్తున్నాయి. ఈ దిశలో ఖోమెని అణు కార్యక్రమాలపై తీవ్ర ఒత్తిడి పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఖోమెని స్పందిస్తూ టెహరాన్ అణు ఆయుధాలపై ఊహాగానాలు ఉన్నాయి. అయితే మా దేశంలో పశ్చిమ దేశాలు అనుకున్నంత అణు ఆయుధాలు ఏమీ లేవు. వాటిలో అసలు నిజం లేదు. మా దేశ భద్రతకు పౌరుల సంక్షేమానికి మేము ఎవరికీ వెరవం. అణు ఆయుధాలు అవసరం అని మా దేశానికి అత్యంత ప్రయోజనకరమని తెలిసే వాటి తయారీకి మేము ఎప్పుడూ సిద్ధమే. అప్పుడు ఎవరూ మమ్ములను అడ్డుకోలేరు. అందుకు సంబంధించిన మౌలిక వసతులపై దాడి చేస్తే మాత్రం సహించం. ఇది పశ్చిమ దేశాలు తెలుసుకుంటే మేలు అనిఖోమెని స్పష్టం చేశారు. 2015 నుంచి అణు ఒప్పందాన్ని పునరుద్ధరించేందుకు టెహరాన్, వాషింగ్టన్ మధ్య చర్చలు జరుగుతున్నాయని భోగట్ట. అదే జరిగితే అమెరికా సహాయాన్ని ఇరాన్ పొందినట్లే. ఎందుకంటే ఇరాన్, అమెరికాల మధ్య పెట్రోల్ ఒప్పందం ఉంది. పెట్రో ఆగిపోతే అమెరికా ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతుంది. అలాగే ఇరాన్‌కు అమెరికా సహాయం అవసరం. ఇరాన్ ఆర్థిక వ్యవస్థ పుంజుకోవాలంటే ఇరాన్, అమెరికాకు భారీగా పెట్రోల్ దిగుమతి చేసుకుంటోంది. ఇరాన్‌లో పెట్రోల్ ఉత్పత్తులు పెచ్చు. పెట్రోల్ ఆ దేశ జీవనాధారం. నేడు విశ్వంలో చాలా వరకు పెట్రోల్ ఇరాన్ నుంచే సరఫరా అవుతోంది. అందుకే ఇరాన్ మా దేశ భద్రతకు మేము ఆ సొంతం అణు ఆయుధాలు తయారు చేసుకుంటే తప్పు లేదు అని స్పష్టం చేసింది. పశ్చిమ దేశాలు అనుకున్నట్లుగా మా దగ్గర భయానక అణు ఆయుధాలు ఏమీ లేవు అని ఖోమెని స్పష్టం చేశారు. ●

# ప్రజావాక్కు



## పంట విరామం ఉత్తమం?

కేంద్రప్రభుత్వం తాజాగా ప్రకటించిన వ్యవసాయ పంటల కనీస మద్దతు ధరలు రైతులకు లాభదాయకం కాదు. రైతులకు నానాటికీ వ్యవసాయ, కుటుంబ ఖర్చు భారీగా పెరుగుతున్నాయి. ఉద్యోగులు, ఇతర రంగాల్లో జీవనం సాగిస్తున్న వారికి ఉన్న వెసులుబాటు రైతులకు లేదు. పంట చేతికి వచ్చే వరకు అనేక ప్రకృతివైపరీత్యాలు ఎదుర్కోవాల్సిన దుస్థితి నెలకొంది. పంటల బీమా, ఇతర రాయితీలు అంతా పాలకుల బూటకం తప్పితే రైతులను ఆదుకున్న దాఖలాలు మృగ్యం. అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులను పరామర్శించడానికి కూడా పాలకులు తీరిక లేకుండా ఉన్నారు. రైతులను మభ్యపెట్టడానికి పత్రికల్లో భారీ ప్రకటనల వెనుక కూడా దోపిడీయే పరమావధి. ఈ దుర్భర పరిస్థితుల్లో వ్యవసాయం చేయడం మరిన్ని కష్టాలు కోరి తెచ్చుకోవడమే. ఈ ఖరీఫ్‌లో రైతులంతా పంట విరామం ప్రకటించి మరో ఉపాధి మార్గం చూసుకోవడం తప్పితే గత్యంతరం లేదు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## ఎనర్జీ డ్రింక్‌లో ఎనర్జీ ఎంత?

నేడు ఏసూపర్ మార్కెట్, మాల్స్, చిల్లర కొట్టులో కూల్‌డ్రింక్స్, ఎనర్జీ డ్రింక్స్ పేరుతో రంగు సీసాల్లో అమ్ముతున్నారు. వీటి అమ్మకాలు పెంచుకోవడానికి సినీ హీరోలతో ప్రకటనలను టీవీలలో, సినిమాహాళ్లలో, పెద్దహోర్డింగ్‌లతో ప్రచారం చేస్తున్నారు. వీటికి పిల్లలు, స్త్రీలు, యువకులు త్వరగా ఆకర్షితులై ఎనర్జీడ్రింక్ తాగడం వలన ఎనర్జీ వస్తుందని భ్రమలో పడుతున్నారు. ఈ ఎనర్జీ డ్రింక్స్‌లోకెఫిన్ అనే మత్తు పదార్థం కలుపుతున్నారు. కెఫిన్ మత్తుకు బానిసలుగా ప్రజలు మారుతున్నారు. కెఫిన్ పదార్థం ఉన్న డ్రింక్స్ సేవిస్తే ఎనర్జీ రాదు కదా ఉన్న ఆరోగ్యం చెడిపోతుంది. కెఫిన్ అధిక మోతాదులో సేవిస్తే పిల్లల్లో నేర ప్రవృత్తి పెరిగే ప్రమాదముంది.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

## విద్యార్థుల బస్సులు భద్రమేనా?

పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యక్ష తరగతులు ప్రారంభమవుతున్నాయి. సుదూర ప్రాంతాల నుండి పట్టణాలకు, నగరాలకు, విద్యార్థులు, బస్సులు, ఇతర వాహనాల ద్వారా హాజరవుతారు. పూర్తిస్థాయి సామర్థ్య పరీక్షలు నిర్వహించకుండానే అధికశాతం బస్సులు రోడ్ ఎక్కడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళనలో ఉన్నారు. రవాణాశాఖ అధికారులు దృష్టిసారించి వాహనాల సామర్థ్యాన్ని పరీక్షించాలి.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

## కాలదోషం పట్టిన దిశ చట్టం?

రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలు సమర్థవంతంగా అరికట్టడానికి 2019లో దిశ చట్టాన్ని రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపించారు. ఆ చట్టంలో అనేక లోపాలు కేంద్ర న్యాయశాఖ గుర్తించి లోపాలు సరిచేసి బిల్లును మరోసారి పంపించామన్నారు. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం మూడు సంవత్సరాలు గడిచినా ఆ బిల్లు చట్టంగా తీసుకురావడానికి ఎటువంటి ప్రయత్నం చేయనట్లు అవగతంఅవుతుంది. మహిళలపై అత్యాచారాలు తగ్గకపోగా రోజురోజుకు పెరుగుతున్నాయి. పరిస్థితి ఎక్కడ వరకు వచ్చిందంటే మహిళలపై అఘాయిత్యాలకు, వేధింపులకు పోలీసుల పైనే కేసులు నమోదవుతున్నాయి. పాలకుల మాటలు, ప్రగల్భాలు తప్పితే ఆచరణలో, మహిళలకు రక్షణ కల్పించడంలో వైఫల్యం చెందారని చెప్పడానికి దిశచట్టం ఓ ఉదాహరణ.

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

## మీ నిర్వాకం మాటేమిటి?

వైకాపా పాలన అవినీతిమయం అంటూ బిజెపి జాతీయ అధ్యక్షుడు జె.పినడ్డా విమర్శలుగుప్పించారు. కేంద్రంలో అధికారంలో ఉన్నది బిజెపి పార్టీనే కదా. అంతా అవినీతిమయమైతే కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు చేష్టలుడిగి చోద్యం చూస్తున్నాయి. ఢిల్లీలోజరిగిన మద్యం కుంభకోణం కంటే రాష్ట్రంలో నడ్డా చెప్పినట్లు మద్యం అమ్మకాల్లో పూర్తి దోపిడీ చేసుకుంటున్న వైనం బిజెపి రాష్ట్ర నేతలకు తెలియదా? కేంద్ర మంత్రులు ఇక్కడకు వచ్చి ముఖ్యమంత్రి, ప్రధాని దత్తపుత్రుడిగా చూసుకుంటున్నారని సన్నాయి నొక్కులునొక్కారు. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో స్వరం మార్చి పసలేని విమర్శలు చేస్తారు. రాష్ట్రం సర్వనాశనం కావడానికి మీ కుటిల రాజకీయమే! మీ ద్వంద్వ నీతి రాష్ట్ర ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. ఇక్కడ మీకు స్థానం లేదు. ఎన్నికల్లో ఎవరితో కలిసినా భంగపాటు తప్పదు.

-ఉప్పలపాటిరాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

## అందరికీ లోకువయ్యాం!

రాష్ట్ర దుస్థితిపై తెలంగాణ మంత్రులు నిత్యం వ్యంగ్య వ్యాఖ్యలు చేయడం చూస్తున్నాం. రాష్ట్రం అన్నిరంగాల్లో వెనుకబడిందనేదినిజం. అయితే ఈ దుస్థితికివారి సహకారం కూడా ప్రధాన కారణంగా చెప్పాలి. కొంతమంది కుహనా మేధావులు, కులగజ్జి వెధవలు కూడా రాష్ట్రాన్ని అధోగతిపాలు చేయడానికి దుష్టశక్తులతో చేతులు కలిపారు. ప్రజలు ఇప్పటికైనా వాస్తవం గ్రహించి రానున్న ఎన్నికల్లో అభివృద్ధి కాముకులకు అధికారం ఇవ్వాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

# ప్రమాదాలను నివారించడంలో రైల్వేశాఖ నిర్లక్ష్యం!

డాక్టర్ కోలాహలంరామ్

ఒడిశాలో జరిగిన రైలు ప్రమాద దుర్ఘటనలో 260 మందికి పైగా ప్రయాణికులు తమ విలువైన ప్రాణాలను కోల్పోయారు. వందలాది మంది తీవ్రంగా గాయపడ్డారు. ఇది అత్యంత దురదృష్టకరం. జాతీయ విపత్తు నివారణ దళం (ఎన్డీఆర్ఎఫ్) ఇతర స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు, పరిసర ప్రాంత యువకులు సకాలంలో స్పందించిన తీరు అద్వితీయం. ఈ దుర్ఘటన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం, రైల్వే మంత్రిత్వశాఖ, సమీక్ష శాస్త్రీయ పంథాలో జరగలేదు. రైల్వే భద్రత, సామర్థ్యం పెంచే మౌలిక వసతుల కల్పనపై విధాన నిర్ణేతలు ప్రత్యేక దృష్టి పెట్టకపోవడం దురదృష్టకరం. మౌలిక, సాంకేతిక యంత్రాంగాన్ని మెరుగుపరచడం, వ్యవస్థీకృత అంచనా చేపట్టడం ద్వారా రైల్వే భద్రతకు రైల్వేశాఖ భరోసా కల్పించాలి. కానీ అలా జరగలేదు. భద్రతా వ్యవస్థలో లోపాలు అనేకం క్రమంగా వెలుగులోకి వస్తున్నాయి. వాటిని భవిష్యత్తులో గుణపాఠంగా స్వీకరించి, పనితీరును మెరుగుపరిచేందుకు కృషి జరగాల్సి ఉంది. ప్రమాదాల కారణాలపై పూర్తిగా సాంకేతిక, వృత్తినిపుణుల ద్వారా మాత్రమే అంచనా వేయించడానికి బదులుగా, రాజకీయ నాయకులు తమతమసొంత అభిప్రాయాలు చెబుతున్నారు. ఈ సంఘటనలపై ఉగ్రవాదుల కుట్ర ఉందని కొందరూ, ఫలానా మతం వారే కారణమని మరి కొందరు ఎవరికి తోచినట్లు వారు బాధ్యతారహితంగా కామెంట్లు చేశారు. దీనితో కొన్ని అరాచక, మతోన్మాద, అసాంఘిక శక్తులు సోషల్ మీడియాలో రెచ్చిపోయాయి. అనేక అసత్యాలను, అభూత కల్పనలకు తెరతీశారు. ఈసంఘటనలో సాంకేతిక వ్యవస్థాపరమైన అంశాలను పట్టించుకోకుండా ప్రభుత్వం సీనియర్ నేతలు ఎక్స్‌గ్రేషియాలు ప్రకటించడంపైన సానుభూతి వచనాలపైనే దృష్టి పెడుతున్నారు. గతంలోరైల్వే భద్రతపై డాక్టర్ అనిల్ కాకోద్కర్ నేతృత్వంలో ఉన్నతస్థాయి భద్రతా సమీక్ష కమిటీ 2012లోనే పలు కీలకమైన సూచనలు చేసింది. వాటిలో ముఖ్యమైనవి రైల్వే భద్రతపై స్వతంత్ర సాధికార సంస్థ ఏర్పాటు చేయాలి. డిజైన్లు, ప్రమాణాలపై పరిశోధనలు బలోపేతం చేయడం అవసరమనీ పేర్కొంది. అలాగే యావత్తు ట్రంక్ రూట్లలో అధునాతన సిగ్నలింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టడం అందులో ముఖ్యమైన సూచన కూడా ఉంది. ఈ సిఫారసును అందిన దశాబ్దకాలం తర్వాత కూడా వాటిని రైల్వేశాఖ అమలు చేయలేకపోయింది. ఇది పూర్తిగా రైల్వేశాఖ వైఫల్యంగానే చెప్పుకోవాలి. ట్రంకు రూట్లలో పెరిగిన రైళ్లరద్దీ, జవాబుదారీతనం లేకపోవడం అనేవి భద్రతా విషయంలో ఆందోళన కలిగిస్తున్నాయి. బుల్లెట్ రైళ్లు, వందేభారత్‌లు ఎడాపెడా ప్రారంభించే ముందు భద్రత మీద దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. కానీ మన రైల్వేశాఖ బద్దకం, నిర్లక్ష్యవైఖరే ప్రధాన కారణం. ఈపాటికే రద్దీగా ఉన్న సెక్షన్లలో దూరప్రాంత రైళ్లవేగం పెంచడం వల్ల స్వల్ప, మధ్యస్థ దూరాలు ప్రయాణించే రైళ్లరాకపోకల వేగం తగ్గిపోతుంది. అల్పాదాయ వర్గాల ప్రయాణికుల సరుకు రవాణా



దెబ్బతింటాయి. తరచుగా, ఒకవైపు రైళ్లలో రద్దీ 125 నుంచి 150 శాతం అధికంగా ఉంటున్నది. దీనితో ప్రమాదాల్లో మృతుల సంఖ్య అధికంగా ఉంటుంది. ఇలాంటి దురదృష్టకర ఘోర ప్రమాదాలు జరిగినప్పుడు దీనికి రైల్వేశాఖ కుంటిసాకులు వెతకటం మాని, పూర్తి బాధ్యత వహించాలి. రైల్వేశాఖలో వివిధ సంస్థలు, వ్యవస్థలు, అధికారుల మధ్య సాంకేతిక సెక్షన్ల మధ్యసహకారం, సమన్వయం లోపించింది. ఈ విపత్కర పరిస్థితుల్లో కీలక విషయాలపై శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరాన్ని ఒడిశా ప్రమాదం మరోసారి నొక్కి చెప్తుంది. హడావుడిగా దర్యాప్తును సిబిఐకి బాధ్యత అప్పగించి చేతులు దులుపుకున్నారు. దానికన్నా సమస్యపై వ్యవస్థీకృత సాంకేతిక అంచనా వేయడం ముఖ్యం. సిగ్నలింగ్ వ్యవస్థ వైఫల్యంపై నైరుతి రైల్వే చీఫ్ ఆపరేషన్ మేనేజర్ ఫిబ్రవరి 9న ఇచ్చిన నివేదికను ఇక్కడ మరోసారి ప్రస్తావించాలి. మైసూర్ డివిజన్‌లోని బీరూర్ చిక్‌జజూర్ సెక్షన్‌లో హోసదుర్గ రోడ్‌స్టేషన్ వద్ద సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్, ఓ గూడ్స్‌రైలును ఢీకొనే ప్రమాదం కనురెప్పపాటులో తప్పింది. దాన్ని చూసైనా రైల్వేశాఖ సిగ్నలింగ్ వ్యవస్థపై సమగ్రమైన సమీక్ష జరిపించాల్సి ఉండే. కానీ జరిపించిందా? అన్నప్రశ్న ఇక్కడ ఎదురవుతుంది. ప్రమాదాలు పదే పదేజరగకుండా చూసేందుకు రైల్వేశాఖ తన విధానాలపై కార్యక్రమాలపై ఆత్మపరిశీలన జరుపుకోకుండా ప్రమాదాలకు మానవ తప్పిదాలు కారణమని చెప్పడానికి ఒక పబ్లిక్ రిలేషన్స్ శాఖను ఎంచుకుంది. మన కేంద్ర ప్రభుత్వం ఎంతసేపూ రైల్వే ఆస్తుల ప్రైవేటీకరణపై దృష్టి పెట్టింది. ప్రభుత్వం రైల్వే ఆస్తులు అమ్ముకుంటే వచ్చే లాభాలపై తన దృష్టిని కేంద్రీకరించింది. పైగా కిందిస్థాయి ఉద్యోగులను బాధ్యులుగా చేసి తన పబ్బం గడుపుకుంటుంది. రైల్వే మార్గాల నిర్వహణకు సంబంధించిన ఉద్యోగాల్లో ఇప్పటికి 60 శాతం ఖాళీలు ఉన్నట్లు రైల్వే భద్రతపై ఏర్పాటైన పార్లమెంటరీ కమిటీ లోపాన్ని ఎత్తిచూపింది. దీనివల్ల రైలు పట్టాల తనిఖీ, నిర్వహణపై చాలా ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. దాదాపు మూడు లక్షల దాకా ఉన్న ఇతర ఖాళీలను వెంటనే భర్తీ చేయకపోవడం మరో పెద్దలోపం. దీనితోపాటు రెగ్యులర్ కాకుండా కాంట్రాక్టు సిబ్బందితో పనులు జరిపించడం కూడా సరికాదని తేల్చిచెప్పింది. ఈ సందర్భంలో పీపుల్స్ కమిషన్ ఆన్ పబ్లిక్ సెక్టార్ అండ్ పబ్లిక్ సర్వీసెస్ కొన్ని ముఖ్యమైన ఈ సిఫారసులను చేసింది. వాటిని ఎందుకు అమలుపరచలేదో ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి ఉంది. అలాగే ఒడిశా ప్రమాదానికి కేంద్ర ప్రభుత్వం రైల్వే మంత్రిత్వశాఖ తప్పక బాధ్యతవహించాలి. ఇప్పటికైనా రైల్వే వ్యవస్థ దిద్దుబాటుకు చర్యలు చేపట్టాలి. లక్షల మంది ప్రయాణించే స్వల్పదూరాలకు వెళ్లే వేగంపై వందే భారత్ సూపర్ ఫాస్ట్ రైళ్ల ప్రతికూల ప్రభావాన్ని రైల్వేకోర్టు అంచనా వేయాలి. అలాంటి సూపర్ ఫాస్ట్‌రైళ్లను ప్రవేశపెట్టేముందుపట్టాలు, సిగ్నలింగ్ వ్యవస్థల పరిస్థితిని ముందుగా నిర్ధారించుకోవాలి. గత ఫిబ్రవరి 8న నైరుతి రైల్వేలో, మొన్న ఒడిశాలో జరిగిన ప్రమాదాల నేపథ్యంలో రైల్వేశాఖ వేగం కన్నా ప్రజల భద్రత మీదికి ఎక్కువ దృష్టి మళ్లించాల్సి ఉంటుంది. ఉద్యోగ ఖాళీలను తక్షణం భర్తీ చేయాలి. కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ ఉద్యోగులుగా మార్చి వారిలో జవాబుదారీతనం కల్పించాలి. రైల్వే బోర్డులను మంత్రుల నియంత్రణ నుంచి తప్పించి పూర్తి స్వయం ప్రతిపత్తి కల్పించాలి. రైల్వేబడ్జెట్‌ను, గతంలో అనుసరించినట్లుగా కేంద్ర బడ్జెట్ నుంచి విడదీయాలి. అప్పుడే కొంత వరకు రైల్వేశాఖ మెరుగైన సేవలను ప్రయాణికులకు అందించగలుగుతుంది. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

G20 भारत 2023 INDIA | भारत सरकार | आज़ादी का अमृत महोत्सव

# యువ సాధికారతకు లెక్కలేనన్ని అపరిమిత అవకాశాలు తలుపులు తెరిచి ఆహ్వానిస్తోంది



ఒక సంవత్సరంలో
**10 లక్షల** ప్రభుత్వ ఉద్యోగాలు సమకూర్చే
దృఢ సంకల్పం నెరవేర్చే దిశలో

## రోజ్‌గార్ మేళా

70 వేలకు పైగా కొత్త ఉద్యోగాలకు
నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం
**ప్రధాన మంత్రి నరేంద్రమోదీ గారిచే**

**13 జూన్ 2023 / ఉ॥ 10.30 గం॥**

- భారత ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ప్రతీ నెలా కొత్త ఉద్యోగాలను సృష్టిస్తోంది
- ప్రత్యేక ఆన్‌లైన్ విధానం ద్వారా భర్తీ చేయవలసిన ఖాళీలు మరియు నియామక ప్రక్రియ యొక్క పర్యవేక్షణ నిరవధికంగా కొనసాగింపు
- మహిళలు, దివ్యాంగజనులు మరియు ఉద్యోగాలు ఆశించే జిల్లాల నుండి అభ్యర్థులు ప్రత్యేకంగా ప్రయోజనాలు పొందగలుగుతారు
- వివిధ ప్రభుత్వ విభాగాలలో కొత్త ఉద్యోగ నియామకాలకు ఆన్‌లైన్ శిక్షణ కొరకు కర్మయోగి ప్రారంభ నమూనా
- అన్ని నియామకాలు UPSC, SSC రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డ్ IBPS వంటి ఏజెన్సీల ద్వారా నిర్వర్తించబడుతున్నాయి
- ఎంపిక ప్రక్రియ తేలిక, న్యాయస్వచ్ఛత మరియు పారదర్శకతతో

DD న్యూస్‌పై ఈ కార్యక్రమాన్ని లైవ్ సందర్శించండి

http://igotkarmayogi.gov.in/

cbc 15415/13/0001/2324

# సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్-2023 ఫలితాలు విడుదల

## 14,624 మంది మెయిన్స్‌కు అర్హత

## సెప్టెంబర్ 15 నుంచి మెయిన్స్ పరీక్షలు

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్‌సీ) నిర్వహించే సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్-2023 పరీక్ష ఫలితాలను యూపీఎస్‌సీ సోమవారం ప్రకటించింది. మెయిన్స్‌కు అర్హత సాధించిన వారి వివరాలను కమిషన్ తన అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపర్చింది. ప్రిలిమ్స్‌కు హాజరైన వారిలో 14,624 మంది అభ్యర్థులు మెయిన్స్‌కు అర్హత సాధించినట్టు ఫలితాల్లో వెల్లడయింది. మే 28న దేశ వ్యాప్తంగా సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్- 2023 పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. దేశ వ్యాప్తంగా పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. దేశ వ్యాప్తంగా నిర్వహించిన పరీక్షకు సుమారు 5 లక్షల మందికిపైగా అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఈ ఏడాది 1105 పోస్టులను సివిల్స్ ద్వారా భర్తీ చేయనున్నారు. మెయిన్స్‌కు అర్హత సాధించిన వారికి సెప్టెంబర్ 15 నుంచి మెయిన్స్ పరీక్షలను నిర్వహించనున్నారు. తెలంగాణ నుంచి 45,611 మంది దరఖాస్తు చేసుకున్నారు.

# నేడు ఇసెట్-2023 ఫలితాలు

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కోర్సుల్లో ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన ఇసెట్-2023 పరీక్ష ఫలితాలను నేడు విడుదల చేయనున్నారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో మధ్యాహ్నం 3.30 గంటలకు ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి ఫలితాలను విడుదల చేయనున్నట్టు ఇసెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇసెట్-2023కి 23,263 మంది దరఖాస్తు చేసుకున్నారు. పాలిటెక్నిక్‌లో ఇంజినీరింగ్ డిప్లొమాను పూర్తిచేసిన వారు.. నేరుగా ద్వితీయ సంవత్సరం ఇంజినీరింగ్ కోర్సులో చేరడం కోసం ఇసెట్ పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇసెట్-2023 పరీక్ష కోసం రెండు తెలుగు రాష్ట్రాల్లో 91 కేంద్రాలను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ రీజియన్‌లో 40, తెలంగాణ జిల్లాల్లో 44, ఆంధ్రప్రదేశ్‌లో 7 కేంద్రాలను ఏర్పాటు చేశారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

## రాష్ట్రవ్యాప్తంగా 933 కేంద్రాలు ఏర్పాటు

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు మొదటి సంవత్సరం విద్యార్థులకు సెకండ్ లాంగ్వేజ్ పరీక్ష జరిగింది. పరీక్షకు 91.22 శాతం మంది హాజరయ్యారు. 93,008 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 84,835 మంది(91.22శాతం) హాజరైనట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సెకండియర్ విద్యార్థులకు పరీక్షను నిర్వహించారు. పరీక్షకు 31,298 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 27,359 మంది(87.42 శాతం) హాజరయ్యారు. మొదటి సంవత్సరంలో పరీక్షల్లో మహబూబ్‌నగర్‌లో 3 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. నేడు(మంగళవారం) ఇంగ్లీష్ పేపర్-1 ఉదయం.. పేపర్-2 మధ్యాహ్నం జరగనుంది. ఈ నెల 22 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. ఈ నెల 18 లేదా 20 నుంచి జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభం కానుంది.

తెలంగాణ పోలీసులపై నమ్మకం లేనందున

# సిబిఐని ఆశ్రయించా

## అధికార బలంతో కేసును తప్పుతోవ పట్టిస్తున్నారు

## ఆరిజన్ డెయిరీ నిర్వాహకురాలు శేజల్

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** గత కొంతకాలంగా ఆరిజన్ డైరీ నిర్వహకురాలు శేజల్, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య మధ్య వివాదం కొనసాగుతుంది. ఎమ్మెల్యే మమ్మల్ని ఆర్థికంగా, శారీరకంగా వాడుకొని మోసం చేశాడంటూ ఢిల్లీలోని తెలంగాణ భవన్ ముందు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయం విధితమే, గతంలో ఇదే విషయంపై శేజల్ తన వద్ద ఉన్న





ఆధారాలతో జాతీయ మహిళా కమిషన్‌కి ఫిర్యాదు చేయడం జరిగింది. స్పందించిన మహిళా కమిషన్ ఎమ్మెల్యే పై కేసు నమోదు చేసి, 15 రోజుల్లో దర్యాప్తు చేసి నివేదిక అందించాలని ఆదేశించింది. ఇదిలా ఉండగా తెలంగాణ పోలీసులపై నమ్మకం లేదని ఎమ్మెల్యే తన అధికారంతో డబ్బుతో కేసును తప్పుతోవ పట్టిస్తున్నాడని, అందుకే న్యాయం కోసం నా వద్దనున్న ఆధారాలతో సిబిఐని ఆశ్రయించానని తెలిపింది. వారు సత్వరమే స్పందించి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారని, దుర్గం చిన్నయ్య పై కేసే నమోదై, అరెస్టు అయ్యేంతవరకు, నాకు న్యాయం జరిగే వరకు ఢిల్లీలోనే ఉండి పోరాటాన్ని కొనసాగిస్తానని శేజల్ మీడియాకు తెలిపాంది. బెల్లంపల్లి ఎమ్మెల్యే మోసం చేశాడంటూ ఆర్థికంగా మానసికంగా, శారీరకంగా అనేక ఇబ్బందులకు గురి చేశాడంటూ..ఆయన అనుచరులు ఇప్పటికి నన్ను వేధిస్తున్నారని ఒక ఆడ కూతురు ఆవేదనతో డిల్లీ నడిబోడ్డున ఒంటరిగా పోరాటం చేస్తుంటే తెలంగాణ ప్రభుత్వం దీనిపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిస్తుంది?

# జక్కుల సుచిత్ర గ్రూప్-1 ప్రిలిమ్స్ హాల్‌టికెట్ జారీ కాలేదు

## ప్రకటించిన టిఎస్‌పిఎస్‌సి స్పష్టీకరణ

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** జక్కుల సుచిత్ర అనే అభ్యర్థిని ఆదివారం నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు దరఖాస్తు చేసుకోనప్పటికీ.. తను హాల్ టికెట్ పొందినట్టు తప్పుడు వార్తలు ప్రచారం అవుతున్నాయని తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. జక్కుల సుచిత్ర తండ్రి జక్కుల శ్రీధర్ టీఎస్‌పీఎస్‌సీ ఐడీ నంబర్ టీఎస్1201206420తో గత ఏడాది ఏప్రిల్‌లో జారీ చేసిన గ్రూప్-1 సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ కోసం దరఖాస్తు చేసుకన్నారని కమిషన్ కార్యదర్శి తెలిపారు. అయితే గత ఏడాది అక్టోబర్ 16న నిర్వహించిన గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. నిజామాబాద్‌లోని ఏహెచ్‌ఎంవీ జూనియర్ కాలేజీలో(సెంటర్ కోడ్12014) ప్రిలిమ్‌స పరీక్షను రాశారని తెలిపారు. అయితే గత అక్టోబర్ 16న జరిగిన ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేసి తిరిగి జూన్ 11(ఆదివారం) నిర్వహించిన ప్రిలిమ్స్ పరీక్ష కోసం హాల్ టికెట్ కోసం సుచిత్ర దరఖాస్తు చేసుకోలేదని కమిషన్ స్పష్టం చేసింది. గతంలో ప్రిలిమ్స్ కోసం దరఖాస్తు చేసుకున్న వారందరినీ హాల్ టికెట్స్ కోసం తిరిగి దరఖాస్తు చేసుకోవాలని కమిషన్ కోరిందన్నారు. ప్రెస్ నోట్ ద్వారా మరియు వెబ్ నోట్ ద్వారా ముందుగానే హాల్‌టికెట్స్ డౌన్‌లోడ్ చేసుకోవాలని అభ్యర్థులందరికీ గుర్తు చేశామని.. ఎస్ఎంఎస్ కూడా పంపించినట్టు కమిషన్ అధికారులు స్పష్టం చేశారు. కానీ జక్కుల సుచిత్ర ఆదివారం జరిగిన ప్రిలిమ్స్ పరీక్ష కోసం దరఖాస్తు చేసుకోలేదని తను చూపుతున్న హాల్ టికెట్ తప్పని కమిషన్ తన ప్రకటనలో స్పష్టం చేసింది.

# బాల కార్మిక వ్యవస్థను రూపుమాపుదాం

## ఆరోగ్య జీవనానికి ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయాలి

## యోగ, ధ్యానం ద్వారా జ్ఞాపకశక్తి, మానసిక ప్రశాంతత

## తెలంగాణ రన్ కార్యక్రమంలో మంత్రి నిరంజన్‌రెడ్డి




జెండా ఊపి తెలంగాణ రన్‌ను ప్రారంభిస్తున్న వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి తదితరులు

**వనపర్తి ప్రతినిధి, జూన్ 12, ప్రభాతవార్త:** దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ శాఖ, జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమం వనపర్తి లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుండి ఏకోపార్కు వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు దినచర్యలో భాగంగా శారీరక వ్యాయామం చేయడం ద్వారా రుగ్మతలు తొలగిపోయి, ఆరోగ్యవంతమైన జీవితం సొంతమవుతుందన్నారు. యోగ, ధ్యానం ద్వారా మానసిక ప్రశాంతత కలుగు తుందని, మంచి జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. జిల్లాలో హరితహారం కార్యక్రమాన్ని చేపట్టి, పెద్దఎత్తున మొక్కలు నాటి, పర్యావరణాన్ని పరిరక్షించేదిశగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆహ్లాదకరమైన పార్కులను ఏర్పాటు చేయడం ద్వారా ఉదయం నడకకు వచ్చే వారికి ఉపయుక్తంగా ఉంటుందన్నారు.

ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సఖి సెంటర్ ఆధ్వర్యంలో ఏకో పార్కు వద్ద చిన్నారులతో మానవహారం ఏర్పాటుచేసి మంత్రి చేతుల మీదుగా పోస్టర్లను విడుదల చేసినట్లు తెలిపారు. ఈ రన్‌లో జిల్లా పరిషత్ చైర్మన్ లోక్ నాథ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, జిల్లా అదనపు ఎస్పీ షాకీర్ హుస్సేన్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సుధీర్‌రెడ్డి, సఖి నిర్వాహకురాలు చిన్నమ్మథామస్, చంద్రశేఖర్, క్రీడాకారులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వనపర్తి పట్టణం లోని హిందీ బిఎడ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జూనియర్ సివిల్ జడ్జి రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సఖి కేంద్రం సభ్యులతో ప్రతిజ్ఞ నిర్వహించి 'పని వద్దు-చదువు ముద్దు' పోస్టర్లను ఆయన విడుదల చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బాల కార్మికులను పనులలో పెట్టుకోరాదని, వారు విద్య అభ్యసించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సఖి కేంద్రం ద్వారా ఎంతోమందికి ఆదరణ కల్పిస్తున్నారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సఖి నిర్వాహకురాలు చిన్నమ్మ థామస్, సిడబ్ల్యూసీ చైర్మన్ అలివేలమ్మ, రాంబాబు, లక్ష్మి, సౌజన్య, శ్రీలక్ష్మి, సఖి కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుంచి ఎస్ఎస్‌సి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

## 259 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు

## ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కృష్ణారావు

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఏప్రిల్‌లో నిర్వహించిన ఎస్ఎస్‌సీ వార్షిక పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థుల కోసం నిర్వహించే అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు రేపటి(బుధవారం) నుంచి ప్రారంభం కానున్నాయి. పరీక్షలు 22 వరకు కొనసాగుతాయని ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ ఏ కృష్ణారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు రాష్ట్రంలో 71,681 మంది దరఖాస్తు చేసుకున్నట్టు చెప్పారు. వారిలో 41,526 మంది బాలురు ఉండగా.. 30,155 మంది బాలికలు ఉన్నారు. పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 259 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. పరీక్షల నిర్వహణలో 2800 మంది ఇన్విజిలేటర్లను ఉపయోగించుకోనున్నట్టు తెలిపారు. పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నారు. అయితే ఫస్ట్ లాంగ్వేజ్ కంపోజిట్ కోర్సు మరియు సైన్స్ సబ్జెక్టుల సమయం మాత్రం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 గంటల వరకు ఉంటుందని తెలిపారు. పరీక్షలను సజావుగా నిర్వహించడం కోసం 50 ఫ్లయింగ్ స్క్వాడ్స్ టీమ్‌లను ఏర్పాటు చేశారు. ప్రతి సీఎస్ రూమ్ దగ్గర సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు.

# ఢిల్లీ లిక్కర్ స్కాం.. సమీర్ మహేంద్రకు బెయిల్

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో సోమవారం నాడు మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ స్కాంలో అరెస్టయి తీహార్ జైల్లో వున్న ఢిల్లీకి చెందిన సమీర్ మహేంద్రుకు ఢిల్లీ హైకోర్టు సోమవారం నాడు ఆరు వారాల మధ్యంతర బెయిలును మంజూరు చేసింది. అనారోగ్య కారణాల వల్ల ఆయనకు ఢిల్లీ హైకోర్టు బెయిలు మంజూరు చేసింది.

# తొమ్మిదేళ్లల్లో 21 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశాం

## ● దేశంలోనే రికార్డు సృష్టించాం ● టీచింగ్ ఆసుపత్రుల నెలవారీ సమీక్షలో మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** రాష్ట్రం ఏర్పడిన తరువాత 9 ఏళ్లల్లో 21 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశామని వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. టీచింగ్ ఆసుపత్రుల నెలవారీ సమీక్షను మంత్రి సోమవారంనిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లాకొక ప్రభుత్వ మెడికల్ కాలేజీ లక్ష్యంగా అడుగులు వేస్తున్నామన్నారు.

60 ఏళ్లల్లో 3 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తే కేవలం 9 సంవత్సరాల్లోనే 21 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశామన్నారు. అతి తక్కువ సమయంలో 21 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రారంభించి దేశంలో తెలంగాణ రాష్ట్రం రికార్డు సృష్టించింది.

పెద్ద మొత్తంలో మౌలిక వసతులు ఏర్పాటు చేస్తూ వైద్య సిబ్బందిని నియమిస్తూ ఆరోగ్య రంగాన్ని పటిష్టం చేసినట్టు చెప్పారు. ఇటీవల ఏకకాలంలో 1061 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్స్ నియమించడం వల్ల టీచింగ్ అసుపత్రులు మరింత బలోపేతమైనట్టు చెప్పారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం తరపునుంచి అవసరమైనన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందుకు వైద్యుల వంతుగా ప్రతి ఒక్కరూ బాగా పని చేయాలని కోరుతున్నట్టు చెప్పారు.

జూన్ 14న నిర్వహించనున్న ఆరోగ్య తెలంగాణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. జూన్ 14న నిమ్స్‌లో నిర్వహించనున్న ఆరోగ్య తెలంగాణలో భాగంగా 2000 పడకల ఆసుపత్రి భవనాన్ని నిర్మించే ప్రాంతాన్ని మంత్రి పరిశీలించారు.

# త్వరలో ఎన్నికల భారీ బదలీలు

## కొనసాగుతున్న కసరత్తు

## ఐఎఎస్, ఐపిఎస్‌లుసహా 100 మందికి స్థానచలనం

## దశాబ్ది ఉత్సవాల తర్వాత అధికారుల మార్పులు

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల గడువు దగ్గరపడుతుండటంతో అందుకు అనుగుణంగా ప్రభుత్వ యంత్రాంగంలో పెద్ద ఎత్తున మార్పులు, చేర్పులు జరగనున్నాయి. అధికారులు, ఉద్యోగుల బదిలీల విషయమై రాష్ట్ర సర్కారు కసరత్తును ప్రారంభించింది. కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికారుల బదిలీలపై చర్యలు చేపట్టింది. జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి అయిన జిల్లా కలెక్టర్లకు సంబంధించి నలుగురిని బదిలీ చేయాల్సి ఉంటుందని భావిస్తోంది. కొన్ని జిల్లాల ఎస్పీలు కూడా ఈ ఎన్నికల బదిలీల జాబితాలో ఉన్నట్లు తెలియవచ్చింది. వీరితో పాటు రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల బాధ్యతలను నిర్వర్తించే పలువురిని మార్చనుంది. వీరితో పాటు కొన్ని చోట్ల ఇన్ చార్జీలు ఉన్న పరిస్థితుల్లో అటువంటి ప్రాంతాల్లో పూర్తి స్థాయి అధికారులను కూడా నియమించాల్సి ఉంటుంది. ఈ లెక్కన పలువురు ఐఎఎస్, ఐపీఎస్‌లతో సహా, రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల విధులు నిర్వర్తించేవారిలో దాదాపు 100 మంది వరకూ బదిలీ కావచ్చని అంచనా వేస్తోంది. ఐఎఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీలు ఉన్నత స్థాయిలో కసరత్తు జరుగుతోంది. కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు లోబడి ఈ బదిలీలు ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇప్పటికే స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్ స్థాయిలో బదిలీల జాబితాలు సిద్ధం అయినట్లు తెలుస్తోంది. ఈ బదిలీల జాబితాలన్నీ పూర్తి అయిన తదుపరి వాటిని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పరిశీలనకు పంపనున్నారు. సీఎం ఆమోదం పొందిన తదుపరి వారి బదిలీలకు సంబంధించిన ఉత్తర్వులు విడుదల కానున్నాయి. ఈ నెల 22వ తేదీతో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు ముగియనుండగా, ఆ తర్వాత అధికారుల బదిలీలు ఉంటాయని ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నాయి. సాధారణ ఎన్నికల నేపథ్యంలో వాటికి సంబంధించి విధులు నిర్వర్తించే అధికారుల బదిలీలు చేపట్టాలని కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. ఇందుకుగాను ఎన్నికల నిర్వహణ విధుల్లో ఉండే అధికారుల బదిలీల విషయమై మార్గదర్శకాల ప్రకారం జరగాలని స్పష్టం చేసింది. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు సొంత జిల్లాల్లో పని చేయరాదని, మూడేళ్లకు మించి అక్కడే కొనసాగరాదని మార్గదర్శకాల్లో తేల్చిచెప్పింది. వీటి ప్రకారం తెలంగాణలో ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారుల బదిలీలు జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

# రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నేడు మహిళా సదస్సులు

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా మహిళా సదస్సులు నిర్వహిచనున్నారు. మంగళవారం ఈ సదస్సుల్లో అంగన్వాడీ టీచర్లు, సెర్ప్ సిబ్బంది తదితరులు పాల్గొననున్నారు. ఈ సదస్సుల్లో మహిళా సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న కార్యక్రమాలను గూర్చి వివరిస్తారు. ప్రధానంగా కల్యాణలక్ష్మి, ఆరోగ్యలక్ష్మి, కేసీఆర్ కిట్టు, న్యూటిషన్ కిట్టు, పోలీస్ శాఖలో 33 శాతం రిజర్వేషన్లతో పాటు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలకు వేతనాలు పెంచిన విషయాన్ని తెలియచేస్తారు. ఉత్తమ మహిళా ఉద్యోగులకు సన్మానం చేయనున్నారు. అలాగే కిశోరామృతం తదితర కార్యక్రమాలు ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనపరచిన బాలికలు, విద్యార్థినులు, మహిళలకు అవార్డులను ప్రదానం చేయనున్నట్లు ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది.

# విద్యుత్ డిమాండ్ ఆల్‌టైమ్ రికార్డు

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** ఉష్ణోగ్రతలు భారీగా పెరగడంతో దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో విద్యుత్‌కు డిమాండ్ ఏర్పడింది. విద్యుత్ సరఫరా దేశ వ్యాప్తంగా ఈ నెల 9వ తేదీన ఆల్ టైమ్ గరిష్టంగా 223.23 గిగావాట్లకు చేరింది. ఈ విషయాన్ని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ తాజా లెక్కలు వెల్లడించాయి. ఈ ఏడాది 229 గిగావాట్ల మేర విద్యుత్‌కు డిమాండ్ ఏర్పడుతుందని విద్యుత్ మంత్రిత్వ శాఖ అంచనా వేసింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది మార్చి 16వ తేదీ నుండి జూన్ 15 వరకూ పూర్తి సామర్థ్యంతో విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని దేశంలోని అన్ని థర్మల్, గ్యాస్, సోలార్ తదితర ప్లాంట్లకు సూచించింది. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో కరెంట్ సరఫరా సగటున 215.97 గిగావాట్లుగా, మే నెలలో 221.34 గిగా వాట్లుగా రికార్డయింది. అయితే అకాల వర్షాలతో ఉష్ణోగ్రతలు తగ్గడంతో విద్యుత్ వినియోగం మే నెలలో తగ్గింది. ఈ నేపథ్యంలోనే విద్యుత్ డిమాండ్ 134.20 బిలియన్ యూనిట్లకు తగ్గింది. గత సంవత్సరం మే నెలలో 135.15 బిలియన్ యూనిట్లుగా ఉండగా, అంతకంటే ఈ ఏడాది తక్కువ చోటు చేసుకోవడం కేవలం అకాల వర్షాల కారణంగానే అని విద్యుత్ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

## నిషిద్ధ విదేశీ సిగరెట్ల పేరిట

# నకిలీ సిగరెట్లు విక్రయం.. ఒకరి అరెస్టు

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** నిషిద్ధ విదేశీ సిగరెట్ల పేరిట నకిలీ సిగరెట్లు విక్రయిస్తున్న ఓ వ్యక్తిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఇతని వద్ద నుంచి 12 లక్షల రూపాయల విలువచేసే నకిలీ సిగరెట్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్‌రావు మీడియాకు వెల్లడించారు. నగరంలోని మంగల్‌హాట్‌కు చెందిన సయ్యద్ మొయినుద్దీన్ అలియాస్ బబ్బు (32) ఓ ప్రైవేటు ఉద్యోగి. ఇతని మిత్రుడు మహమ్మద్ అబ్దుల్ రజాక్ అలియాస్ బషీర్ (33) కూడా ప్రైవేటు ఉద్యోగే. ఇద్దరు తమ ఉద్యోగాల్లో ఆశించినంత మేరకు సంపాదించకలేకపోతుండడంతో దారితప్పారు. ఈ క్రమంలో ఇద్దరు కలిసి కొన్నేళ్లుగా నిషిద్ధ విదేశీ సిగరెట్ల పేరిట నకిలీ సిగరెట్లను అమ్మసాగారు. ప్యారిస్ సిగరెట్ల పేరిట ఈ నకిలీ సిగరెట్లను వీరు అమ్ముతున్నారు. పొగరాయుళ్లు ఎక్కువగా మక్కువపడే విదేశీ సిగరెట్లు తమ వద్ద వున్నాయని నమ్మిస్తూ ఢిల్లీలో అతితక్కువ ధరకు లభించే నాణ్యతలేని సిగరెట్లను అమ్ముతూ వీరిద్దరు రెండు చేతులా సంపాదిస్తున్నారు. వాస్తవానికి విదేశీ సిగరెట్ల విక్రయం దేశంలో ఒక పద్ధతి ప్రకారం జరగాల్సి వుంది. ఇందుకోసం అనుమతి వున్న కొందరు వ్యాపారులు తగినంత జిఎస్‌టి సహా ఇతర పన్నులను చెల్లించి మరీ వీటిని అమ్మాల్సి వుంది. అనుమతులులేని వ్యక్తులు విదేశీ సిగరెట్లను అమ్మడానికి వీల్లేదు. ఈ క్రమంలోనే విదేశీ సిగరెట్ల విక్రయాలపై నిషేధం వుంది. అయితే పొగరాయుళ్ల అలవాటును బబ్బు, బషీర్‌లు తమకు అనుకూలంగా మలచుకుని సొమ్ము చేసుకోసాగారు. ఢిల్లీలో తనకు తెలిసిన నకిలీ సిగరెట్ల వర్తకుల నుంచి టోకుగా కల్తీ సరుకును తెప్పించి గౌలిగూడలోని గణపతి రోడ్ లైన్స్ అనే ట్రాన్స్‌పోర్టు కంపెనీ గోదాములో నిలువవుంచి వీలునుబట్టి సరుకును మార్కెట్లో అమ్మకాలు చేసేవారు. ఇందుకు సదరు ట్రాన్స్‌పోర్టు కంపెనీ మేనేజర్ మోహన్‌దాస్ ఠాకూర్ (52) కమీషన్ తీసుకుని తన వంతు సహాయం అందించేవాడు. కాగా ఈ గోల్‌మాల్ రాకెట్ గురించి పక్కా సమాచారం అందుకున్న పశ్చిమ మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఖలీల్‌పాషా నేతృత్వంలోని పోలీసు బృందం దాడిచేసింది. ఈ సందర్భంగా బబ్బు, బషీర్ పారిపోగా మోహన్‌దాస్ ఠాకూర్ దొరికిపోయాడు. ఇతను మేనేజర్‌గా వున్న ట్రాన్స్‌పోర్టు కంపెనీ గోదాములో 12 లక్షల రూపాయల విలువచేసే నకిలీ విదేశీ సిగరెట్లను జప్తు చేశారు. కాగా ఈ ముఠాకు నాయకులుగా వున్న బషీర్, బబ్బుపై ఇంతకు ముందు అఫ్జల్‌గంజ్ పోలీసు స్టేషన్‌లో రెండు కేసులు వున్నాయి. కాగా పట్టుబడ్డ నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం అఫ్జల్‌గంజ్ పోలీసులకు అప్పగించారు. పరారీలో వున్న బషీర్, బబ్బుల కోసం గాలిస్తున్నారు.

# కొండెక్కిన కోడి.. కిలో చికెన్ రూ.340

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** కోడి ధర కొండెక్కింది. గతంలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణలో చికెన్ ధరలు భారీగా పెరిగాయి. వారం రోజుల క్రితం స్కిన్ లెస్ చికెన్ కిలోకు 240 రూపాయల నుండి 260 రూపాయలు, లైవ్ కోడి 140 రూపాయల నుండి 160 రూపాయల మధ్యలో విక్రయించారు. అయితే ఇప్పుడు దానికి అదనంగా కిలోకు 100 రూపాయల నుండి 120 రూపాయల వరకూ రేటు పెంచారు. ఉష్ణోగ్రతలు, ఉక్కబోత, ఎండ తీవ్రతకు రాష్ట్రంలో కోళ్లు చనిపోవడంతో, డిమాండ్‌కు సరిపడా సరఫరా లేక వాటి రేట్లు పెరిగినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలోనే హోల్‌సేల్‌లో స్కిన్ లెస్ కోడి మాంసం కిలో 290 రూపాయల నుండి 310 రూపాయల మధ్యన, లైవ్ అయితే 170 రూపాయలకు విక్రయిస్తున్నారు.

# విద్యార్థులకు రహదారి భద్రతపై ట్రాఫిక్ పోలీసుల పాఠాలు

## ● ట్రాఫిక్ పోలీసులు పాఠశాలలను సందర్శించి రోడ్ సేఫ్టీపై బాలలకు సూచనలివ్వాలి: ట్రాఫిక్ చీఫ్ ఆదేశాలు

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సోమవారం నుంచి పాఠశాలలు మొదలవడంతో సిటీ ట్రాఫిక్ పోలీసులు విద్యార్థులకు రహదారి భద్రతపై పాఠాలు చె ప్పేందుకు రంగంలో దిగారు. రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్న వారిలో పాఠశాలల్లో చదువుతున్న బాలలు, చిన్నారులు వుంటుండడంతో వీరి రక్షణకు ట్రాఫిక్ పోలీసులు ముందుగానే నడుం బిగించారు. సిటీ ట్రాఫిక్ చీఫ్ గొట్టె సుధీర్ బాబు ఈ విషయంలో తమ సిబ్బందికి తగిన ఆదేశాలు జారీ చేశారు. సిటీలోని అన్ని ప్రాంతాలకు చెందిన ట్రాఫిక్ పోలీసు సిబ్బంది తమ తమ ప్రాంతాలలోని పాఠశాలలను కచ్చితంగా సందర్శించడంతో పాటు అక్కడి బాలలు, చిన్నారులకు రహదారి భద్రత గురించి వివరించాలని ఆదేశించారు. దీంతో పాటు రోడ్డును దాటే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సిగ్నళ్ల వద్ద ఎలా మసలు కోవాలనే దానిపై సూచనలు తెలియ చేయాలని కోరారు. పాఠశాలల నిర్వాహకులు చిన్నారులు, బాలల భద్రత విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే దానిపైనా సూచనలు చేయాలని ఆయన చెప్పారు.

ట్రాఫిక్ బాస్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు సిటీ ట్రాఫిక్ పోలీసులు సోమవారం నాడు నగరంలోని అనేక పాఠశాలకు వెళ్లి అక్కడి బాలలు, చిన్నారులకు రహదారి భద్ర తపై పా ఠాలు నేర్పారు. దీంతో పాటు పాఠశాలల నిర్వాహకులు తమ విద్యార్థుల భద్రతకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సూచించారు.

దీంతో పాటు చిన్నారులు, విద్యార్థుల చేత రహదారి భద్రతకు సంబంధించిన బ్యానర్లను ప్రదర్శింప చేశారు. గత ఏడాది ట్రాఫిక్ పోలీసులు 1322 పాఠశాలను సందర్శించి అక్కడి లక్షా 37చవేల 476 మం దిని రహదారి భద్రతపై చైతన్య వంతులను చేశారు. ఇదే సమయంలో 203 పాఠశాలకు చెందిన వేలాది మంది విద్యార్థులను నగరంలోని గోషామహల్, బే గంపేట్ ట్రా ఫిక్ శిక్షణా సంస్థలకు రప్పించి అనేక అంశాలపై తర్ఫీదునిచ్చారు. ఈ ఏడాది విద్యా సంవత్సరం మొదలవడంతో గత ఏడాది మాదిరిగా ఈ ఏడాది కూడా ఇలాంటి కా ర్యక్రమాలు చేబట్టాలని ట్రాఫిక్ పోలీసులు నిర్ణయించి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోసాగారు.



నగరంలోని ఓ పాఠశాలలో బాలలకు రహదారి భద్రతపై వివరిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి 140 కోట్ల మంది ప్రజలే కుటుంబం

## అవినీతిరహిత దేశాన్ని చూడాలన్నదే తన అభిమతం

### కేంద్ర మాజీమంత్రి ప్రకాశ్ జావ్డేకర్



మీడియాతో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్రష అధ్యక్షుడు బండి సంజయ్, ఫొటోలో కేంద్ర మాజీమంత్రి ప్రకాశ్ జావ్డేకర్ తదితరులు

**కోహేడ, జూన్ 12, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి దేశంలోని 140 కోట్ల ప్రజలే కుటుంబమని అవినీతి రహిత దేశాన్ని చూడాలన్నదే తన అభిమతం అని కేంద్ర మాజీ మంత్రి ప్రకాశ్ జావ్డేకర్ అన్నారు. సోమవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌తో కలిసి సిద్దిపేట జిల్లా కోహేడ మండల పరిధిలోని సముద్రాల వద్ద జాతీయ రహదారి నిర్మాణ పనులను సంబంధితశాఖ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బండి సంజయ్ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. బండి సంజయ్ అడగగానే కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీ సిద్దిపేట-ఎల్కతుర్తి జాతీయ రహదారి నిర్మాణానికి నిధులు కేటాంచారని తెలిపారు. గత ఎన్నికలో 4 ఎంపి సీట్లు గెలువగా రాబోయే రోజుల్లో 14 సీట్లు గెలుస్తామన్నారు. సిఎం కెసిఆర్ యుపిఏ హయాంలో కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలో రోడ్ల నిర్మాణం తక్కువ అవినీతి ఎక్కువగా జరిగిందన్నారు. 9 యేండ్ల మోడీ పాలనలో కేంద్రంలోని ఒక్క మంత్రిపై, ఎంపిపై అవినీతి ఆరోపణలు రాలేదన్నారు. యూపిఎ ప్రభుత్వం కంటే రెండింతలు ఈ 9 యేండ్లలో దేశ వ్యాప్తంగా జాతీయ రహదారుల నిర్మాణం జరిగిందన్నారు. 9 యేండ్లలో మోడీ ప్రభుత్వం తెలంగాణలో జాతీయ రహదారుల నిర్మాణానికి రూ. 1 వేయి 900 కోట్లు కేటాయిందన్నారు. తెలంగాణలో ఒకే కుటుంబం అవినీతి పాలన సాగిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాని పార్టీ శ్రేణులకు సూచించారు. ఆయన వెంట పార్టీ నాయకులు ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్, దూది శ్రీకాంత్‌రెడ్డి, గంగాడి కృష్ణారెడ్డి, రావు పద్మ, బొమ్మ శ్రీరామ్‌చక్రవర్తి, రాంగోపాల్‌రెడ్డి, ప్రవీణ్‌రావు, డాక్టర్ సంతోష్, సత్యనారాయణ, లక్ష్మారెడ్డి, వేణుగోపాల్‌రావు, సురేందర్‌రెడ్డి, తిరుమల, శ్రీనివాస్, స్వర్ణలత, వేణుయాదవ్, జయక్క, విజయపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జడ్పీ చైర్మన్‌కు కన్నీటి వీడ్కోలు

## నివాళులర్పించిన మంత్రులు కెటిఆర్, దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, ఎంపి మాలోతు కవిత

### జగదీశ్వర్ అంత్యక్రియల ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ కృష్ణఆదిత్య



ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ భౌతికకాయం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదారుస్తున్న మంత్రులు కెటిఆర్, ఎర్రబెల్లి దయాకర్‌రావు తదితరులు

**ములుగు, జూన్ 12, ప్రభాతవార్త :** ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ బ్రేన్ డెడ్‌తో మరణించడంతో సోమవారం మల్లంపల్లిలో బిఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, పార్టీ కార్యకర్తల మధ్య అంత్యక్రియలు జరిగాయి. బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్, రాజ్యసభ సభ్యుడు జోగినిపల్లి సంతోష్ కుమార్, మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, పువ్వాడ అజయ్ కుమార్, జగదీశ్ రెడ్డి, ప్రభుత్వ విప్ వినయ భాస్కర్, ప్రభాకర్ రావు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి లతో కలిసి ఆయన అంత్యక్రియలకు హాజరై పార్థివ దేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేటిఆర్ మాట్లాడుతూ జగదీశ్వర్ మరణం ఎంతో బాధాకరమని, బిఆర్‌ఎస్ పార్టీకి, ములుగు జిల్లా ప్రజలకు నష్టమని ఆయన తెలిపారు. ఇటీవల ములుగులో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న జగదీశ్ అకస్మాత్తుగా మృతి చెందడం తనను తీవ్రంగా కలచివేసిందని అన్నారు. ఉద్యమ సమయంలో తన ప్రాణాలకు తెగించి ప్రత్యేక రాష్ట్రంలో కోసం పోరాడడని తెలిపారు. జగదీశ్వర్ కుటుంబానికి బిఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఆయన పార్థివ దేహాన్ని వేలాది మందిగా వచ్చిన ప్రజలు, అభిమానుల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి సమాధి చేశారు. జిల్లా ఎస్పీ గౌస్ ఆలం తన పోలీస్ సిబ్బందితో భారీ బందో బస్తు నిర్వహించారు. ఈ కార్యకమంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బస్వరాజు సారయ్య, తాత మధు సుదన్, ఎంపీలు రంజిత్ రెడ్డి, బాల్క సుమన్, మాలోతు కవిత, వరంగల్, మహబూబాద్ జడ్పీ చైర్మన్‌లు గండ్ర జ్యోతి, అంగోతు బిందు, ములుగు ఎమ్మెల్యే సీతక్క, ఎమ్మెల్యేలు గండ్ర వెంకట రమణా రెడ్డి, ఆరూరి రమేష్, పెద్ది సుదర్శన్ రెడ్డి, జలవనరుల కమిటీ చైర్మన్ ప్రకాశ్, రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డి, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, జడ్పీటీసీలు సకినాల భవాని, గై రుద్రమ దేవి, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్, ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, వెంకటాపూర్ ఎంపీపీ బుర్ర రజిత, డిపిఓ వెంకయ్య, డిపిఆర్ఓ రఫీక్, అడిషనల్ కలెక్టర్ వై.వి గణేష్, డిఆర్ఓ కూతాటి రమాదేవి, ములుగు తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, మల్లంపల్లి సర్పంచ్ చంద కుమార స్వామి, జిల్లాలోని వేలాది ప్రజలు పాల్గొన్నారు.

# నాలుగు ఆలయాల కుంభాభిషేకం

## 12 ఆలయాలకు బాలాలయం

### గిరిప్రదక్షిణలో సోలార్ విద్యుత్, పౌర్ణమికి 4 బస్సులు

**శ్రీకాళహస్తి,జూన్ 12 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో మర్మత్తులు పూర్తి చేసుకున్న నాలుగు దేవాలయాల కుంభాభిషేకాలు, మరో 12ఆలయాల అభివృద్ధికి బాలాలయాలు ఏర్పాటుకు సోమవారం జరిగిన ధర్మకర్తల మండలి సమావేశంలో తీర్మానం చేసారు. ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధ్యక్షతనజరిగిన సమావేశానికి చైర్మెన్ అంజూరు





ధర్మకర్తల మండలి సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఏ,పక్కన చైర్మెన్

తారక శ్రీనివాసులు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిధిగా శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి హాజరయ్యారు. సభ్యుల సందేహాలు, ప్రశ్నలకు ఇఓ సాగర్‌బాబు సమాధానం చెప్పారు. మూడు నెలల తరువాత జరిగిన సమావేశంలో 32 అంశాల అజెండాను పొందుపరచి చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. ఈ మేరకు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

**భక్తుల సదుపాయాలకు ప్రాధాన్యత ఇవ్వండి: ఎంఎల్ఏ**

సమావేశానికి హాజరైన శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సభ్యులు, అధికారులు,సిబ్బంది, అర్చకుల నుద్దేశించి మట్లాడుతూ నేడు శ్రీకాళహస్తి అంటే ఆలయమే ఎవరికైనా గుర్తుకొస్తుంది. ఇక్కడకు వచ్చిన భక్తులు మళ్ళీ మళ్ళీ రావాలనే విధంగా వ్యవస్థ ఉండాలన్నారు.అంతేకాని ఇక్కడకు వచ్చిన వారు మరోసారి రాకూడదనే విధంగా వేధించరాదన్నారు. ఇందుకు సమన్వయ పాలన ఎంతో అవసరం అన్నారు. సభ్యులు,అధికారులు, సిబ్బంది భక్తుల బాధలను పరిష్కరించాలి. ఇక్కడకు వచ్చిన భక్తులను నిలువుదోపిడి చేస్తున్నారనే ఆరోపణలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయి. ఈ విధానాలకు స్వస్తి చెప్పాలన్నారు. ఇక వచ్చిన భక్తులకు సుదర్శనం, సత్వర దర్శనం, విఐపిలకు ప్రోటోకాల్‌మేరకు ఏర్పాట్లలో లోటురాకుండా చూసుకోవాలని సూచించారు. పదవులు బాధ్యతలను గుర్తించటానికే అని గుర్తించుకోవాలని ఎంఎల్ఏ మధుసూధనరెడ్డి సూచించారు.

**ధార్మికత,అభివృద్ధికి పెద్ద పీట:చైర్మెన్**

శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి సమావేశంలో తీసుకున్న పలు నిర్ణయాలకు సంబంధించి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు.తాము బాధ్యతలు చేపట్టిన తరువాత రూ.21కోట్లతో చక్కగా ఎంఎల్ఏ చొరవతో 18కిలో మీటర్ల సిమెంటు రోడ్డు వేసామని దానికి ఇరువైపులా సోలర్ లైట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. అక్కడ భక్తి భావం ఉట్టిపడేటట్లు ధార్మిక మైక్‌సెట్‌లు ఏర్పాటు చేస్తామన్నారు.

# రాష్ట్ర శ్రేయస్సు కోసం పవన్‌కల్యాణ్ హోమం

**విజయవాడ, జూన్ 12, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శ్రేయస్సు కోసం జనసేనపార్టీ వ్యవస్థాపకుడు పవన్ కల్యాణ్ హోమం నిర్వహించారు. సోమవారం ఉదయం 6.55గంటలకు ఇక్కడి జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయం ప్రాంగణంలో సంప్రదాయబద్ధంగా పట్టు వస్త్రాలు ధరించి పవన్ యాగశాలకు వచ్చారు.సంప్రదాయక మంత్రోచ్చరణ అనంతరం దీక్షను చేపట్టారు.ధర్మో రక్షతి రక్షితః అనే ధార్మిక సూత్రాన్ని మనసా వాచా కర్మణా విశ్వసించే పవన్ ఈ యాగాన్ని ప్రజల కోసం చేపట్టారని జనసేన పార్టీ నాయకులు తెలిపారు..ఈ క్రమంలోరే ధర్మ పరిరక్షణ, సామాజిక పరివర్తన, ప్రజాక్షేమం,ప్రకృతి విపత్తుల నివారణ చేసారు. ప్రజలు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సకల సౌభాగ్యాలతో విరాజిల్లాలనే ఆకాంక్షతో యాగశాలలో ఐదుగురు దేవతామూర్తులను ప్రతిష్టించారు. స్థిరత్వం, స్థితప్రజ్ఞత ప్రసాదిత దేవత గణపతి, శత్రు, శత్రుత్వ నిరోధిత దేవత చండీమాత, అష్టైశ్వర ప్రసాదాదిపతులు శివపార్వతులు, ఆయురారోగ్య ప్రధాత సూర్య భగవానుడు, ధార్మిక సమతుల్యత, త్రిస్థితియుక్త కారకుడు శ్రీమహావిష్ణువు, ఈ యాగపీఠంపై పరివేష్టితులై ఉన్నారు.ఈ ఐదు దేవతామూర్తుకు అభిముఖంగా యంత్రస్థాపన చేపట్టారు. విగ్రహం, యంత్రం,హోమం ఆలంబనగా నేటి ఉదయం ప్రారంభమైన ఈ యాగం మంగళవారం కుడా కొనసాగుతుంది.యాగ సంప్రదాయ మేళవింపులో భాగంగా,మామిడి తోరణాలు, పూలహారాలు, అరటి చెట్లు, రంవల్లుల అలంకరణతో యాగశాల శోభాయమానంత అలరారుతుంది.ఎటువంటి హడావిడి, ఆర్భాటం లేకుండా, కేవలం రుత్వికుల మాత్రమే సంప్రదాయబద్ధంగా నిర్వర్తిస్తున్న ఈ యాగం ధార్మిక చింతనను కలిగిస్తోంది. పవన్ కల్యాణ్ ఈ నెల 14 నుంచి వారాహి యాత్రను నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో పవన్ ఈ యాగం చేస్తున్నట్లు సమాచారం



సోమవారం విజయవాడలోని జనసేన పార్టీ కార్యాలయంలో హోమం చేస్తున్న పార్టీ వ్యవస్థాపకుడు పవన్‌కల్యాణ్

**తెలంగాణ జెఎస్పీ నేతలతో పవన్ సమావేశం**

జనసేన కేంద్ర కార్యాలయంలో జెఎస్పీ నేత పవన్ కల్యాణ్‌తో ఆ పార్టీ తెలంగాణ నేతలు కలుసుకున్నారు.వారితో పవన్ సమావేశమై త్వరలో తెలంగాణాలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలపై చర్చించారు.తెలంగాణా జెఎస్పీ ఎవ్వరితో పొత్తులో వెళ్తుందనే అంశాన్ని ఈ సమావేశంలో చర్చించారు.తప్పని సరిగా తెలంగాణలో 50స్థానాల వరకు జెఎస్పీ పోటీ చేస్తుందని ఆయన కార్యకర్తలతో స్పష్టం చేసారు.క్షేత్రస్థాయి నుంచి పార్టీ నిర్మాణం విషయంలో కార్యకర్తలు క్రియాశీలకంగా పనిచేయాలన్నారు.





# పిఎల్ఏ ఆధారిత శానిటరీ న్యాప్‌కిన్స్ ప్రారంభం

**హైదరాబాద్, జూన్ 12, ప్రభాతవార్త:** పర్యావరణ బాధ్యతలో భాగంగా పిఎల్ఏ ఆధారిత శానిటరీ న్యాప్‌కిన్స్‌ను నీన్ వ్యవస్థాపకులు అమర్‌తులసి యన్, ఫెమినా మిస్ ఇండియా వర్ద్ నందిని గుప్తా ప్రారంభించారు. ప్రముఖ ప్రొవైడర్ నైన్ శానిటరీ న్యాప్ కిన్స్, ప్రీమియం సరసమైన ధరల్లో అందుబాటులోకి తీసుకొచ్చింది. ఎఫ్ఎల్ఏ ఆధారిత బయోడిగ్రేడబుల్ శానిటరీ ప్యాడ్‌లను ప్రవేశపెట్టారు. ఈ ప్యాడ్‌లు సిపెట్ గుర్తింపు పొందడం జరిగింది. సాధారణ శానిటరీ ప్యాడ్‌లతో పోలిస్తే అదనంగా ఈ ప్యాడ్‌లు 100 శాతం రసాయన రహితమైనవిగా సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. సురక్షితమైన, స్థిరమైన ప్రత్యామ్నాయం అందించడం, మొక్కజొన్న స్టార్చ్ వంటి పునరుత్పాదక వనరుల నుండి ఈ న్యాప్‌కిన్స్‌ను రూపొందించారు. ప్రస్తుతం మార్కెట్‌లోని ఇతర శానిటరీ న్యాప్‌కిన్లు పెద్ద ఎత్తున ప్లాస్టిక్‌తో కూడి ఉంటాయన తెలిపింది. ఇవి పర్యావరణానికి తీవ్రమైన ముప్పు కలిగించడమే కాకుండా పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యాలను ప్రమాదంలోకి నెట్టివేస్తాయి. ఇటువంటి క్లిష్టమైన సమస్యపై స్పందించిన నీన్ పర్యావరణ పరిరక్షణకు వినూత్నమైన శానిటరీ న్యాప్‌కిన్లను ప్రవేశపెట్టింది. ఈ న్యాపికిన్లను కలప గుజ్జు, బయో ఆధారిత పదార్థాల కలయికతో తయారు చేశారు. అత్యుతన్నత ప్రమాణాలకు కట్టుబడినవిగా సీపెట్, ఐఎస్ఓ వంటి ప్రఖ్యాత సంస్థలచే ధృవీకరించబడిందని నీన్ యాజమాన్యం వెల్లడించింది.

# టీమిండియా వెస్టిండీస్ టూర్ విడుదల

## జులై 12 నుంచి ఆగస్టు 13 వరకూ వన్డేలు, టి20లు, రెండు టెస్ట్‌లు

**న్యూఢిల్లీ, జూన్ 12 :** టీమిండియా వెస్టిండీస్ షెడ్యూలును బిసిసిఐ విడుదలచేసింది. వెస్టిండీస్‌తో జులై, ఆగస్టుల్లో భారత్ రెండు టెస్టులు మూడు వన్డేలు ఐదు టి20లు ఆడుతుంది. ఈ ఏడాదిచివరిలోభారత్‌లోజరిగే వన్డే ప్రపంచకప్ టోర్నీకి ముందు భారత ఆటగాళ్లకు ఇది సన్నాహక సిరీస్‌కావడంతో ఈపర్యటనకు ప్రాధాన్యం ఉంది. జులై 12న ప్రారంభం అవుతున్న వెస్టిండీస్ పర్యటనకు సంబంధించిన షెడ్యూలు పొద్దుపోయాక ప్రకటించింది. నెలరోజుల ఈ పర్యటనలో భారత్ వెస్టిండీస్‌తో మొత్తం పది మ్యాచ్‌లు ఆడుతుంది. టెస్టు సిరీస్‌తో భారత్ పర్యటన ప్రారంభం అవుతుంది. డొమినికాలోని విండ్సర్‌పార్క్ స్పోర్ట్స్ స్టేడియంలో జులై 12నుంచి జులై 16వరకూ తొలిటెస్టు జరుగుతుంది. ఆ తర్వాత 20 నుంచి 24 వరకూ ట్రిడాడ్‌లోని క్వీన్స్ పార్క్ ఓవల్‌లో రెండో టెస్టు జరుగుతుంది. రెండు టెస్టుమ్యాచ్‌లు భారత్ కాలమానం ప్రకారం రాత్రి 7.30 గంటలకు ప్రారంభం అవుతాయి. ఆ తర్వాత రెండురోజులకు మూడు మ్యాచ్‌ల వన్డేసిరీస్‌ప్రారంభం అవుతుంది. ఒడిఐలు రాబోయే ప్రపంచకప్ 2023కి సన్నాహకాలుగా ఉంటాయి. బార్బడోస్‌లోని కెన్సింగ్టన్ ఓవల్‌లో జులై 27న తొలివన్డే మ్యాచ్ జరుగుతుంది. రెండోవన్డే జులై 29న అదే ఓవల్‌లోజరుగుతుంది. వన్డేసిరీస్‌లో చివరి మ్యాచ్ ఆగస్టు ఒకటిన ట్రినిడాడ్‌లోని బ్రియాన్ లారా క్రికెట్ అకాడమీలో జరుగుతుంది. ఇకఐదు మ్యాచ్‌లటి20 సిరీస్‌కు సంబంధించి ఆగస్టు 3న ట్రిడాడ్‌లోని బ్రియానాలారా క్రికెట్ అకాడమిలో తొలి టి20, అదేనెల ఆరున





గయానా నేషనల్‌స్టేడియంలో రెండో టి20, ఆగస్టు 8న మళ్లీ అదే స్టేడియంలో మూడో టి20, 12న ఫ్లోరిడాలోని బ్రోవార్డ్ కౌంటీ స్టేడియంలో నాలుగో టి20, ఆగస్టు 13న ఫ్లోరిడాలోని బ్రోవార్డ్ కౌంటీ స్టేడియంలో ఐదో టి20లు జరుగుతాయని బిసిసిఐ ప్రకటించింది.


# 30నుండి కపిలేశ్వరుని పవిత్రోత్సవాలు

**తిరుమల,జూన్ 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరు పతిలో ఉన్న ప్రముఖ శైవాలయం కపిలేశ్వరునికి ఈనెల 30వతేదీ నుంచి జులై 2వరకు మూడు రోజులు పవిత్రోత్సవాలు జరగనున్నాయి.ఈ ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో తెలియక కొన్ని దోషాలు జరుగుతుంటాయి. వీటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటిలోపం రానీయకుండా శైవాగమ శాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు జరిపిస్తారు. ఉత్సవాల్లో మొదటిరోజు జూన్ 30న ఉత్సవ మూర్తులకు స్నపనతిరుమంజనం, సాయంత్రం కలశపూజ, హోమం, పవిత్రప్రతిష్ట నిర్వహిస్తారు. రెండవరోజు జులై 1న పవిత్ర సమర్పణ, సాయంత్రం యాగశాల పూజ,హోమం చేపడతారు. జులై 3వతేదీ మహాపూర్ణాహుతి, కలశోద్వాసన, పవిత్ర సమర్పణ నిర్వహిస్తారు. సాయంత్రం 6గంటలకు పంచమూర్తులైన కపిలేశ్వరస్వామి,. కామాక్షిఅమ్మవారు, విఘ్నేశ్వరస్వామి, సుబ్రమణ్య స్వామి, చండికేశ్వరస్వామివార్లకు ఆస్థానం నిర్వహిస్తారు.

# మద్యాన్ని ఏరుల్లా పారించిన ఘనుడు చంద్రబాబు

## ఎపి ఉపముఖ్యమంత్రి పి.నారాయణస్వామి

**విజయవాడ,జూన్12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మద్యాన్ని ఏరుల్లా పారించిన ఘనుడు చంద్రబాబు నాయుడని ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి వ్యాఖ్యానించారు. బెల్టు షాపులు, అక్రమ మద్యం దుకాణాలు ఇష్టం వచ్చి నట్లు పెట్టించి ఎన్నో కుటుంబాలను నాశనం చేసారన్నారు. మద్యం అమ్మకాలను పూర్తిగా నియంత్రించిన ఘనత సిఎం జగన్‌దన్నారు. జగన్ నిర్ణయాల వలన అనేక పేదకుటుంబాలు బాగుపడ్డాయన్నారు. రాష్ట్రంలో బెల్టు దుకాణాలు లేకుండా జగన్ ఉక్కుపాదంతో అణచివేసారన్నారు. ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి



మీడియాతో మాట్లాడుతూ ఏపీలో కొత్త లిక్కరు బ్రాండ్‌లకు అనుమతులు ఇచ్చింది చంద్రబాబు ప్రభుత్వం అన్నారు.అధికారంలో ఉన్నన్ని రోజులు మద్యాన్ని విచ్చలవిడిగా అమ్మించి ప్రజలు ఆరోగ్యాలు నాశనమవడంతో పాటు నేరాల సంఖ్య కుడా పెరిగిందన్నారు. అటువంటి చంద్రబాబు రాష్ట్రంలో తమ ప్రభుత్వంలో మద్యం ఏరులై పారుతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు.తప్పుడు వాగ్దా నాలతో జనాన్ని మోసపూచ్చేందుకు చంద్ర బాబు ప్రయత్నిస్తున్నాడన్నారు. ఆయనకు జన ఛీత్కారం ఈ పర్యాయం కన్నా ఎక్కువగా ఉంటుం దన్నారు. మోసగాడు చంద్రబాబు గతంలో తప్పుడు వాగ్దా నాలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చా డన్నారు.నమ్మి ఓటు వేసిన ప్రతి ఒక్కరిని నట్టేట ముంచాడన్నారు.ఇప్పుడు మళ్లీ అన్ని తప్పుడు వాగ్దానాలతో ముందుకు వస్తున్నాడన్నారు.అతని ఎన్నికల ప్రణాళికను చెత్త కాగితాల మాదిరిగా ప్రజలు చించేస్తున్నారన్నారు. 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో సిఎం జగన్ నేతృత్వంలో తమ ప్రభుత్వం మళ్ళీ అధికారంలోకి వస్తోందన్నారు.

# ఆడబిడ్డలకు అండగా.. అబ్బురపడే పథకాలు అమలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 12:** అరవై ఏళ్ల సుదీర్ఘ పోరాటంతో స్వరాష్ట్రం ఏర్పాటు కలను సాకారం చేసుకున్న తెలంగాణ రాష్ట్రం. తొమ్మిదేళ్ల కాలంలో జనాభాలో సగభాగంగా ఉన్న ఆడబిడ్డలకు అండగా నిలుస్తోంది. తొమ్మిదేళ్ల కాలంలో దేశం యావత్తూ అబ్బురపడే పథకాలు అమలు చేస్తూ... దేశానికి, అంతర్జాతీయంగా దేశదేశాలకు ఆదర్శంగా నిలుస్తోంది. ఎన్నో కష్టాలు,బలిదానాలు,త్యాగాలతో సాధించుకున్న రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర సాధకుడు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నేతృత్వంలోని ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ జాతీయ స్థాయిలో అగ్రస్థానంలో నిలుస్తోంది.

మాతా శిశు సంరక్షణ కోసం కార్యక్రమాల అమలులో భాగంగా ప్రభుత్వం చేపట్టిన వివిధ పథకాలకు దేశ వ్యాప్తంగా ప్రశంసల జల్లు అందుతోంది. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలలో భాగంగా మంగళవారంనాడు మహిళా సంక్షేమ దినోత్సవం ఉన్న నేపథ్యంలో సమాచార శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. గర్భిణీలకు, బాలింతలకు పోషకాహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఆరోగ్య లక్ష్మీ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా గర్భిణీలకు, బాలింతలకు అండన్‌వాడీ కేంద్రాలలో వేడివేడిగా వండిన భోజనాన్ని అందిస్తోంది. ఈ పథకంతో తొమ్మిదేళ్లలో 36,26,603 మంది మహిళలు లబ్దిపొందారు. 7 నెలల నుంచి 3 సంవత్సరాల లోపు పిల్లలకు 'బాలామృతం' పేరుతో పోషకాహారాన్ని ప్రభుత్వం అందిస్తోంది. గోధుమ,శనగపప్పు,మిల్క్ పౌడర్,నూనె పంచదారతో కూడిన ఆహారాన్ని అందిస్తారు. రోజుకు 3 నుంచి 5 సార్లు 100 గ్రాముల చొప్పున ఇవ్వాల్సి ఉంటుంది. బాలామృతం ప్యాకెట్‌తో పాటు నెలకు 16 గుడ్లను 7 నెలల నుంచి 3 సంవత్సరాల లోపు పిల్లలకు అందించడం జరుగుతుంది. చిన్నారులలో ఉండే పోష్టికాహార లోపాన్ని అరికట్టేందుకు బాలామృతం ఆచలా ఉపయోగపడుతుంది. చిన్నారులలో తీవ్ర పోష్టికాహార లోపాలను అరికట్టడానికి ప్రభుత్వం బాలామృతం ప్లస్' అనే పథకాన్ని కూడా ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఇందులో అదనపు కార్బోహైడ్రేట్స్‌తో పాటు ప్రోటీన్లు,సూక్ష్మ పోషకాలు పిల్లలకు అందేలా నిర్ణయం తీసుకున్నారు.



పాఠశాల బయట ఉన్న కౌమారదశ ఉన్న ఆడపిల్లలకు ,ఇతర అవసరాలు ఉన్న ఆడపిల్లలకు పోషకాహార కిట్లను ప్రభుత్వం అందజేస్తుంది. ఈ కిట్‌లో గోధుమలు,నెయ్యి,కర్జూరాలు,ప్రోటీన్ బిస్కెట్స్,ఐరన్, జింక్ సిరప్,మల్టీ విటమిన్స్ మాత్రలు ఉంటాయి. గిరిజన సంక్షేమ శాఖ,మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సంయుక్తంగా ఇక్రిశాట్ శాస్త్రీయ సహకారంతో ఈ పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుంది. ఉట్నూర్ ఐటిడిఏ పరిధిలోని గిరిజన గూడాలల్లో 3000 గర్భిణీలకు పోషకాలతో కూడిన మహాలడ్డును 8 నెలల పాటు అందజేశారు. దేశంలోని ఎక్కడా లేని విధంగా అంగన్‌వాడి టీచర్ నెలకు రూ.13,650,అంగన్‌వాడీ హెల్పర్‌కు రూ.7,800మలను గౌరవవేతనంగా ఇస్తున్నారు.

ఖాళీ స్థలం ఎక్కువగా ఉన్న అంగన్‌వాడి కేంద్రాలలో న్యూట్రీ గార్డెన్ పేరిట ఉద్యానవనాలను ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ చేపట్టే కార్యక్రమాలలో ప్రీ-ప్రైమరి విద్యాబోధన కీలక భూమిక పోషిస్తోంది. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి వీలుగా బాల రక్షక్ వాహనాలను ఏర్పాటు చేసి, రెస్క్యూ అపరేషన్స్‌లో వాడటం జరుగుతుంది. రక్షక భవనాలను ఏర్పాటు చేసి ఒకే గొడుగు కింద బాలల రక్షణ చర్యలు చేపడుతున్నారు. గృహహింస,వేధింపులు,దాడులు,ప్రమాదాలకు గురైన మహిళకు తక్షణ వైద్యం,న్యాయం, ఆర్థిక సాయం అందించే లక్ష్యంతో వన్ స్టాప్ సెంటర్ 'సః'ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సః కేంద్రంలో మహిళకు 5 రోజుల పాటు అత్యవసర ఆశ్రయం కూడా కల్పిస్తారు. ప్రత్యేకంగా మహిళా ప్రయాణీకుల రక్షణ కోసం ప్రభుత్వం 16 షీ టాక్సీలను ప్రవేశపెట్టింది. 16 మంది మహిళా డ్రైవర్స్ ఈ టాక్సీలను నడుపుతూ మహిళా ప్రయాణీకులకు రక్షణగా ఉంటున్నారు. షీ టాక్సీలను 35శాతం సబ్సిడీతో ప్రభుత్వం అందిస్తోంది. దేశంలోనే మొట్టమొదటిసారిగా ప్రభుత్వం మహిళల కోసం మోటార్ డ్రైవింగ్ స్కూల్‌ను రూ.49లక్షలు వెచ్చించి స్థాపించింది. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం బ్యాంక్ లింకేజీ ద్వారా వారికి రుణాలను విరివిగా ఇచ్చేలా చర్యలు చేపట్టింది. 2014-15 సంవత్సరంలో బ్యాంకులు స్వయం సహాయక బృందాలకు రూ.3,738.67 కోట్ల రుణాలు ఇవ్వగా, 2022-23 నాటికి అది రూ.12,722.14 కోట్లకు చేరుకుంది. స్వయం సహాయక బృందాల సభ్యులు సంస్థల ఆర్థిక లావాదేవీలను నమోదు చేసేందుకు మొబైల్ అకౌంటింగ్ యాప్‌ను కూడా రూపొందించారు.

తెలంగాణ ప్రభుత్వం
పర్యవేక్షక అధికారి కార్యాలయం, సాగునీటి పారుదల శాఖ, కామారెడ్డి జిల్లా
టెండరు ప్రకటన
1) టెండర్ నోటీసు నంబర్: 14 (3వ పిలుపు)/SE/IC/KMR/2023-24, తేది: 09.06.2023 రూ.30.56 లక్షలకు, టెండర్ నోటీసు నంబర్: 15 (2వ పిలుపు)/SE/IC/KMR/2023-24, తేది: 09.06.2023 రూ.8.71 లక్షలకు & టెండర్ నోటీసు నంబర్: 16 (2వ పిలుపు)/SE/IC/KMR/2023-24, తేది: 09.06.2023 రూ.38.86 లక్షలకు మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ (ఓ & ఎమ్) పనులకు లభ్యమగు తేది: 12.06.2023 ఉ.11.00 గం. నుండి 19.06.2023 సా.5.00 గం. వరకు టెండర్ ఆహ్వానించనైనది. మిగతా వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ https://tender.telangana.gov.in లో చూడగలరు.
సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్, కామారెడ్డి
DIPR.No.3068-PP/CL/Advt/1/2023-24, తేది: 12.06.2023

# రవితేజ మూవీ టైటిల్ 'ఈగల్'

మాస్ మహారాజా రవితేజ, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాణంలో రూపొందించిన ధమాకాతో తన కెరీర్‌లో బిగ్గెస్ట్ సోలోహిట్ అందుకున్నారు.. దర్శకుడిగా మారిన కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో చేయబోతున్న మాసివ్ ప్రాజెక్టు కోసం రవితేజ పీపుల్ మీడియా ఫ్యాక్టర్ ప్రొడక్షన్ హౌస్‌తో మళ్లీ కలిసి పనిచేస్తున్నారు. మేకర్స్ తాజాగా సోమవారం టైటిల్ ను ప్రకటించారు.. చాలా ఆసక్తికరంగా ఉంది. రవితేజ మోస్ట్ వాంటెడ్ పెయింటర్. అతన్ని పట్టుకోవటానికి రా ఏజెన్సీ వెతుకుతూ ఉంటుంది. ఇంతో ఓ వ్యక్తి అతను పత్తిని పండించే రైతు అని చెబుతాడు.. తనకి



ఇంకొన్ని అవతారాలు కూడ ఉన్నాయి. చివరగా రవితేజ ఒక సరస్సు వద్ద నిలబడి పాక్షికంగా తన ముఖాన్ని చూపిస్తారు. ఈ తర్వాత ఈగల్ అనే టైటిల్‌ను రివీల్ చేశారు.. ఇందులో అనుపమ పరమేశ్వరన్, నవదీప్, మధుబాల వంటి తారాగణం కూడ కన్పించారు.కావ్యా భాస్కర్ మరో కథానాయిక.. విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. కార్తీక్ ఘట్టమనేని రచన, దర్శకత్వం వహించారు. ఈచిత్రానికి మణిబాబు కరణంతోపాటు దర్శకుడు స్వయంగా స్క్రిప్టును రాశారు. టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిబొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. ఈగల్ మూవీని 2024 సంక్రాంతికి విడుదలచేయనున్నట్టు మేకర్స్ ప్రకటించారు.

# శ్రీవిష్ణు 'సామజవరగమన'



హీరో శ్రీవిష్ణు 'సామజవరగమన' తో హిలేరియస్ ఎంటర్‌టైనర్ అందించటానికి రెడీ అయ్యారు. రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించారు. హాస్య మూవీస్ పతాకంపై ఏకే ఎంటర్‌టైన్ మెంట్స్‌తో కలిసి రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ఈచిత్రం టీజర్, ఇతర ప్రమో షన్స్‌కు మంచి స్పందన వస్తోంది. అనిల్ సుంకర సమర్పి స్తున్నారు. ఈచిత్రంలో శ్రీవిష్ణు సరసన రెబా మోనికా జాన్ హీరోయిన్‌గా నటిస్తోంది. సోమవారం మేకర్స్ ఆకట్టుకునే పోస్టర్ ద్వారా రిలీజ్ డేట్‌ను ప్రకటించారు.. జూన్ 29న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.. గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు. ఫస్ట్ సింగిల్స్ మ్యూజిక్ లవర్స్‌ను ఆకట్టుకుంది.

# 'వేటాడతా' మూవీ ప్రారంభం

అంకయ్య ఆర్ట్‌క్రియేషన్స్ పతాకంపై అనిత మూవీస్ సమర్పణలో అరుణ్, సృజనలను హీరోహీరోయిన్లుగా పరిచయం చేస్తూ సురేష్‌రెడ్డి దర్శకత్వంలో అంకయ్య ఎం నిర్మిస్తున్న చిత్రం 'వేటాడతా'.. ఈచిత్రం ప్రారంభోత్సవం ప్రసాద్ ల్యాబ్స్‌లోజరిగింది.. ప్రముఖ నిర్మాత రామసత్యనారాయణ కెమెరా స్విచ్చాన్ చేశారు.. నాగులపల్లి పద్మిని స్క్రిప్టును అందించారు.



నిర్మాత మాట్లాడుతూ, మా బ్యానర్‌లో మాయా మహల్ మొదటి చిత్రం అన్నారు. మరో రెండు చిత్రాలకు సంబంధించి పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయన్నారు. మా అబ్బాయి అరుణ్‌ను హీరోగా పరిచయం చేస్తూ నాలుగతోసినిమాగా వేటాడతా చిత్రాన్ని నిర్మిస్తున్నట్టు తెలిపారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలపై సినిమా ఉంటుందన్నారు. ఇందులో తాను కూడ టైటిల్ రోల్ చేస్తున్నానని అన్నారు. దర్శకుడు సురేష్‌రెడ్డి మాట్లాడుతూ, బరి సినిమా తనకు దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చిందన్నారు. ఈచిత్రం నాకు రెండో చిత్రం అన్నారు. సస్పెన్స్, మిస్టరీతో రూపొందుతుందన్నారు. ఈనెలాఖరులో షెడ్యూల్ ప్రారంభిస్తామన్నారు. అరకు, నంద్యాల, హైదరాబాద్ ప్రాంతాల్లో షూటింగ్‌కు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో హీరోయిన్ సృజన, హీరో అరుణ్ తదితరులు మాట్లాడారు.




# ప్రేక్షక దేవుళ్లు ఇచ్చిన తీర్పు..రియల్ బ్లాక్‌బస్టర్

బిగ్‌బాస్ విన్నర్ విజె సన్నీ, సప్తగిరి హీరోలుగా డైమండ్ రత్నబాబు దర్శకత్వంలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం అన్‌స్టాపబుల్... నక్షత్ర, ఆక్సా ఖాన్ హీరోయిన్లుగా నటించారు. ఏ2బి ఇండియా ప్రొడక్షన్ బ్యానర్‌పై నిర్మాత రజిత్‌రావు గ్రాండ్‌గా నిర్మించారు. ఈనెల 9న ఈచిత్రం విడుదలైన సూపర్‌బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది.. ఈసందర్భంగా యూనిట్ సక్సెస్‌మీట్



నిర్వహించింది.. హీరో సన్నీమాట్లాడారు.. ఈచిత్రాన్ని చూసిన ప్రేక్షకులు సినిమా బాగుందని అన్నారని అన్నారు. సినిమాను ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. కొన్ని రివ్వ్యూల్లో భిన్నాభిప్రాయాలు వచ్చాయని, అయితే ఎవరి అభిప్రాయం వారిది అని అన్నారు. సినిమా చూసిన ప్రతిఒక్కరూ బాగుందని చెప్పటం ఆనందంగా ఉందన్నారు. దర్శకుడు డైమండ్ రత్నబాబు మాట్లాడుతూ, ఈచిత్రాన్ని ప్రేక్షకులు మెచ్చుకోవటం ఆనందంగా ఉందన్నారు.. హాయిగా నవ్విం చాలనే ఉద్దేశ్యంతో ఈసినిమా చేశానని అన్నారు. ప్రేక్షక దేవుళ్లు ఇచ్చిన తీర్పు రియల్ బ్లాక్‌బస్టర్ అన్నారు. ఇకపై అన్నీ నవ్వించే సినిమాలే చేస్తానని అన్నారు. కార్యక్రమంలో ఆక్సా ఖాన్, నిర్మాత రజిత్‌రావు తదితరులు మాట్లాడారు.

# గోపీచంద్ తాజా చిత్రం టైటిల్ 'భీమా'



మాచో హీరో గోపీచంద్ తన 31వ చిత్రం కోసం ప్రముఖ కన్నడ దర్శకుడు ఎ.హర్షతో చేతులు కలిపారు. యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈచిత్రాన్ని సక్సెస్‌ఫుల్ బ్యానర్ శ్రీ సత్యసాయి ఆర్ట్స్ ప్రొడక్షన్ నెం14గా నిర్మాత కెకె రాధామోహన్ నిర్మిస్తున్నారు. గోపీచంద్ పుట్టినరోజు సందర్భంగా చిత్ర నిర్మాతలు సినిమా టైటిల్‌ను ప్రకటించారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను కూడ లాంచ్ చేశారు. ఈచిత్రానికి భీమా అనే టైటిల్‌ను ప్రకటించారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో గోపీచంద్ ఫెరోషియస్ పోలీసు అధికారిగా ఇంటెన్స్ రోల్‌లో కన్పించా రు.. ఫస్ట్‌లుక్ గోపీచంద్ ఆవేశ పూరితంగా చూస్తే రగ్డ్ లుక్‌లో కన్పించారు. బ్యాగ్రౌండ్‌లో ఒక ఎద్దును కూడ మనం చూడ వచ్చు.. కన్నడలో మంచి చిత్రాలను అందించిన హర్షఈచిత్రంతో తెలుగులోకి ఎంట్రీ ఇస్తున్నారు. కుటుంబ భావోద్వేగాలు, ఇతర అంశాలతో కూడిన భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా భీమా చిత్రం రాబోతోంది. షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో జరుగుతోంది. హీరోయిన్, ఇతర వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.

# 'కోడ్ రామాయణ' ఫస్ట్‌లుక్

సాద అరుణ స్టూడియోస్ పతాకంపై ద్రవిడ భూమి యొక్క ఆత్మగౌరవ నినాదంతో పాపులర్ రైటర్ సౌద అరుణ స్వీయ దర్శకత్వంలో నిర్మించిన చిత్రం కోడ్ రామాయణ... ఈచిత్రం టైటిల్ అనౌన్స్‌మెంట్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా బౌద్ధ బిక్షువు బంతెషీల్ రక్షిత్ , ప్రముఖ రచయిత్రి లలిత చేతులమీదుగా కోడ్ రామాయణ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో దుర్వాసుడు పాత్రలో నటించిన భరద్వాజ, చిత్ర దర్శకులు సౌద అరుణ్ మాట్లాడుతూ, కోడ్ రామాయణ మొదటి భాగం నామకరణ బాలసాలకు వచ్చిన పెద్దలకు ధన్యవాదాలు అన్నారు. ఇపుడు సంగీత సాహిత్యాలతతో వర్ధిల్లిన గడ్డే ద్రవిడ భూమి ఈ గడ్డపై పుట్టిన మేం జైశ్రీరావణ అని స్మరించుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు. ద్రవిడ భూమి ఆత్మగౌరవం అనే నినాదంతో ద్రవిడ భూమి యొక్క గొప్పతనాన్ని ప్రపంచం మరింత అర్ధంచేసుకోవటానికి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నామని అన్నారు. తప్పకుండా ఎవ్వరినీ వ్యతిరేకించటానికి ఈ సినిమాను తీయటం లేదని అన్నారు. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామన్నారు.



# 'వీరసింహారెడ్డి' 100 రోజుల వేడుక

నటసింహ నందమూరి బాలకృష్ణ 107వ చిత్రం 'వీరసింహారెడ్డి'.. 100 రోజులు పూర్తిచేసుకుంది. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించింది.. ఈమాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భారీ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. బాలకృష్ణ పుట్టినరోజుప సందర్భంగా వీరసింహారెడ్డి 100




రోజుల వేడుకను ఘనంగా నిర్వహించారు. యూనిట్‌కు 100 రోజుల షీల్డ్‌లను అందజేశారు. డిస్ట్రిబ్యూటర్స్ కూడ షీల్డ్‌లను అందించారు. అనిల్‌రావిపూడి, బాబీ, హరీష్ శంకర్, శివ నిర్వాణ, బుచ్చిబాబు, సితార నాగవంశీ, సాహు గారపాటి, హరీష్ పెద్ది తదితరులు పాల్గొన్నారు.

# ప్రేక్షకులకు ధన్యవాదాలు: 'విమానం' సక్సెస్‌మీట్‌లో సముద్రఖని

సముద్రఖని, మాస్టర్ ధ్రువన్, అనసూయ, రాహుల్ రామకృష్ణ ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం విమానం.. ఈనెల 9న విడుదలైంది.. తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్ హిట్‌ను అందుకుంది. శివ ప్రసాద్ యానాల దర్శకత్వం వహించారు. జీస్టూడియోస్, కిరణ్ కొర్రపాటి క్రియేటివ్ వర్క్స్ ఈచిత్రాన్నినిర్మించారు. తాజాగా సక్సెస్‌మీట్‌ను యూనిట్ నిర్వహించింది. సముద్రఖని మాట్లాడుతూ, ఒక మంచి సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తే వాళ్లే ఆ సినిమాను భుజాలపై మోస్తారు అని చెప్పటానికి విమానం ఉదాహరణ అన్నారు.. ఇది చాలా సార్లు ప్రూవ్ అయ్యిందన్నారు. మరోసారి విమానంతో ప్రూవ్ అయ్యిందన్నారు. జీస్టూడియోస్



వారికి ధన్యవాదాలు అన్నారు. దర్శకుడు శివప్రసాద్‌గారికి కంగ్రాట్స్ అన్నారు.. విమానం రిలీజ్ తర్వాత థియేటర్స్ సంఖ్య పెరిగాయని జీస్టూడియోస్ నిమ్మకాయల ప్రసాద్‌గారు ఫోన్‌చేసి చెప్పారన్నారు. నిర్మాత కిరణ్ కొర్రపాటి మాట్లాడుతూ, సినిమాకు వస్తున్న ఆదరణ చూస్తుంటే చాలా ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి ఎమోషనల్ మూవీ అదరుగా వస్తుందన్నారు. ఇలాంటి సినిమాలను ఆదరిస్తే ఇండస్ట్రీలో కొత్త దర్శకులకు ఇంకా మంచి ఉత్సాహం వస్తుందన్నారు. మా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ హనుమంతరావుగారికి థాంక్స్ అన్నారు. జీస్టూడియోస్ నిమ్మకాయల ప్రసాద్‌గారు మంచి కథలను ఎంపిక చేసుకుని నడిపించారన్నారు. కార్యక్రమంలో ధన్‌రాజ్,రైటర్ హను , సినిమాటోగ్రాఫర్ వివేక్, సంగీత దర్శకుడు చరణ్ అర్జున్, దర్శకుడు శివప్రసాద్ యానాల, మాస్టర్ ధ్రువన్, అనసూయ భరద్వాజ్ మాట్లాడారు.

# నిఖిల్ సిద్ధార్థ్ 'స్పై' పాట హల్‌చల్

యంగ్ టాలెంటెడ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ కార్తికేయ2 వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత పాన్‌ఇండియా స్టార్‌గా ఎదిగి ఇపుడు వరుస సినిమాలతో పాన్‌ఇండియా ప్రేక్షకులను అలరిస్తున్నారు.. ఈ తరుణంలో గ్యారీ పిహెచ్ దర్శకత్వంలో సిద్ధార్థ్ హీరోగా నటిస్తున్న చిత్రం స్పై... ఈడి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కె.రాజశేఖరరెడ్డి నిర్మాతగా సుభాష్ చంద్రబోస్ సీక్రెట్ స్టోరీ, డెత్ మిస్టరీ ఆధారంగా తెరకెక్కుతోంది.. ఈచిత్రం నుంచి మొదటి పాటను విడుదల చేశారు.. జూమ్ జూమ్ అంటే సాగే ఈపాట నికుల్ సిద్ధార్థ్ , ఐశ్వర్యమీనన్ మధ్య వచ్చే లవ్



రొమాంటిక్ సాంగ్. అనురాగ్ కులకర్ణి, రమ్య బేహారా పాడారు.. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందించారు.. అలాగే శ్రీచరణ్ పాకాల స్పై సినిమాకు సంగీతం అందిస్తున్నారు. ఈపాట ప్రస్తు తం కుర్రకారు గుండెలను మీటుతూ సోషల్‌మీడియాలో సంచలనం సృష్టిస్తోంది.. భారతదేశ అత్యుత్తమమైన రహస్య కథను చరిత్రలో నిలిచిపోయే స్పై థ్రిల్లర్ చిత్రంగా స్పై చిత్రం రూపొందు తోంది.. తెలుగు, హిందీ, తమిళ, మాలయాళ, కన్నడ భాషల్లో జూన్ 29న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది..

# మర్దన చేస్తే మెరిసిపోతుంది..



కాలం ఏదైనా, కారణాలు ఎన్ని చెప్పినా నిత్యం ఒత్తిడి విసిరే సవాళ్లు ఉక్కిరిబిక్కిరి చేస్తూనే ఉంటాయి. ఈ పరిస్థితికి చెక్ చెప్పి సాంత్వన పొందేందుకు మర్దన ఎంతో మేలు చేస్తుంది. అంటారు సౌందర్య నిపుణలు,

- లావెండర్, మల్లె, గులాబీ వంటి పూల పరిమాళాల్లో సాంత్వననిచ్చే సుగుణాలెన్నో ఉన్నాయట. మరి ఇంకేం. అలాంటి పూల సుగంధాల నూనెల్లో మీకు నచ్చినదాన్ని ఎంచుకుని పావు కప్పు బాదం నూనెలో ఓ రెండు చుక్కల ఈ సువాసన తైలాన్ని కలిపి ఒంటికి రాసి మర్దనా చేయండి. ఒంట్లో రక్త ప్రసరణ చక్కగా జరుగుతుంది. మేను వనెనీనుతుంది.
- కొబ్బరినూనె వేడి చేసి దానికి కాస్త తేనె, చిటికెడు కర్పూరం పొడిచేసికలపండి. ఈ మిశ్రమాన్ని ఒంటికి రాసి మృదువుగా మర్దన చేయండి. ఇది ఒంటి మీద ఉన్న మురికిని శుభ్రపరుస్తుంది. ఇలా కనీసం ఆరంలో రెండు సార్లైనా చేస్తుంటే ఒత్తిడీ పరారవుతుంది. ❑

# ఆమెకు వెసులుబాటు..

**అప్పటిదాకా ఎంతటి పోటీనైనా తట్టుకొని నిలదొక్కుకునే అమ్మాయి. అమ్మవగానే.. ఆలోచనలో పడుతుంది. తన సమయం పిల్లలకే ఇవ్వాలనుకుంటుంది. అందుకే కెరియరా, కడుపున పుట్టినవారా అన్న పరిస్థితి వస్తే ఉద్యోగాన్నే వదులుకుంటుంది. అది అర్థం చేసుకున్న కొన్ని సంస్థలు ,, అమ్మకు తోడుగా నిలుస్తున్నాయిలా..**

ఉపి సంస్థా 26 వారాలు లేదా ఆరు నెలలు తప్పనిసరి మాతృత్వ సెలవులు ఇస్తున్నాయి. అవి కాకుండా.

**అబాట్..** గర్భిణులకు 'హ్యాపీ ఫీట్ ప్రోగ్రామ్ నిర్వహిస్తోంది. దీని ద్వారా గర్భిణులైన తమ ఉద్యోగినులు తల్లి అయ్యేవరకు అవసరమైన నిపుణుల సాయాన్ని అందిస్తోంది.

**ఆక్సెంచర్..** ఇంటరాక్టివ్ పేరెంటింగ్ వర్క్‌షాప్స్, ప్రీ అండ్ పోస్ట్ మెటర్నిటీ కౌన్సెలింగ్ సెషన్స్ వంటివి నిర్వహిస్తోంది. అవసరమైతే ఇంక నుంచి లేదా నచ్చిన వేళల్లో పనిచేసే వీలుకల్పిస్తోంది ప్రసూతి సెలవులు మగిశాక ఏడాదిపాటు నచ్చినచోటు నుంచి పనిచేయొచ్చు. పిల్లలతో గడపడానికీ, వాళ్లతో సెలవులు ప్లాన్ చేసుకోవడానికీ, అనారోగ్యాల సమయంలో ఇలా భిన్న అవసరాలకోసం 9 పెయిడ్ లీవ్స్‌నీ అందిస్తోంది.

**డెలాయిట్...** 'డీమామ్' ద్వారా ప్రసవం తర్వాతకెరియర్ గాడిలో పడటానికి అవసరమైన శిక్షనిస్తారు. కాబోయే అమ్మలకు ప్రసవానికి ముందు, తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తారు. అవసరమైతే ఇంటి నుంచి లేదా నచ్చిన వేళల్లో పనిచేసే వీలు కల్పిస్తోంది. ప్రసూతి సెలవులు



ముగిశాక ఏడాదిపాటు నచ్చినచోటు నుంచి పనిచేయొచ్చు. పిల్లలతో గడపడానికీ, వాళ్లతో సెలవులు ప్లాన్ చేసుకోవడానికీ, అనారోగ్యాల సమయంలో ఇలా భిన్న అవసరాలకోసం 9 పెయిడ్ లివ్స్‌నీ అందిస్తోంది.

**డెలాయిట్..** 'డీమామ్' ద్వారా ప్రసవం తర్వాత కెరియర్ గాడిలో పడటానికి అవసరమైన శిక్షణిస్తారు. కాబోయే అమ్మలు ప్రసవానికి ముందు, తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తారు. అవసరమైతే భర్తపై అధికారికీ కౌన్సెలింగ్ ఇస్తారంట. ప్రసవానికి ముందు, తర్వాత నచ్చినవేళల్లో, ఇంటి నుంచి పనిచేసే వీలు కల్పిస్తున్నారు. సంస్థలో పేరెంట్ నెట్‌వర్కింగ్, పిల్లల పెంపకం, ప్రత్యేక అవసారాలు, కొత్త బాధ్యతలో ఇమడటానికి అవసరమైన శిక్షణ సహా అన్ని రకాల సాయమూ అందుతుందట.

**ఆమెజాన్ :** ర్యాంప్ బ్యాక్ ప్రోగ్రామ్ ద్వారా నచ్నిన వేళ్లల్లో లేదా ఎనిమిది వారాలు కొన్ని గంటలే పనిచేసే వీలు కల్పిస్తోంది.

**ఐసిఐసిఐ :** వర్క్‌హోమ్ పేరుతో ఏడాదిపాటు ఇంట్లోంచి పనిచేసే అవకాశమిస్తున్నారు. మహిళలు పనిరీత్యా వేరే ప్రాంతాలకు వెళ్లాల్సొస్తే పిల్లల్నీ వెంట తీసుకెళ్లనివ్వడమే కాదు.. ఖర్చూ సంస్థే భరిస్తుందట.

**బైజూస్ :** ప్రసూతిసెలవులతోపాటు అవసరమైతే అదనంగా జీతం లేకుండా 13 వారాల లీవు తీసుకోవచ్చు. మహిళలకు నచ్చిన వేళల్లో పనిచేసే వీలూ కల్పిస్తున్నారు. తిరిగి విధుల్లో చేరినవారికి మెంటార్‌షిప్ ప్రోగ్రామ్‌లూ నిర్వహిస్తున్నారు.

ఐబిఎం, జెపి మోర్గాన్, ఎర్నెస్ట్ అండ్ యంగ్ వంటి సంస్థలెనోవీ.. కొత్త అమ్మ ఈ అదనపు బాధ్యతలతో ఉద్యోగానికి దూరం అవొద్దు. ఆఫీసు పని మరింత భారం కావొద్దన్న ఉద్దేశంతో పని విషయంలో వెసులుబాటు కల్పిస్తున్నాయి. మరికొన్ని సంస్థ ఆరోగ్యమైన ఆహారం, విశ్రాంతి గదులు, మసాజ్ మానసిక నిపుణులతో కౌన్సెలింగ్, కెరియర్‌లో వెనకబడిపోకుండా మెంటరింగ్ వంటిసౌకర్యాలనూ కల్పిస్తున్నాయి. ❑

# దేశంకోసం నా వంతుగా..



కుటుంబ నిర్వహణ నిమిత్తం మన ఆదాయ వ్యయాల్ని బట్టి ఒక బడ్జెట్‌ను రూపొందించుకోవడం సహజమే. అదే విధంగా స్థానిక ప్రభుత్వాలు, మున్సిపాలిటీల వంటి పాలనా వ్యవస్థలు వివిధ మౌలిక సదుపాయాల కల్పన/ అభివృద్ధి కోసం ఏటా ఒక ప్రణాళికను రూపొందించుకుంటాయి. నిర్దేశిత లక్ష్యాలు, పురోగతికి సంబంధించి ప్రత్యేక నివేదికలు కూడా రూపొందిస్తుంటాయి. అయితే ఈ నివేదికల్ని సంబంధిత వెబ్‌సైట్లలో పొందుపరిచినా.. ఆయా డాక్యుమెంట్లు కొన్ని సందర్భాలలో అవసరమైన వారికి అందుబాటులో ఉండకపోవచ్చు. స్వీయానుభవంతో ఈ సమస్యను గుర్తించారు హైదరాబాద్‌కు చెందిన సుబ్బలక్ష్మీ కృష్ణమూర్తి. ఈ క్రమంలోనే పట్టణ పాలనకు సంబంధించిన సమాచారాన్ని సరళంగా, విశ్లేషణాత్మకంగా అందించాలన్న లక్ష్యంతో ఓ ఆన్‌లైన్ వేదికను ప్రారంభించారామె. ఈ క్రమంలోనే జిహెచ్ఎంసితో పాటు దేశవ్యాప్తంగా ఉన్న వివిధ మున్సిపాలిటీల సమాచారమంతా ఒకే వేదిక పైకి తీసుకొచ్చారు. పౌర సమస్యలపై తనకున్న ఆసక్తే ఈ విభిన్న వ్యాపారాంశాన్ని ఎంచుకునేలా చేసిందంటోన్న సుబ్బలక్ష్మి.. క్రెడిట్ రేటింగ్ ఎక్స్‌పర్ట్ నుంచి వ్యాపారవేత్తగా మారే క్రమంలో తనకెదురైన అనుభవాల్ని తెలుసుకుందాం...

నేను పుట్టిపెరిగిందంతా చెన్నైలోనే పెళ్లయ్యాక హైదరాబాద్‌లో స్థిరపడ్డా. నాన్న వాజ్‌పేయి మంత్రివర్గంలో కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా పనిచేశారు. చిన్నతనం నుంచి అన్ని విషయాల్లో నాన్ననే స్ఫూర్తిగా తీసుకుంటూ పెరిగా. ఛార్టర్డ్ అకౌంటెన్సీ, కాస్ట్ అకౌంటెన్సీ పూర్తిచేశాక.. జర్నలిజంలో పిజి డిప్లొమా చదివాను.

**దేశంకోసం.. నా వంతుగా..** చదువు పూర్తయ్యాక ప్రముఖ క్రెడిట్ రేటింగ్ సంస్థ క్రిసిల్‌లో ఉద్యోగమొచ్చింది. అందులోని 'పబ్లిక్ ఫైనాన్స్-ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రేటింగ్స్ విభాగానికి హెడ్‌గా వ్యవహరించా. ఈ క్రమంలోనే క్రెడిట్ రేటింగ్ నిపుణురాలిగా పేరు గడించాను. ప్రస్తుతం 'ఛార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియాలో సభ్యురాలిగా కొనసాగుతున్నా. ప్రతి ఒక్కరిలోనూ ప్రత్యేకమైన నైపుణ్యాలుంటాయి. వాటిని దేశ సేవ కోసం వినియోగించుకోవాలని నాన్న ఎప్పుడూ చెబుతుండేవారు. దీనికి తోడు నాకు ముందు నుంచీ పౌర సమస్యలపై ఆసక్తి ఎక్కువ! ఈ మక్కువతోనే సమయం దొరికినప్పుడల్లా ఈ విషయాల గురించి నాన్నతో ఎక్కువగా చర్చించేదాన్ని. ఇక నాన్న పోయాక సమాజానికి నా వంతుగా ఏదైనా చేయాలన్న పట్టుదల పెరిగింది. ఈ ఆలోచనతోనే దేశవ్యాప్తంగా ఉన్న మున్సిపాలిటీలకు సంబంధించిన సమాచారాన్ని ఓ వేదిక పైకి తీసుకురావాలనుకున్నా. ప్రత్యేకించి మున్సిపల్ బాండ్ మార్కెట్స్ రంగంలో సేవలందించాలని ఆశించా. మున్సిపాలిటీలకు సంబంధించిన సమాచారమే ఎందుకంటే. ఆ సమయంలో ఆయా మున్సిపాలిటీలకు చెందిన వెబ్‌సైట్లలో సంబంధిత పత్రాలు, బడ్జెట్ ప్రతుల్ని అనుసంధానించినా.. అవి ఓపెన్ కాకపోవడం, అందుబాటులో లేకపోవడం.. వంటి సమస్యల్ని స్వీయానుభవంతో గుర్తించా. దీనికి పరిష్కారంగా 2010లో పబ్లిక్ ఫైనాన్స్ ఇండియా పేరుతో ఓ వెబ్‌సైట్‌ను రూపొందించి. తొలి దశలో ఈ మున్సిపల్ డాక్యుమెంట్స్‌ని యథావిధిగా ఓ లైబ్రరీలో అందుబాటులో ఉంచాం.

**సరళంగా, విశ్లేషణాత్మకంగా...** ఆ తర్వాత కొన్నేళ్లకు ఈ మున్సిపల్ డాక్యుమెంట్లను ఎక్సెల్ స్ప్రెడ్‌షీట్లుగా మార్పు చేసి అందించాం. అయితే వీటి వినియోగం తక్కువని గ్రహించిన మేము. ఈ సమాచారాన్ని మరింత సరళీకరిస్తూ విశ్లేషిస్తూ డేటాబేస్ రూపంలో ఆన్‌లైన్ వేదిక పైకి తీసుకొచ్చాం. సాధారణంగా ఆయా రాష్ట్రల మున్సిపాలిటీలకు సంబంధించిన సమాచారం, రిపోర్టులు స్థానిక భాషలోనే అందుబాటులో ఉంటాయి. వీటన్నింటినీ ఇంగ్లీష్‌లోకి తర్జుమా చేసే క్రమంలో పలు సవాళ్లను ఎదుర్కొన్నాం. ఇక సందేహాల నివృత్తి, సమాచారాన్ని సులభంగా పోల్చుకోవడానికి వీలుగా ప్రత్యేకమైన సాఫ్ట్‌వేర్‌ను రూపొందించుకున్నాం. సీడ్ ఫండింగ్ సమకూర్చుకుని 2021లో మున్సిపాలిటీలపై డేటా టెక్‌ను ప్రారంభించాం. మున్సిపాలిటీలకు సంబంధించిన వివిధ రిపోర్టులు, బడ్జెట్ ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్లు, వివిధ ప్రాజెక్టులు, బాండ్ ఆఫర్ డాక్యుమెంట్లు, కాగ్ ఆడిట్ నివేదికలు.. మొదలైన వాటి నుంచి సమాచారాన్ని సేకరించి ఈ ఆన్‌లైన్ వేదికగా సరళంగా, విశ్లేషణాత్మకంగా అందించే ప్రయత్నం చేస్తున్నాం.

అంతర్జాలంతో పాటు సమాచారం హక్కు చట్టం స్ఫూర్తితో మున్సిపల్ కార్పొరేషన్స్‌కు లేఖలు రాయడం, నెట్‌వర్కింగ్.. వంటి వర్గాల ద్వారా వీటికి సంబంధించిన సమాచారాన్ని సేకరించి, అందుబాటులో ఉంచుతున్నాం. ఈ సమాచారాన్ని ఆర్థిక రంగ సంస్థలు, కన్సల్టింట్ సంస్థలు, దీసెర్చ్ స్కాలర్స్, మున్సిపల్ కార్పొరేషన్లతో వివిధ లావాదేవీలు నిర్వహించే సప్లయర్లు వంటిప్రభుత్వ, ప్రైవేటు రంగ సంస్థలు ఉపయోగించుకోవచ్చు.వీని కోసం ఆయా అంశాల్లో నిపుణులైన సిబ్బంది మా సంస్థ తరపున వివిధ ప్రాంతాల నుంచి పని చేస్తున్నారు. వీరిలో 80 శాతం మంది మహిళలే. విశ్లేషణ నైపుణ్యాలు మహిళలకే అధికంగా ఉంటాయని నేను భావిస్తా. అందుకే సిబ్బంది నియామకంలో వీరికే ప్రాధాన్యమిస్తున్నా. భవిష్యత్తులో ఇలా ! ప్రస్తుతం మునిపై డేటా టెక్ వేదికగా వివిధ మున్సిపాలిటీలకు సంబంధించిన వివిధ సమాచార పత్రాలు (సుమారు 4700లకు పైగా) అందుబాటులో ఉన్నాయి. మున్సిపాలిటీలకు సంబంధించిన ఆర్థిక సమాచారాన్ని అత్యంత విశ్వసనీయంగా అందించడమే లక్ష్యంగా భవిష్యత్తులో ఈ వేదికను తీర్చిదిద్దాలనుకుంటున్నా. ఇక వీహబ్ సహకారంతో మా బిజినెస్ నెట్‌వర్క్‌ను విస్తరించుకోగలిగాం. మా సేవలకు గుర్తింపుగా యూఎస్ ఎండియా బిజినెస్ కౌన్సిల్ స్టార్టప్ పిచ్ పోటీలోనూ గెలుపొందాం. సబ్‌స్క్రిప్షన్స్, రీసెర్చ్ సపోర్ట్ సేవల ద్వారా వ్యాపారాన్ని మరింత విస్తరించడానికి ప్రయత్నిస్తున్నా. దేశవ్యాప్తంగా వివిధ మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి సుమారు 10 సంవత్సరాల డేటా మా వద్ద అందుబాటులో ఉంది. మున్సిపల్ బాండ్ మార్కెట్లు వృద్ధి చెందితే వివిధ నగరాల్లో మౌలికసదుపాయాల కల్పన తక్కువ ఖర్చుతో. మరింత వేగవంతమవుతుంది. ఈ నేపథ్యంలో వివిధ మున్సిపాటిలీలకు సంబంధించి ఆయా క్రెడిట్ మార్కెట్లకు అవసరమయ్యే ఆర్థిక సమాచారాన్ని అత్యంత విశ్వసనీయమైన రీతిలో అందిచాలన్నదే నా ఆశయం.

**ఆ భయాన్నీ జయిస్తేనే...** భార్యాభర్తలిద్దరూ వ్యాపారవేత్తలైతే.. అందులోని లాభనష్టాల ప్రభావం ఇంటి బాధ్యతలు, తమ అనుబంధం పైనా పడుతుందంటారు. అయితే ఆ సమస్య రాకుండా మేం జాగ్రత్తపడుతున్నాం. ప్రస్తుతం నేను వ్యాపారంలో నిలదొక్కుకోగలిగానంటే మావారి ప్రోత్సాహం ఎంతో! ఇంటి పనులైనా, కెరీరైనా.. ప్రాధాన్యతల్ని బట్టి పనుల్ని విభజించుకుంటే ఒత్తిడి లేకండా ముందుకు సగుచు. ఇక వ్యాపారమంటే ప్రతి ఒక్కరిలో ఏదో తెలియని భయముంటుంది. ❑

## చెలి చిట్కా

ఎంత ముచ్చటపడి చేయించుకున్నా.. కప్‌బోర్డులు కొద్ది కాలానికే కళ తప్పినట్లుగా తయారవుతాయి కదా! ఒక గిన్నెలో కొబ్బరి నూనె తీసుకుని, వస్త్ర తో తుడవండి. మళ్లీ కొత్తవాటిలా మెరిసి పోతాయి. ❑

# మొదట్లోనే నిరాశపడకండి..

ఎంతో ప్రేమగా మిద్దె తోటల్ని, బాల్కనీ గార్డెనింగ్‌ని ఏర్పాటు చేసుకొని వాటికి చాలా ఖర్చు చేస్తారు కొందరు. అవి మంచి ఫలితానివ్వకపోతే ఊరికే నిరావకు గురవుతారు. కాస్త వేచి చూస్తే.. అవి ఎదగడానికి కాయలూ, పూలూ రావటానికి ఎంత సమయం పడుతుందో తెలుస్తుంది.

- మొక్క ఎదగకుండా చిన్న ఉండి పూలు లేకపోతే దానికి సూర్యరశ్మి తగలట్లేదని తుర్తుంచుకోండి. తగినంత నీరు అందక పోయినా పూలు, మొగ్గలు ఊరికే రాలిపోతుంటాయి.
- తుమ్మెదలు లేక పారాగసంపర్కం ఆలస్యం అవ్వటం వల్ల కూడా పండ్లు కాయగూరలు ఉండవు. కాబట్టి పెయింట్ బ్రష్‌తో సున్నితంగా పువ్వులన్నింటి లోనూ తడు ముతూ ఉండండి. అలాగే తక్కువ మొగ్గలుఉన్నా అది పోషకలోపమున్న మట్టి వల్ల అని గుర్తించి దాన్ని మారుస్తూ ఉండండి.



- కాయలు తక్కువ పరిమాణంలో ఉంటే ముందుగా సూర్యకాంతిని, మొక్క మొదట్లో ఉన్న తేమని గమనించాలి. పొడిబారే మట్టి అయితే దాన్ని ఎక్కువ సార్లు తడపాలి. అలాగే మన వాతావరణా నికి, ఉష్ణోగ్రతకు సరిపడే కాయల, పండ్ల మొక్కల్నే ఎంచుకోవాలి. ❑

# చిట్టి పిల్లల కళాఖండాలు..


మనలో చాలా మందికి పిల్లల అల్లరే కనిపిస్తుంది. కానీ ఆ కొంటె మాటలూ, కోతిచేష్టల వెనుక మాటలకు అందని మేధ, కొలతల్లో చెప్పలేనంత ఉల్లాసం దాగి ఉంటాయి. పెద్దయ్యేకొద్దీ చోటుచేసుకునే మాయ, మర్మం, మోసం, లౌక్యం లాంటివేమీ తెలియవు. కానీ దుడుకుతనాలు భరించడం దుర్భరమంటారా? ఊహూ.. సూర్యుడి తాపాన్ని సౌర విద్యుత్తుగా మార్చుకున్నట్టు చిన్నారుల అత్యుత్సాహాన్ని సద్వినియోగం చేసుకునే మార్గాల గురించి ఆలోచించమంటున్నా చైల్డ్ సైకాలజిస్టులు. కొన్ని సూచనలు కూడా చేస్తున్నారు అవేంటంటే.



- మీ పెరట్లో లేదా ఇంటి పక్కన పెద్ద రాయి ఉందనుకోండి. అది అడ్డుగా ఉందని భావించొద్దు ఆ రాతిమీద మీ చిన్నారిని ఏదైనా బొమ్మ లేదా ఆబ్‌స్ట్రాక్ట్ చిత్రం చేయమనండి. అంతే దాన్ని సుందర కళా ఖండంలా తీర్చిదిద్దుతారు. ఆ రాత్రిని హాల్లో అమర్చారంతే చక్కటి షోపీస్‌లా అలరించడం ఖాయం.
- ఆనందించే హృదయం ఉండాలే కానీ పిల్లలు గీసే పిచ్చిగీతల్లో కూడా ఆకర్షణ దోబూచులాడుతుంది. కనుక మీ చిన్నారితో గోడ మీద ఏదైనా బొమ్మ వేయమనండి బొమ్మ బాగుండదేమో, గోడ చెడిపోతుందేమో.. లాంటి భయాలుంటే మూలగదిలో ఒక చిన్న భాగాన్ని ఎంపిక చేసుకోండి. పెయింట్ వేశాక కచ్చితంగా మీకు సంతోషం కలుగుతుంది. అవసరమైతే చిన్నచిన్న సలహాలివ్వొచ్చు. హాల్లోనో, డ్రాయింగ్ రూంలోనో గోడ మీద చిత్రం వేయ మనండి ఇలాంటి పిల్లల మనసును వికసింపచేయడమే కాదు, తమ మీద అమానాన్నలు ఉంచిన నమ్మకంతో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది.
- పిల్లలను ఎక్కడికి తీసికెళ్లినా అక్కడ దొరికే ప్రకృతి సహజమైన గచ్చకాయల్లాంటివి సేకరించమని చెప్పండి. ఇలా అలవాటు చేస్తే.. సముద్ర ప్రాంతానికి వెళ్లినప్పుడు రకరకాల, రంగురంగుల గవ్వలూ, ఆల్చిప్పలు, శంఖాలు వంటివి పోగు చేసి దండలు, అలంకరణ వస్తువులు తయారుచేస్తారు. చెట్లు ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో చిత్రమైన ఆకులూ, పూలను సేకరించి, లీఫ్ అండ్ ఫ్లవర్ ఇమేజెస్ రూపొందిస్తారు. ప్రకృతి సోయగాలున్నచోట గువ్వలు సందడి చేస్తాయి. ఆ ప్రాంతాల్లో రంగురంగుల పక్షి ఈకలు సేకరించిన బొకే తయారుచేస్తారు. ఇలాంటి గదుల్లో సర్దితే.. ఆ అందమే వేరప్పా ! ❑


# ఆంజనేయస్వామి ఆరాధన

శ్రీరామభక్తుడైన ఆంజనేయ స్వామి ని స్మరిస్తే సకల భూత, ప్రేత, పిశాచ భయాలు తొలగిపోతాయి. స్వామివారి ఆరాధనలో పంచముఖ ఆంజనేయస్వామి ప్రార్ధనకు విశిష్టత వుంది. శ్రీ హనుమాన్ మాలా మంత్రాన్ని జనిస్తే అన్ని వ్యాధులు, పీడలు తొలగిపోతాయని పరాశర సంహితలోని ఆంజనేయచరిత్ర వివరిస్తోంది. ఐదు ముఖాల తో వుండే స్వామివారి ఒక్కొక్క ముఖానికి ఒక్కో గుణముంది. హనుమాన్ ప్రధానముఖంగా వుంటుంది. ఈ ముఖాన్ని చూస్తే ఇష్టసిద్ధి కలుగుతుంది. నారసింహునికి అభీష్టసిద్ధి, గరుడునికి సమస్త కష్టాలను నాశనం చేసే శక్తి వుంటుంది. కుడివైపు చివరన వుండు వరాహ ముఖం దానప్రపత్తిని ఎడమవైపు చివరన వుండే హయగ్రీవ ముఖం సర్వవిద్యలను కలుగజేస్తాయి. అందుకనే పంచముఖ ఆంజనేయస్వామి దర్శనం అన్ని విధాల శుభమని పురాణాలు చెబుతున్నాయి. తుంగభద్ర నదీతీరంలో స్వామి వారి కోసం తపస్సు ఆచరించిన శ్రీరాఘవేంద్రస్వామికి ఆంజనేయస్వామి పంచముఖ ఆంజనేయులు గా ప్రత్యక్షమైనట్లు తెలుస్తోంది. పంచముఖ హనుమాన్‌కు వున్న పదిచేతుల్లోని ఆయుధాలు భక్తులను సదా రక్షిస్తాయి. నాలుగు దిక్కులతో పాటు పైనుంచి వచ్చేవిపత్తులనుంచి భక్తులను కాపాడేందుకు స్వామి పంచముఖంగా దర్శనమిస్తారు. ❑



ఆధ్యాత్మికం

# కాకర కర్రీ



**కావాలసినవి :**
కాకరకాయలు-అరకేజీ, పచ్చికొబ్బరి తురుము-పావుకేజీ పచ్చిమిర్చి-10(సన్నగా తరగాలి) బెల్లం లేదా బెల్లం పొడి 3 టేబుల్ స్పూన్‌లు. ఉప్పు: టీస్పూన్‌లు, ఉప్పు-టీ స్పూన్ పసుపు-అరటీస్పూన్, కరివేపాకు- 2 రెమ్మలు, నూనె- 5 టేబుల్ స్పూన్‌లు.

**తయారీ :**
కాకరకాయలను శుభ్రంగా కడగాలి,చివరలు తొలగించి కాయను నిలువుగా చీల్చాలి. 2. స్పూన్‌తో కాయలోని గింజలను, మెత్తటి భాగాన్ని తీసేయాలి. కాయపై భాగాలను చిన్న ముక్కలుగా తరగాలి. ఈ ముక్కలను మందపాటి పాత్రలో వేయాలి. అందులో బెల్లం, పచ్చిమిర్చి తరుగు, కొబ్బరి తరుము వేసి (నీరు పోయకుండా) సన్న మంట మీద ఉడికించాలి.

- కొద్దిగా వేడెక్కిన తర్వాత పసుపు, నూనె కూడా వేసి కలిపి మూత పెట్టి ఐదు నిమిషాల సేపు ఉడకనివ్వాలి.
- ఆ తరవాత తరచూ కలుపుతూ ఉడికించాలి.
- అవసరం అనిపిస్తే మరికొద్దిగా నూనె వేయాలి. 5. కరివేపాకు వేసికలిపి మూత పెట్టి మగ్గనివ్వాలి.
- ఈ కేరళ కర్రీ అన్నంలోకి రొట్టెల్లోకి కూడా మంచి కాంబినేషన్. ❑

# నిద్రలోకి జారుకోండిలా..

మన దేశ జనాభాలో 36 శాతం మంది మహిళలు నిద్రలేమి సమస్యలతో బాధపడుతున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. అధిక ఒత్తిడి, ఆందోళనలతో నిద్రకు దూరమై ఎంతో మంది మహిళలు అనారోగ్యాల జారిన పడుతున్నారు. నిద్రలేమి సమస్యల నుంచి బయటపడి ప్రశాంతమైన నిద్రలోకి జారుకునేందుకు సహకరిస్తుందీ పరికరం.

**ఎలా వాడాలి ..**
ఈ మ్యూస్ బ్యాండ్‌ని సాధారణ హెయిర్ బ్యాండ్‌లానే ధరించాలి. స్మార్ట్‌ఫోన్‌తో అనుబసుదానమై పనిచేస్తుందీ పరికరం. యాప్‌లోకి వెళ్లి, నిర్ణీత సమయాన్ని ఎంచుకుని ధ్యానం అనే ఆప్షన్‌లోకి వెళ్తే చాలు. నెమ్మదిగా మనం ధ్యాన్యంలోకి వెళ్లేందుకు సహకరిస్తుంది. అనవసరపు ఆలోచనలు పోగొట్టి, ప్రశాంతంగా నిప్రట్టేట్టు చేస్తుంది.



# హెడ్‌కోచ్ అయి ఉండి సిగ్గు లేదా!

### కోచ్ వ్యాఖ్యలపై గవాస్కర్ ఆగ్రహం





**లండన్:** టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్‌పై క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ ఆగ్రహం వ్యక్తంచేసాడు. డబ్ల్యుటిసి ఫైనల్‌లో భారత్ ఓటమికి చెత్త బ్యాటింగే కారణమని రాహుల్‌ద్రవిడ్ చెప్పడాన్ని గవాస్కర్ తప్పుపట్టాడు. జట్టు ప్రధాన కోచ్ అయి ఉండి ఇంత నిర్లక్ష్యంగా ఎలా మాట్లాడతాడని విమర్శించారు. టీమిండియా వైఫల్యంలో కోచ్‌ద్రవిడ్ పాత్రకూడా ఉందని ఇలా మాట్లాడేందుకు సిగ్గుండాలని గవాస్కర్‌ఘాటుగా స్పందించాడు. టీమిండియా ఓటమికి బ్యాటింగ్ వైఫల్యమే కారణమని, విదేశాల్లో భారత బ్యాటర్ల సగటు తగ్గడం కొత్తేం కాదని, ఇతర జట్ల బ్యాటర్లుకూడా ఇలాగే విఫలం అవుతున్నారని ద్రావిడ్ అన్న సంగతి తెలిసిందే. మ్యాచ్ అనంతరం గంగూలీతో మాట్లాడుతూ ద్రవిడ్ ఓటమికి గల కారణాలు వెల్లడించాడు. గవాస్కర్ ఈ వ్యాఖ్యలపై మండిపడుతూ ఇతర దేశాల బ్యాటర్ల సగటు మనకెందుకు టీమిండియాగురించి మాట్లాడుకుంటున్నామని అన్నారు. భారత్‌లో చెలరేగుతున్న బ్యాటర్లు విదేశాల్లో పరుగులుచేయలేకపోతున్నారని చెప్పడం సిగ్గుచేటని గవాస్కర్ ద్రవిడ్‌కు చురకలువేసాడు. టీమిండియాతాజా ఓటమితో హెడ్‌కోచ్‌తోపాటు డ్రెస్సింగ్‌రూమ్‌లోకూడా మార్పురావాలి. ప్రతి విభాగాన్ని క్షుణ్ణంగా విశ్లేషించాలని, ఎక్కడ విఫలం అయ్యామో గుర్తించి సరిదిద్దాలని గవాస్కర్ సూచించాడు.

# గిల్ ఔట్‌పై అంపైర్ రివ్యూ కరెక్టే

### ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీపాంటింగ్



**లండన్:** ఆస్ట్రేలియాతోజరిగిన ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో భారత్ ఓటమి పాలయిన సంగతి తెలిసిందే. ఈమ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లోశుభ్‌మన్‌గిల్ క్యాచ్‌ఔట్ వివాదస్పదం అయింది. బొలాండ్ వేసిన ఎనిమిదో ఓవర్ మొదటి బంతిని స్లిప్‌లో కామెరూన్‌గ్రీన్ ఎడమవైపు డైవ్‌చేస్తూ ఒంటిచేత్తో క్యాచ్ అందుకున్నాడు. బంతి నేలకు తాకిన తర్వాత గ్రీన్ అందుకున్నట్లు రీప్లేలో స్పష్టంగా కనిపించింది. కానీ థర్డ్ అంపైర్‌కెటిల్‌బరో ఔట్‌గాప్రకటించడంతో గిల్ పెవిలియన్‌కు చేరాడు. ఈక్యాచ్‌గురించి ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీపాంటింగ్ ఐసిసి ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కామెరూన్‌గ్రీన్‌క్యాచ్ అందుకున్నపుడు బంతి నేలను తాకిందని అన్నాడు. ఇదే సమయంలో థర్డ్ అంపైర్ నిర్ణయం కూడా సరైనదేనని అన్నాడు. లైవ్‌లోచూసినపుడు గ్రీన్‌క్యాచ్ సరిగ్గానే అందుకున్నట్లు కనిపించింద.ఇ కానీ మే అన్నీ రీప్లేలు చూసిన తర్వాత బంతిపూర్తిగా చేతిలోకి వచ్చిందా లేదా అనే దానిపై స్పష్టత రాలేదని, వాస్తవానికి బంతిలో కొంతభాగం తాకినట్లు నేనుభావిస్తున్నట్లు చెప్పాడు. బంతినేలను తాకడానికి ముందు ఫీల్డర్‌కు బాల్‌పై పూర్తి నియంత్రణ ఉన్నంతవరకూ అది ఔట్ అని అంపైర్‌భావిస్తాడు. ఇక్కడ సరిగ్గా అదే జరిగి ఉంటుందని అన్నాడు. సాఫ్ట్ సిగ్నల్ లేకున్నా థర్డ్ అంపైర్ అందుకే దీన్ని ఔట్‌గా ఇచ్చారని, ఆతడు తీసుకున్న నిర్ణయం సరైనదేనని భావిస్తున్నట్లు రికీపాంటింగ్ అన్నాడు.

# వచ్చేసీజన్‌కు సన్‌రైజర్స్ వీరికి గుడ్‌బై!



**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఘోరంగా విఫలం అయింది. బ్యాటింగ్ బౌలింగ్‌తోపాటు ఫీల్డింగ్‌లోనూ చెత్త ప్రదర్శన చూపించింది. 14 మ్యాచ్‌ల్లో నాలుగు విజయాలు మాత్రమే నమోదుచేసిన సన్‌రైజర్స్ పాయింట్స్ టేబుల్లో చివరిస్థానంలోనిలిచింది. ఐపిఎల్ చరిత్రలోనే సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు అత్యంత చెత్తప్రదర్శన అని చెప్పాలి. గత ఏడాది 14 మ్యాచ్‌ల్లో ఆరు గెలిచి ఎనిమిదవ స్థానంలోనిలిచి కొంత గౌరవం దక్కించుకన్న హైదరాబాద్ ఈసారి మరీ దారుణంగా దెబ్బతిన్నది. కెప్టెన్‌తోపాటు హెడ్‌కోచ్‌ను మార్చినా స్టార్ ఆటగాళ్లకు కోట్లు ఖర్చుచేసినా ఆరెంజ్ ఆర్మీ రాతమారలేదు. ఈక్రమంలోనే మయాంక్ అగర్వాల్‌తోపాటు వాషింగ్టన్‌సుందర్, ఉమ్రాన్ మాలిక్, నితీష్‌కుమార్‌రెడ్డిలను వదులుకునేందుకు సన్‌రైజర్స్ సిద్ధం అయింది. విదేశీ ఆటగాళ్ల హ్యారీబ్రూక్, గ్లెన్‌ఫిలిప్స్, ఫజలక్ ఫరూకీ, అకీల హోస్సేన్; మార్కోజాన్సెన్‌లను వదిలేయాలని టీమ్ ఓనర్ కావ్య మారన్‌నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈసీజన్‌లో విఫలం అయిన ఆటగాళ్లను వదిలేసి వేలంలోకి వెళ్లి కొత్త ట్యాలెంట్‌ను దక్కించుకునేందుకు సన్‌రైజర్స్ నిర్ణయించిందని సమాచారం.

# బిసిసిఐ వరల్డ్‌కప్ షెడ్యూలు విడుదల

### అక్టోబరు 15న మోతేరా స్టేడియంలో పాక్ వర్సెస్ భారత్




**న్యూఢిల్లీ:** ప్రపంచకప్ మ్యాచ్‌ల షెడ్యూలుపరంగా పాకిస్థాన్ తొలినుంచీ విభేదిసూవస్తున్నా బిసిసిఐ మాత్రం షెడ్యూలునురూపొందించి అన్ని సభ్యదేశాలకు పంపించింది,. అహ్మదాబాద్‌స్టేడియం పేరుచెపితేనే పాకిస్థాన్ వణికిపోతోంది. బిసిసిఐ మాత్రం అదే వేదికపై దాయాదితో పోరును ప్లాన్‌చేసింది. అక్టోబరు 15న అహ్మదాబాద్ వేదికగా ఈమ్యాచ్ జరుగుతుందని తెలుస్తోంది. అహ్మదాబాద్‌లో వరల్డ్‌కప్ మ్యాచ్‌లు ఆడేందుకు పాకిస్థాన్‌కు ఇష్టంలేదు. ఫైనల్‌చేరితేనే అహ్మదాబాద్‌లో ఆడతామని, అప్పటివరకూ గుజరాత్‌స్టేడియంలో ఆడేదిలేదని పిసిబిచీఫ్ నజమ్‌సేథీ చెప్పారు. తమ జట్లు చెన్నై, బెంగళూరు, కోల్‌కత్తా స్టేడియంలో ఆడాలని కోరుతున్నదని చెప్పారు. కానీ అందుకు భిన్నంగా బిసిసిఐ పూర్తి షెడ్యూలు విడుదలచేసింది. తన షెడ్యూలును అన్ని దేశాలకు పంపించింది. సెమీఫైనల్స్, ఫైనల్స్‌కోసం వేదికలు ఖరారుకావాల్సి ఉంది. నవంబరు 15,16 తేదీల్లో సెమీస్ జరుగుతాయి. నవంబరు 19న అహ్మదాబాద్‌లో ఫైనల్స్ జరుగుతుంది. ఇంగ్లండ్ న్యూజిలాండ్ జట్లమధ్య వచ్చే అక్టోబరు ఐదున తొలిమ్యాచ్ జరుగుతుంది. 2019 ప్రపంచకప్‌లో ఈరెండుజట్లు తలపడ్డాయి. భారత్ తన తొలిమ్యా చ్ అక్టోబరు ఎనిమిదిన ఆస్ట్రేలియాతో ఆడుతుంది. చెన్నైలో ఈమ్యాచ్‌జరుగుతుంది. ఢిల్లీలో భారత్ అఫ్ఘనిస్తాన్‌తోను, పాకిస్థాన్‌తో అక్టోబరు 15న అహ్మదాబాద్‌లోనూ, బంగ్లాదేశ్‌లో అక్టోబరు 19న పూణెలోను, న్యూజిలాండ్‌తో అక్టోబరు 22న ధర్మశాలలోను అదేనెల 29న లక్నోలో ఇంగ్లండ్‌తోనూ, క్వాలిఫయర్ మ్యాచ్‌లో భారత్ ముంబయిలో నవంబరు రెండోతేదీ, భారత్ సౌతాఫ్రికా మ్యాచ్ నవంబరు 5న కోల్‌కత్తాలోను, క్వాలిఫయర్‌మ్యాచ్ మరోసారి నవంబరు 11వ తేదీ బెంగళూరులోను జరుగుతుంది. పాకిస్థాన్ లీగ్‌మ్యాచ్‌లను ఐదు వేదికల్లో ఆడనుంది. అక్టోబరు ఆరు, 12తేదీల్లో క్వాలిఫయర్‌జట్లతో ఆజట్టు తలపడుతుంది. ఈరెండు మ్యాచ్‌లు హైదరాబాద్‌లో జరుగుతాయి. ఇక పాకిస్థాన్ ఆస్ట్రేలియాతో అక్టోబరు 20న బెంగలూరు, అఫ్ఘనిస్తాన్‌తో 23,అదేజట్టు దక్షిణాఫ్రికాతో 27వ తేదీ చెన్నైలోను, బంగ్లాదేశ్ జట్టుతో కోల్‌కత్తాలో అక్టోబరు 31వ తేదీ మ్యాచ్‌లు ఆడుతుంది. పాకిస్థాన్ న్యూజిలాండ్‌తో నవంబరు ఐదున బెంగలూరులోను, పాకిస్థాన్ ఇంగ్లండ్‌తో నవంబరు 12వ తేదీ కోల్‌కత్తాలోనూ మ్యాచ్‌లు ఆడుతుందని బిసిసిఐ నివేదికను అన్ని సభ్యదేశాలకు పంపించింది.



## ఐసిసి ప్లేయర్ ఆఫ్ ది మంత్‌గా హ్యారీ టెక్టార్

**దుబాయి:** ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్‌గా ఐర్లాండ్‌కు చెందిన హ్యారీ టెక్టార్ సాధించారు. 2023 మేనెల ప్లేయర్ ఆఫ్‌ది మంత్‌గా టెక్టార్ ఎంపికయ్యాడు. మేనెలలో టెక్టార్‌తో పోలిస్తే పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్ ప్రదర్శన మెరుగ్గా ఉన్నప్పటికీ అవార్డు టెక్టార్‌నే వరించింది. టెక్టార్, బాబర్‌తోపాటు బంగ్లాదేశ్ క్రికెటర్ నజ్ముల్ హోస్సేన్‌షాంటో ప్లేయర్ ఆఫ్‌ది మంత్‌రేసులో ఉన్నారు. స్వతంత్ర ఐసిసి ఓటింగ్ అకాడమీతోపాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అభిమానులు టెక్టార్‌కే అధిక ఓట్లు వేసి గెలిపించారు. పురుషుల ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డుతోపాటు మహిళల విభాగంలోనూ అవార్డు విజేతనుప్రకటించారు. ఈ అవార్డురేసులో శ్రీలంక ప్లేయర్ చమారి ఆటపట్టు, హర్షిత మాధవి, థాయిలాండ్‌క్రికెటర్ థిపోట్సా పుత్తవాంగ్‌లు ఉంటే 19 ఏళ్ల థాయ్‌క్రికెటర్ థిపోట్సా పుత్తవాంగ్‌ను ఈ అవార్డు వరించింది. ప్రతినెలలో అత్యుత్తమ ప్రదర్శన చూపించిన ఆటగాళ్లను ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డుకు ఐసిసి ఎంపికచేస్తోంది. మేనెలలో బాబర్ ఆజమక్ష్ న్యూజిలాండ్‌తో ఐదు మ్యాచ్ల వన్డేసిరీస్‌లో మూడు వన్డే మ్యాచ్‌ల్లో వరుసగా 54,107, 117 పరుగులుచేసాడు. బంగ్లాదేశ్ క్రికెటర్‌నజ్ముల్ షాంటో ఐర్లాండ్‌తోమూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 44,117,35 పరుగులుచేస్తే ఐర్లాండ్‌క్రికెటర్ హ్యారీ టెక్టార్ బంగ్లాదేశ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో 21,140,45 పరుగులుచేసాడు.

# స్లో ఓవర్‌రేట్

### టీమిండియా, ఆసీస్ జట్లకు ఐసిసి ఝలక్

### మ్యాచ్‌ఫీజులో కోత: గిల్‌కుసైతం భారీ జరిమానా





**దుబాయి:** ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఆడిన భారత్ ఆస్ట్రేలియా జట్లకు అంతర్జాతీయ క్రికెట్‌మండలి ఐసిసి షాక్ ఇచ్చింది. స్లోఓవర్ రేట్ కారణంగా టీమిండియాకు ఐసిసి భారీగా జరిమానా విధించింది. ఓడిపోయిన భారత్‌తోపాటు టోర్నీ గెలిచిన ఆస్ట్రేలియా జట్టుకు కూడా కోత తప్పలేదు. భారత్‌కు మ్యాచ్‌ఫీజులో 100శాతం కోత విదించగా ఆసీస్‌కు 80శాతం కోతవిధించింది. ఈమేరకు ఐసిసి సోమవారం ప్రకటించింది. నిర్ణీత సమయానికి టీమిండియా ఐదు ఓవర్లు తక్కువ వేస్తే ఆసీస్ నాలుగు ఓవర్లు తక్కువవేసింది. అలాగే భారత ఓపెనర్‌శుభమన్‌గిల్‌కు కూడా ఐసిసి భారీ జరిమానా విదించింది. గిల్‌కు టీమిండియా మ్యాచ్‌ఫీజుకంటే ఎక్కువవిధించింది. ఏకంగా 115శాతం జరిమానావేసింది. టీమిండియాకు 100శాం మ్యాచ్‌ఫీజు కోతవిధిస్తే గిల్‌కు 115శాతం విధించింది. డబ్ల్యుటిసి ఫైనల్ మ్యాచ్‌ఖలో రెండో ఇన్నింగ్స్‌లో శుభ్‌మన్ గిల్ ఔట్ అయిన అంశంపై తీవ్రస్థాయిలో దుమారం చెలరేగిన సంగతి తెలిసిందే. రెండో ఇన్నింగ్స్‌లో బోలాండ్ వేసిన ఎనిమిదో ఓవర్‌లో మొదటి బంతిని గిల్ ఎదుర్కొనగా స్లిప్‌లో ఉన్న కామెరూన్‌గ్రీన్‌క్యాచ్‌పట్టాడు. అంపైర్ దాన్ని ఔట్‌గా ప్రకటించాడు. దానిపై థర్డ్ అంపైర్‌ను ఆశ్రయించగా ఔట్‌గా నిర్ధారించారు. బంతినేలకు తాకినా ఔట్‌గా ప్రకటించడంతో అపైర్‌నిర్ణయంపై విమర్శలు వెల్లువెత్తాయి. గిల్‌సైతం తనదైనశైలిలో అసమ్మతిని వ్యక్తంచేసాడు. రెండు భూతద్దాలను పెడుతూ కళ్లు కనిపించడంలేదా అనేభావం వచ్చేలా ట్వీట్‌చేసాడు. దీనితో శుభమన్‌గిల్‌కోడ్ ఆఫ్ కండక్ట్‌నుబ్రేక్‌చేసాడని మ్యాచ్‌ఫీజులో 15శాతం కోతవేస్తున్నట్లు ప్రకటించింది. దీనితో గిల్‌పై మొత్తం 115శాతం జరిమానా విధించినట్లయింది.

# భారత్ జిడిపి 3.75 లక్షల కోట్ల డాలర్లు

**న్యూఢిల్లీ, జూన్ 12:** భారత స్థూల దేశీయోత్పత్తి (జిడిపి) ఈ యేడాదిలో 3.75 లక్షల కోట్ల డాలర్ల మార్కుకు చేరుకుందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఇది 2014లో దాదాపు రెండు లక్షల కోట్ల డాలర్ల నుంచి గణనీయంగా పెరిగిందని మంత్రిత్వ శాఖ అధికారిక ట్విట్టర్‌లో ఖాతా ద్వారా వెల్లడించింది. ప్రపంచ ఆర్థికవ్యవస్థలో భారత్ ఇప్పుడు బ్రైట్ స్పాట్‌గా మారిందని మంత్రిత్వశాఖ పేర్కొంది. ప్రస్తుతం భారత్ ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. ప్రస్తుత ధరలపరంగా జిడిపి 3,737 బిలియన్ డాలర్ల వద్ద ఉంది. మొదటి మూడు స్థానాల్లో వరుసగా అమెరికా 26,854 బిలియన్ డాలర్లు, 19,374 బిలియన్ డాలర్లు, జర్మనీ 4,309 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. భారత్ తర్వాత ప్రస్తుత జిడిపి ధరల ప్రకారం, యుకే 3,150 బిలియన్ డాలర్లు, ఫ్రాన్స్ 2,924 బిలియన్ డాలర్లు, కెనడా 2,089 బిలియన్ డాలర్లు, రష్యా 1,840 బిలియన్ డాలర్లు, ఆస్ట్రేలియా 1,550 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. కాగా జూన్ త్రైమాసికానికి సంబంధించి భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు 6శాతం నుంచి 6.3శాతానికి పెరుగుతుందని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ తాజా ప్రకటనలో అంచనా వేసిన విషయం విదితమే. ఇది గత వారం ఆర్‌బిఐ అంచనా వేసిన 8శాతం కంటే చాలా తక్కువగా ఉంది.




# భారత్‌లో పన్ను చెల్లింపులు శిక్ష వంటిదే: అష్నీర్ గ్రోవర్

**న్యూఢిల్లీ, జూన్ 12:** దేశంలో అమలవుతున్న ఆదాయపు పన్ను విధానంపై భారత్‌పే మాజీ సహ వ్యవస్థాపకుడు అష్నీర్ గ్రోవర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత పన్ను చెల్లింపు విధానంలో లోపాలు ఉన్నాయన్నారు. ట్యాక్స్ పేయర్లు తాము సంపాదిస్తున్న దాంట్లో 30-40 శాతం పన్ను రూపంలో ప్రభుత్వానికి చెల్లిస్తున్నారని, ప్రతిగా వారికి ఎలాంటి ప్రయోజనమూ ఉండడం లేదన్నారు. భారత్‌లో పన్ను చెల్లించడమంటే శిక్షలాంటిదని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు పన్ను చెల్లింపు విధానంపై ఇటీవల వేర్వేరు సందర్భాల్లో ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. దేశంలో పన్ను చెల్లింపు దారులు పరులకు ఉపయోగపడుతున్నారు. ప్రతిగా వారికంటే ఎలాంటి ప్రయోజనం ఉండడం లేదు. రూ.10 సంపాదిస్తే అందులో రూ.4 ప్రభుత్వానికి పన్నుగా చెల్లిస్తున్నారు. అంటే యేడాదికి 3-5 నెలల పాటు ప్రభుత్వం కోసం పనిచేస్తున్నారు. అయినా ఎన్నాళ్లు ఇలా ప్రభుత్వానికి ఊడిగం చేయాలి? అయినా పరిస్థితులు అలా ఉన్నాయి కాబట్టి నడుచుకోవాల్సిందే. తప్పదు. ఒక వ్యాపారవేత్తగా చెబుతున్నా, వ్యాపారులకు పన్ను నుంచి ఎలా తప్పించుకోవాలో తెలుసు. కానీ ఉద్యోగుల పరిస్థితి అలా కాదు. వారి ఆదాయం మూలం వద్దే కోత పడుతుంది. దీనికి తోడు 18 శాతం జిఎస్‌టి చెల్లిస్తున్నారు. కాబట్టి దేశంలో పన్ను చెల్లించడమంటే ఓ శిక్షే అని అష్నీర్ గ్రోవర్ అభిప్రాయపడ్డారు. ఒకవేళ తానే గనుక రాజకీయ నాయకుడిని అయితే ఆదాయపు పన్ను విధానంలో మార్పులు తీసుకొస్తానని అష్నీర్ అన్నారు. 30-40 శాతం పన్నులు వసూలు చేస్తున్న ప్రభుత్వం ట్యాక్స్‌పేయర్లకు తిరిగి ఏమీ ఇవ్వడం లేదు. అందుకే వారు పన్ను ఎగవేతకు పాల్పడుతున్నారు. ప్రతి ఒక్కరూ 10-15 శాతం పన్ను చెల్లించేలా చూడాలి. అప్పుడు ప్రతి ఒక్కరూ పన్ను చెల్లిస్తారు. దాని వల్ల ఇప్పటికంటే ప్రభుత్వానికి ఇంకా ఎక్కువ ఆదాయం వస్తుంది అని గ్రోవర్ అన్నారు.





# పసిడి ధరల్లో అనిశ్చితి



**ముంబై, జూన్ 12:** పసిడి ధరలు సోమవారం కాస్త తగ్గాయి. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారంపై రూ.100, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారానికి రూ.110 మేర తగ్గింది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,400, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.60,450గా నమోదైంది. హైదరాబాద్‌లో మాత్రమే కాకుండా వరంగల్, కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాద్, నిజామాబాద్‌లో కూడా 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,400లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.60,450 లుగా ఉన్నాయి. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,550, 24క్యారెట్ల ధర రూ.60,600 లుగా ట్రేడవుతున్నాయి. ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.55,400లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.60,450గా ఉంది. బెంగళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.55,450 లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర 60,500 రూపాయలుగా ఉంది. కోల్‌కతాలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారంధర 55,400 రూపాయలుగా ఉండగా, 10గ్రాముల 24 క్యారెట్ల ధర 60,450 రూపాయలుగా ట్రేడవుతోంది. చెన్నైలో 22క్యారెట్లధర 55,800రూపాయలుగా ఉండగా, 10గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 60,900 రూపాయలుగా ప్రస్తుతం ట్రేడవుతోంది.


# వడ్డీరేట్లు పెంచిన ప్రైవేట్ బ్యాంకులు

**న్యూఢిల్లీ, జూన్ 12:** దేశంలో ఇప్పటికీ అనేక మంది తమ డబ్బును దాటుకునేందుకు ఎక్కువగా బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తున్నారు. సాధారణంగా బ్యాంకులు 7 రోజుల నుంచి 10 సంవత్సరాల కాలానికి టర్మ్ డిపాజిట్లను ఆఫర్ చేస్తున్నాయి. గతవారం నిర్వహించిన మానిటరీ సమావేశంలో రిజర్వ్ బ్యాంకు వడ్డీరేట్లలో ఎలాంటి మార్పు లేకుండా కొనసాగిస్తున్నట్లు గవర్నర్ వెల్లడించారు. ఈ తరుణంలో దేశంలోని టాప్-5 ప్రైవేట్ బ్యాంకులు ఆఫర్ చేస్తున్న వడ్డీరేట్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు దేశంలోని అతి పెద్ద ప్రైవేట్ రుణదాత హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సాధారణ కస్టమర్లకు మూడు శాతం నుంచి 7.25శాతం మధ్య వడ్డీరేట్లను అందిస్తోంది. 55 నెలల నుంచి 10 సంవత్సరాల వ్యవధి కాలానికి చేసే డిపాజిట్లపై బ్యాంకు అత్యధికంగా 7.25శాతం వడ్డీరేటును ఆఫర్ చేస్తోంది. అలాగే సీనియర్ సిటిజన్లకు అత్యధికంగా 7.75శాతం వడ్డీరేటును ఆఫర్ చేస్తోంది. ఐసిఐసిఐ బ్యాంకు సాధారణ కస్టమర్లకు ఏడు రోజుల నుంచి 10 యేళ్ల కాల వ్యవధిలో మూడు శాతం నుంచి 7.10 శాతం మధ్య వడ్డీరేట్లను అందిస్తోంది. 15-18 నెలలలోపు, 18 నెలల నుంచి రెండు సంవత్సరాల వరకు గరిష్టంగా 7.10 శాతం వడ్డీని అందిస్తోంది. యాక్సిస్ బ్యాంకు సాధారణ కస్టమర్లకు 3.50 శాతం నుంచి 7.10 శాతం మధ్య వడ్డీరేట్లను అందిస్తోంది. యేడాది నుంచి 18 నెలల కాలవ్యవధికి 7.10శాతం అత్యధిక వడ్డీరేటును ఆఫర్ చేస్తోంది. ఎస్‌బ్యాంకు సాధారణ కస్టమర్లకు 7 రోజుల నుంచి 10 యేళ్ల వరకు 3.25శాతం నుంచి 7.75శాతం మధ్య వడ్డీరేట్లను అందిస్తోంది. అత్యధికంగా 7.75 శాతం 10 నెలల నుంచి 36 నెలల కంటే తక్కువ వ్యవధిలో అందించబడుతుంది. కోటాక్ మహీంద్రా బ్యాంకు 7 రోజుల నుంచి 10 సంవత్సరాల వరకు సాధారణ కస్టమర్లకు 2.75శాతం నుంచి 7.20 శాతం మధ్య వడ్డీరేట్లను అందిస్తోంది. యేడాది నుంచి రెండేళ్లలోపు కాలానికి అత్యధికంగా 7.20శాతం వడ్డీని ఆఫర్ చేస్తోంది.




# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు రోజంతా పరిమిత శ్రేణిలో కదలాడాయి. మరోవైపు ఈ వారం ప్రారంభం కానున్న అమెరికా ఫెడ్ సమావేశాల నేపథ్యంలో మార్కెట్లు అప్రమత్తంగా వ్యవహరించాయి. చివరికి సెన్సెక్స్ 99.08 పాయింట్లు పెరిగి 62,724.71 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 38.10 పాయింట్లు పెరిగి 18,601.50 పాయింట్ల వద్ద నిలిచింది. హెచ్‌సిఎల్ టెక్, ఇన్ఫోసిస్, ఎన్‌టిపిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, టిసిఎస్, నెస్లే ఇండియా, టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, టాటా స్టీల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్‌అండ్‌టి, మారుతిసుజుకి, టైటాన్ కంపెనీ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, విప్రో, హెచ్‌డిఎఫ్‌సి, ఐటిసి, ఐసిఐసిఐ బ్యాంకు, ఎస్‌బిఐ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. కెనడాలోని పలు ప్రాజెక్టుల పూర్తి కోసం ఫండ్‌మోర్‌తో కోఫోర్జ్ భాగస్వామ్యం కుదుర్చుకొంది. కోఫోర్జ్ షేరు సోమవారం 2.26 శాతం పెరిగి 4,507.60 రూపాయల వద్ద నిలిచింది. మీరా ఇండస్ట్రీస్‌కు 5.7 కోట్ల రూపాయల విలువ చేసే ఆర్డర్ లభించింది. దీంతో ఈ షేరు విలువ 6.56 శాతం పెరిగి 49.70 రూపాయల వద్ద నిలిచింది.




# వాణిజ్యం

## పిఎన్‌బికి గోల్డెన్ ఇయర్: మేనేజింగ్ డైరెక్టర్!

**న్యూఢిల్లీ, జూన్ 12:** సరైన వ్యూహం, స్థిరమైన దృష్టి ద్వారా ప్రభుత్వరంగ పంజాబ్ నేషనల్ బ్యాంకుకు ప్రస్తుత ఆర్థికసంవత్సరం 'గోల్డెన్ ఇయర్'గా మారనుందని బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ అతుల్ కుమార్ గోయెల్ అన్నారు. 2023-24లో బ్యాంకు లక్ష్యం స్థిరమైన, లాభదాయకమైన వృద్ధిని సులభతరం చేసేందుకు సామర్థ్యాన్ని పెంచే పనిలో ఉందని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో కాసా( కరెంట్ అకౌంట్ సేవింగ్స్ అకౌంట్) వాటాను పెంచడం, ముఖ్యంగా రిటైల్, అగ్రి, ఎంఎస్‌ఎంఇ విభాగాల్లో క్రెడిట్ వృద్ధిని సాధించడం, రికవరీలను పెంచి ఆస్తి నాణ్యతను మెరుగుపరచడం వంటి చర్యలతో పాటు వసూళ్ల సామర్థ్యాన్ని పెంచడంపై దృష్టిసారిస్తున్నామని అతుల్ కుమార్ వివరించారు. అంతేకాకుండా బ్యాంకు వ్యాపార వృద్ధి కోసం డిజిటలైజేషన్, వినియోగదారుల సేవలను పెంచి, ఉత్పాదతకను మెరుగుపరుస్తామన్నారు. ఈ యేడాది మార్చితో ముగిసిన 2022-23 ఆర్థిక ఇయర్‌లో బ్యాంకు రిటైల్, అగ్రి, ఎంఎస్‌ఎంఇలతో పాటు 35 కంటే ఎక్కువ విభాగాలను డిజిటలీకరణ చేపట్టామని, ట్యాబ్ బ్యాంకింగ్ ద్వారా కాసాలను గణనీయంగా పెంచామని ఆయన పేర్కొన్నారు.

## యుఎఇతో భారత్ బంధం పటిష్టం..

**న్యూఢిల్లీ, జూన్ 12:** ఒక దేశఆర్థికాభివృద్ధిలో విదేశీ పెట్టుబడుల ప్రాముఖ్యత ఎంతో ఉంటుంది. వివిధ దేశాల నుంచి ఇండియాలోకి భారీగా ఎఫ్‌డిఐలు తరలి వస్తుంటాయి. గతయేడాది మేలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ)లో మన దేశం సమగ్ర స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని అమలు చేసింది. తద్వారా 2022-23 మధ్యకాలంలో ఇండియాలో నాల్గవ అతిపెద్ద పెట్టుబడిదారుగా ఆ దేశం ఉద్భవించింది. గత ఆర్థిక సంవత్సరంలో యుఎఇ నుంచి ఇండియాకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు మూడు రెట్లు పెరిగాయి. 2021-22లో 1.03 బిలియన్లుగా ఉన్న ఈ మొత్తం 3.35 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని పరిశ్రమ, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం డేటా చెబుతోంది. 2021-22లో ఏడవ స్థానంలో ఉన్న యుఎఇ, 2022-23లో నాల్గవ స్థానానికి చేరినట్లు తెలిపింది. 2023లో 17.2బిలియన్ల పెట్టుబడితో భారత దేశంలో సింగపూర్ అతిపెద్ద పెట్టుబడిదారుగా ఉంది. మారిషస్ 6.1బిలియన్ డాలర్లతో మరియు యుఎస్ 6 బిలియన్ డాలర్లతో తర్వాతి స్థానాల్లో నిలిచాయి. మన దేశంలో యుఎఇ పెట్టుబడులు ప్రధానంగా సేవలు, సముద్ర రవాణా, విద్యుత్ మరియు నిర్మాణ రంగాల్లో ఉన్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.